వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
మంగళవారం 28, ఏప్రిల్ 2026 16 పేజీలు




## నీట్-2026 పరీక్షను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి

-అధికారులకు దిశానిర్దేశం చేసిన అదనపు కలెక్టర్ అశోక్ కుమార్

16 లో..



# నో స్టాక్

## పెట్రోల్ బంకుల వద్ద ట్యాంక్ ఫుల్ రద్దీ!

### కొరత వదంతులతో వాహనదారుల ఆందోళన..

### కిలోమీటర్ల మేర క్యూలైన్లు

2 లో..

**జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త :** రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరత ఏర్పడనుందనే వార్తలు దావాగ్నిలా వ్యాపించడంతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా వాహనదారులు బెంబేలెత్తుతున్నారు. ఇంధన సరఫరా నిలిచిపోతుందన్న ప్రచారంతో జనం ఒక్కసారిగా పెట్రోల్ బంకుల వైపు పరుగులు తీయడంతో ఎక్కడికక్కడ ట్రాఫిక్ జాంలు ఏర్పడి, సాధారణ జనజీవనం స్తంభించిపోయింది.

**వదంతులే పెట్టుబడి..**

గత రాత్రి నుంచి సోషల్ మీడియా వేదికగా "పెట్రోల్ కొరత" రాబోతోందంటూ వస్తున్న తప్పుడు వార్తలు వాహనదారులను ఆందోళనలోకి నెట్టాయి. ఉదయం నుంచే ద్విచక్ర వాహనాలు, కార్లు బంకుల వద్ద బారులు తీరాయి. చాలా చోట్ల గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. కొన్ని బంకుల్లో స్టాక్ అయిపోయిందంటూ బోర్డులు పెట్టడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.

**ట్రాఫిక్ కష్టాలు..**

ప్రధాన రహదారులపై ఉన్న బంకుల వద్ద వాహనాల రద్దీ కారణంగా కిలోమీటర్ల మేర




2 లో..




## ఆత్మచేసిన రిజిస్ట్రేషన్...? కథనంపై

# విజిలెన్స్ సోదాలు

**"వార్త" కథనానికి స్పందన..**

**- సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పలు కీలకపత్రాల స్వాధీనం**

**- సబ్ రిజిస్ట్రార్ కరుణను బదిలీచేసినట్లు సమాచారం..!?**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : ఈనెల 24వ తేదీన "వార్త" జాతీయ దినపత్రికలో "ఆత్మచేసిన రిజిస్ట్రేషన్" ప్రచురితమైన కథనంపట్ల రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపగా, జనగామ జిల్లాకేంద్రంలోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో సోమవారం విజిలెన్స్ అధికారులు ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈసందర్భంగా నిర్వహించిన సోదాలలో పలు కీలకపత్రాలను, రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. గత మూడు రోజులుగా వెలువడిన "వార్త " కథనాల నేపథ్యంలో విజిలెన్స్ శాఖ అప్రమత్తమైంది. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టిన అధికారులు కార్యాలయంలోని రిజిస్ట్రేషన్ రికార్డులు, కంప్యూటర్ డేటాను



9వ పేజీలో...

# పిల్లల భద్రతకు ప్రాధాన్యతే ముఖ్యం

**డ్రగ్స్ బారిన పడకుండా ప్రత్యేక చర్యలు**

**వరంగల్ జిల్లా డాక్టర్ కలెక్టర్ సత్య శారద**

వరంగల్ ఎప్రిల్ 27 ప్రభాతవార్త

యువతీ యువకులు పిల్లలు డ్రగ్స్ బారిన పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని వరంగల్ కలెక్టర్ సత్య శారద అన్నారు. సోమవారం ప్రజాపాలన ప్రజా ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా వరంగల్ ఐఎంఈ హాల్లో 5 వ థీమ్ ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు నిర్వహించే కార్యక్రమంలో మొదటిరోజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాలల సంరక్షణ గృహాలలోని పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పిల్లల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతని సమాజంలో పెరుగుతున్న డ్రగ్స్ వినియోగం యువతపై ప్రతికూల ప్రభావం చూపుతోందని,

# జిల్లాలో పెట్రోల్ బంకులు నో స్టాక్

**సంబంధిత అధికారులు**

**పెట్రోల్, డీజిల్ సంక్షోభం**

**లేదంటున్నారు....ఏది నిజం.....**

మహబూబాబాద్ టౌన్, ప్రభాత వార్త, ఏప్రిల్ 27:

గత కొద్ది రోజులుగా పశ్చిమ ఆసియాలో జరుగుతున్న యుద్ధ కారణంగా హార్మోజ్ జల సంధి సంక్షోభంతో ప్రపంచ దేశాలు క్రూడ్ ఆయిల్ కు ఇబ్బందులతో ఉంటున్న సమయంలో మనదేశంలో కొద్దోగొప్ప ఇబ్బందులు లేకుండా ఎదుర్కొన్నాం కానీ ఒక వారం రోజులుగా పెట్రోల్ డీజిల్ ఇబ్బందులు ఎదురుకొక తప్పడం లేదు జిల్లాలో ఏ పెట్రోల్ బంకు వెళ్లిన నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి వాహనదారులు బారులు తీరుగా వాహనాలు నిలుపుకొని పెట్రోల్ డీజిల్ కోసం ఎదురుచూస్తున్నారు గత మూడు నాలుగు రోజుల నుండి జిల్లా కేంద్రంతో పాటు చుట్టూరా ఉన్న బంకుల్లో ఇదే సమస్య తాండవిస్తుంది అయితే కొద్దో గొప్పో ఉన్న పెట్రోల్ ను వాహనదారులకు పోలీసు బందోబస్తు నడుమ సప్లై చేస్తున్నారు అయితే సంబంధిత జిల్లా అధికారులు మాత్రం పెట్రోల్ డీజిల్ సమస్యను పెద్దగా పట్టించుకున్నట్లుగా కనిపించడం లేదు ఓ పక్క పంటలు చేతికి వచ్చి వడ్లు మొక్కజొన్న ఇతర ధాన్యం మార్కెట్ కు తరలించాలన్న ట్రాక్టర్లు ఇతర వాహనాలకు డీజిల్ లేకపోవడంతో రైతులకు కళ్ళవద్దనే వడ్లు పెట్టుకొని ఎదురు చూడక తప్పడం లేదు కొన్నిచోట్ల వరి కోతకు ఉపయోగపడే హార్వెస్టర్లకు డీజిల్ లేకపోవడంతో పొట్ట చేతికి వచ్చిన నోటి కాడికి వచ్చిన వరి కంకులు కోయలేక ఇబ్బం దులు ఎదురుకొంటున్నారు. నిత్యం ఉద్యోగాలకు ఇతర పనులకి వెళ్లే ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొక్క తప్పడం లేదు. రోజు వారీగా ఆటో లు నడుపుకుంటూ ఉపాధి పొందే ఆటో డ్రైవర్లు డీజిల్ లేక కట్టాల్సిన చిట్టీలు ఇంటి ఖర్చులకి తిప్పలు తప్పఫామ్ లేదు.ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఆత్మచేసిన రిజిస్ట్రేషన్...?

## కథనంపై విజిలెన్స్ సోదాలు

**మొదటి పేజీ తరువాయి..**

సవివరంగా పరిశీలించారు.ప్రాథమిక సమాచారం ప్రకారం నకిలీ ఆధార్ వివరాలు లేదా తారుమారు చేసిన పత్రాల ఆధారంగా ఈ రిజిస్ట్రేషన్ జరిగినట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇందులో కొంతమంది మధ్యవర్తులు, అలాగే కార్యాలయ సిబ్బంది ప్రమేయం ఉండే అవకాశాన్ని అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. అలాగే అధికారులు సోదాలో ఆరునెలల కంప్యూటర్ డాటాతోపాటు ముఖ్యమైన పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. సోదాల సమయంలో ఇన్‌స్పెక్టర్ రాకేష్, ఎఫ్ఆర్ఓ గౌతమ్ రెడ్డి, ఎమ్మార్వో లక్ష్మణ్ తదితర అధికారులు పాల్గొన్నారు. విచారణ ఇంకా కొనసాగుతుండగా, పూర్తి వివరాలు వెలుగులోకి రావాల్సి ఉంది.

**– "వార్త" కథనాల నేపథ్యంలో సబ్‌రిజిస్ట్రార్ బదిలీ..!?**

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఆత్మచేసిన రిజిస్ట్రేషన్ కథనంపట్ల స్పందించిన అధికారులు సోమవారం జనగామ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆకస్మికంగా దాడులు నిర్వహించిన ముఖ్యమైన పత్రాలను స్వాధీనం చేసుకోగా, ఇదే నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం జనగామ సబ్‌రిజిస్ట్రార్ కరుణను ఇక్కడినుంచి బదిలీచేసినట్లు సమాచారం.

**– విజిలెన్స్ దాడులతో మూసిన డాక్యుమెంట్‌రైటర్ల కార్యాలయాలు..:**

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సోమవారం విజిలెన్స్ అధికారులు ఆకస్మికంగా దాడులు నిర్వహించడంతో సమాచారం తెలుసుకున్న డాక్యుమెంట్ రైటర్లు, ఏజెంట్లు హడావుడిగా తమ కార్యాలయాలను మూసివేసి అక్కడినుంచి వెళ్లిపోయారు. దీంతో దస్తావేజుల రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన సామాన్యులు ఇబ్బందులు పడ్డారు.

## నో స్టాక్

**మొదటి పేజీ తరువాయి..**

ట్రాఫిక్ నిలిచిపోయింది. పోలీసులు రంగ ప్రవేశం చేసి వాహనాలను క్రమబద్ధీకరించాల్సి వచ్చింది. జిల్లా నుండి వెళ్లే ఇసుక, బొగ్గు లారీలు బంకుల వద్ద బారులు తీరడంతో మిగిలిన వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.

**ప్రభుత్వం ఏమంటోంది?**

ఈ పరిస్థితిపై పౌరసరఫరాల శాఖ స్పందిస్తూ ప్రజలు భయాందోళన చెందవద్దని కోరింది. జిల్లాలో సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని అధికారులు వెల్లడించారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు సమాచారాన్ని నమ్మి పెట్రోల్ బంకుల వద్ద రద్దీ చేయవద్దని విజ్ఞప్తి చేశారు. కృత్రిమ కొరత సృష్టించే బంకులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ రాహుల్ శర్మ హెచ్చరికలు జారీ చేశారు. వాహనదారులు సంయమనం పాటించాలని కోరారు.

# ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు డిజిటల్ జనగణన సర్వే

**ఇంటి లొకేషన్ గుర్తింపు ఇక సులభతరం**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

**స్వీయ నమోదు ద్వారా ఖచ్చితమైన సమాచారం ఇవ్వండి**

**ప్రజలు చురుకుగా పాల్గొనాలి**

ఖమ్మం ఏప్రిల్ 27, ప్రభాతవార్త

జిల్లాలో జన గణనను డిజిటల్ విధానంలో సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తెలిపారు. జిల్లా కలెక్టరేట్ లో జనగణన పై కలెక్టర్ సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మాట్లాడుతూ..2017 బ్యాచ్ ఐఏఎస్ అధికారి అయిన తాను భూపాలపల్లి, జగిత్యాల, ములుగు జిల్లాల్లో పనిచేసి ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో విధులు నిర్వహిస్తున్నానని తెలిపారు. జిల్లాలో ప్రతి ప్రభుత్వ పథకం అర్హులైన వారికి పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.జనగణన ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, ముఖ్యంగా స్వీయ నమోదు (Self Enumeration) ద్వారా ఖచ్చితమైన వివరాలు నమోదు చేయాలని ప్రజలను కోరారు.జన గణన రెండు దశల్లో జరుగుతుందని, మొదటి దశ హౌస్ లిస్టింగ్ లో స్వీయ గణన ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 2651 హౌస్ లిస్టింగ్ బ్లాకులు గుర్తించామని, ప్రతి బ్లాక్‌లో సుమారు 300 ఇళ్లు, 800 జనాభా ఉంటుందని వివరించారు. ఈ ప్రక్రియ కోసం 2669 మంది ఎన్యుమరేటర్లు, 485 మంది సూపర్వైజర్లను (రిజర్వ్‌తో సహా) నియమించామని తెలిపారు. స్వీయ నమోదు కోసం se.census.gov.in పోర్టల్‌లో కుటుంబంలోని ఒక సభ్యుడు లాగిన్ అయి వివరాలు నమోదు చేయవచ్చని తెలిపారు. నమోదు చేసే సమయంలో అత్యంత జాగ్రత్తగా వివరాలు నమోదు చేయాలని, ఒకసారి నమోదు చేసిన తరువాత సవరణకు అవకాశం ఉండదని సూచించారు. నమోదు చేసిన మొబైల్ నంబర్‌కు 11 అంకెల సంఖ్య వస్తుందని, ఆ సంఖ్యను ఎన్యుమరేటర్‌కు అందజేయాలని తెలిపారు. ఏవైనా తప్పులు ఉంటే ఎన్యుమరేటర్ ద్వారా మాత్రమే సవరించుకోవచ్చని స్పష్టం చేశారు. డిజిటల్ విధానంలో జరుగుతున్న ఈ జనగణనలో డేటా గోప్యతకు పూర్తి భద్రత ఉంటుందని, స్వీయ నమోదు ద్వారా వేగవంతంగా, ఖచ్చితమైన డేటా సేకరణ సాధ్యమవుతుందని చెప్పారు.జన గణన 2027 కోసం జిల్లాలో అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నాయని, స్వీయ నమోదు చివరి తేదీ మే 10 అని తెలిపారు. సాధారణంగా నివసించే ప్రదేశంలోనే ప్రజలు నమోదు కావాలని సూచించారు. ఉప ముఖ్యమంత్రి స్వీయ నమోదు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం, ప్రజల మధ్య మీడియా వారధిగా కీలక పాత్ర పోషిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు.వేసవి చర్యల ప్రణాళిక అమలు గురించి మాట్లాడుతూ, జిల్లాలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రజల కోసం ప్రధాన ప్రాంతాల్లో తాగునీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచామని, వేడి ప్రభావం తగ్గించేందుకు అవసరమైన సూచనలు ప్రజలకు అందిస్తున్నామని చెప్పారు.ఆరోగ్యం, విద్య రంగాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని, సంక్షేమ హాస్టళ్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. ఫీల్డ్ స్థాయి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.జిల్లాలో పెట్రోల్, డీజిల్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేవని, ఈ రోజు 110 లోడ్లు జిల్లాకు చేరాయని తెలిపారు. సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, లాజి స్టిక్ సమస్యలు రాకుండా అన్ని ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు.




## సమ్మర్ కోచింగ్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోండి

**జిఎం(పర్సనల్) ఈఈ**

**ఆర్‌సి ఏజీఎం మురళీధర్‌రావు**

కొత్తగూడెం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

సింగరేణి కార్పొరేట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆధ్వర్యంలో సింగరేణి ఉద్యోగుల పిల్లలకు, పరిసర ప్రాంత 18 సంవత్సరాల లోపు బాల బాలికలకు అథ్లెటిక్స్, బాస్కెట్ బాల్,బాక్సింగ్, ఫుట్ బాల్, వాలీబాల్, ఉషు/కరాటే, డ్రాయింగ్ మొదలగు వివిధ క్రీడా విభాగాలలో ఈనెల 27 నుంచి వచ్చే నెల 21వ తేదీ వరకు జరిగే ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని సోమవారమున సాయంత్రం ప్రకాశం స్టేడియం నందు జిఎం(పర్సనల్) ఈఈ !! ఆర్‌సి ఏజీఎం మురళీధర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బాల బాలికలు ఎంతో విలువైన ఈ వేసవి సెలవులను వృధా చేయకుండా, మానసిక ఉల్లాసానికి, సృజనాత్మకు,శారీరక ధృడత్వానికి ఎంతో ఉపయోగపడే ఈ సమ్మర్ కోచింగ్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలని, ఈ వేసవి శిక్షణా శిబిరంలో అనుబవజ్ఞులైన శిక్షకులచే అథ్లెటిక్స్, బాక్సింగ్/కరాటే, ఫుట్ బాల్, బాస్కెట్ బాల్, వాలీబాల్, ఉషు క్రీడా శిక్షణ ప్రతి రోజు ఉదయం 6.00 గంటల నుండి 8 గంటల వరకు మరియు సాయంత్రం 5.30 గంటల 7.00 గంటల వరకు, డ్రాయింగ్ శిక్షణ ఉదయం7.00 గంటల నుండి 8.30 గంటల వరకు నిర్వహించబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి. రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్‌టియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.పీతాంబర రావు, కార్పొరేట్ సిఎంఒఎ ప్రతినిధి కె.కమలాకర్, డివై.పిఎం స్పోర్ట్స్ మేనేజర్, హనరరీ సెక్రటరీ కే.సునీల్ కుమార్, స్పోర్ట్స్ సూపర్ వైజర్ ఎంసి.పోస్ నెట్, శిక్షకులు, బాల బాలికలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏఆర్ఎస్సై కుటుంబానికి చెక్కును అందజేసిన జిల్లా ఎస్పీ

క్రైమ్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త



జిల్లా ఆర్మడ్ రిజర్వ్ విభాగంలో విధులు నిర్వర్తస్తూ గుండెపోటుతో ఇటీవల మరణించిన ఏఆర్ఎస్సై ప్రకాశరావు కుటుంబానికి సోమవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తన కార్యాలయంలో చెక్కు రూపంలో లక్ష రూపాయల నగదును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోలీస్ శాఖలో నిరంతరం విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.మరణించిన పోలీసుల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. ప్రభుత్వం తరుపున మరణించిన పోలీసు అధికారుల కుటుంబాలకు అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీఆర్బీ డీఎస్పీ మల్లయ్య స్వామి, జిల్లా కార్యాలయ ఏవో మంజ్యా నాయక్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌కో అధికారుల నిర్లక్ష్యంతోనే మొక్కజొన్న పంట దగ్ధం

నర్సంపేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త



ట్రాన్స్‌కో అధికారుల నిర్లక్ష్యం వల్ల తన మొక్కజొన్న పంట దగ్ధమైందని మహేశ్వరం గ్రామానికి చెందిన జక్కుల మధు అనే రైతు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. తన భూమిలో ట్రాన్స్‌ఫార్మర్ ఉండటం వల్ల ప్రాణ నష్టం, పంట నష్టం జరిగే ప్రమాదం ఉందని ట్రాన్స్‌ఫార్మర్‌ను ఇక్కడినుంచి తొలగించాలని ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ వద్ద పలుమార్లు జంపర్ తెగి మంటలు చెలరేగుతున్నాయని దీంతో పంట చేనులో మంటలు రేగుతున్నాయని ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోలేదన్నారు. రబిలో మూడు ఎకరాల మొక్కజొన్న వేశానని ఇట్టి మొక్కజొన్న కోసే సమయంలోనే ట్రాన్స్‌ఫార్మర్ వద్ద షాట్ సర్క్యూట్ అయి మూడు ఎకరాల మొక్కజొన్న ధ్వంసం అయిందని వాపోయారు. దీంతో సుమారు రెండు లక్షల పంట నష్టపోయానని పంట దగ్ధానికి కారకులైనా ట్రాన్స్‌కో అధికారులపై చర్యలు తీసుకొని తనకు పంట నష్టపరిహారం అందించాలని కోరారు.

## శ్రీ రమా సత్యనారాయణ స్వామి కళ్యాణ మహోత్సవం

నర్సంపేట,ఏప్రిల్ 27,ప్రభాతవార్త



నర్సంపేట పట్టణంలో సోమవారం శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణం యందు ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ ఆదేశాల మేరకు శ్రీ రమా సత్యనారాయణ స్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహించగా చింతల నిరంజన్ కుటుంబ సభ్యులు స్వామివారి కల్యాణం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పూజ నిర్వాహకులు శ్రీ వెన్నంపల్లి నిశాంత్ శర్మ,అవధాని అధ్యక్షులు సైఫా సురేష్, కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్,మాదారాపు చంద్రశేఖరం, బండారుపల్లి చెంచారావు, చెక్కిలం కృష్ణ మూర్తి, ఆకుల ప్రభాకర్,దొడ్డ వేణు, మల్లెల రాజు, శింగిరకొండ వేణుగోపాల్,ఆలయ అర్చకులు, గురుస్వాముల బృందం భక్తులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



చెన్నారావుపేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

మొక్కజొన్న ధాన్యం కొనుగోళ్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బాల్నె వెంకన్న అన్నారు. గత కొద్ది రోజులుగా మొక్కొజొన్న ధాన్యం కొనుగోళు కేంద్రాల్లో ఉన్నప్పటికి గన్ని సంచులు లేక కాంటాలు కాక రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా చేపట్టారు. ప్రభుత్వానికి రైతుల పట్ల చిత్తశుద్ధి లేదన్నారు. కావాల్సినన్ని గన్ని సంచులు సరఫరా చేయడంలో నిర్లక్ష్యం మంచిది కాదన్నారు. ముఖ్యమంత్రి స్పందించి కొనుగోళ్ల వేగవంతం జరిగేలా చూడాలన్నారు. లేని పక్షంలో బిఆర్ఎస్ రైతుల పక్షాన నిలిచి ఉద్యమాలు చేస్తుందన్నారు.

## ఎలాంటి లోటుపాట్లు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

నర్సంపేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

ధాన్యం కొనుగోళ్లలో తాత్సర్యాన్ని నివారించి ఎలాంటి లోటుపాట్లు లేకుండా సత్వరమే కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. సోమవారం సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. మొక్క జొన్న నిల్వల పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు.మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. అగ్రికల్చర్ మార్కెట్ గోదాంను సందర్శించి ఇప్పటివరకు వచ్చిన మొక్కజొన్న నిల్వల భద్రత ను పరిశీలించారు. గోదాం చేరిన ధాన్యాన్ని అక్కడికక్కడే కొనుగోలు చేసేలా ఏర్పాటు చేసి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఏ ఒక్క రైతు నష్టపోకూడదని, రైతుకు న్యాయం జరిగే విధంగా అధికార యంత్రాంగం కృషి చేయాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమానికి పాలాయి శ్రీనివాస్, అనురాధ, నీరజ, ఉమారాణి, సురేఖ, నిరంజన్, మండలాల తహసిల్దార్లు పాల్గొన్నారు.

## జైలు శాఖ ఆధ్వర్యంలో పెట్రోల్ పంపు ప్రారంభం



ఖానాపురం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

జైలు శాఖ వారి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపును డీజీ సౌమ్యమిశ్ర సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డీజీ సౌమ్యమిశ్ర మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటి వరకు 32 పెట్రోల్ పంపులను నడిపిస్తున్నామని దీని వల్ల 300 మందికి ఉపాధి కల్పిస్తున్నామని అన్నారు. పోలీస్‌శాఖ వారు నడిపిస్తున్న పెట్రోల్ పంపులకు ప్రజలకు నమ్మకం ఏర్పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీ అంఖిత్‌కుమార్ డీఐజి సంపత్, జైలు ఆఫీసర్ వెంకటేశ్వరస్వామి, శరత్‌బాబు, రవీందర్‌రావుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మంజారో పర్వతాన్ని అధిరోహించిన పాతముగ్ధుంపురం యువకుడు

చెన్నారావుపేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త



ఒకటి కాదు రెండు కాదు ఏకంగా వేల మీటర్ల ఎత్తున్న పర్వతాలను అధిరోహించి తన సాహసాన్ని ప్రదర్శిస్తు ఆదర్శంగా నిలుస్తున్న ఆ యువకుడు మండలంలోని పాతముగ్ధుంపురం గ్రామానికి చెందిన యువకుడు కావడంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి చెందిన ఇళ్ల కోమల సమ్మయ్య దంపతుల మూడో కుమారుడు సతీష్ ఆఫ్రికా ఖండంలోని ఐవరి కోస్టు దేశంలో భూగర్భ శాస్త్రవేత్తగా సుమారు 17 సంవత్సరాలుగా పనిచేస్తున్నాడు. శాస్త్రవేత్తతో పాటు యువకుడు పలు పర్వతాలను అధిరోహించడం ఒక అలవాటుగా మార్చుకున్నాడు. ఇందులో భాగంగానే యువకుడు 5895 మీటర్లు అనగా 19341 అడుగుల ఎత్తులో ఉన్న ఖిలిమంజారో పర్వతాన్ని చేరుకున్నాడు. ఈనెల 19న ట్రిక్కింగ్ చేపట్టిన యువకుడు ఈ నెల 26 ఉదయం 8గంటలకు తన లక్ష్యాన్ని చేరుకున్నాడు. కాగా యువకుడు గతంలో ఎవరెస్ట్ బేస్ క్యాంపు, బంగి జంప్, విమానం నుంచి ప్యారషూట్ జంప్‌లు సైతం పాల్గొన్నాడు. అలాగే మరెన్నో ఇలాంటి సహసాలు చేపట్టి ప్రత్యేకతను చాటుకోవాలని లక్ష్యంగా కొనసాగనున్నాడు. యువకుడి కుటుంబ సభ్యులు, బందువులు, స్నేహితులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. యువ శాస్త్రవేత్తగానే ఉంటూ ఇలాంటి సాహసాలు చేయడం ప్రాణాలతో చలగాటమే అంటున్నారు. అయినప్పటికి మరింత ముందుకు వెళుతున్న సతీష్‌ను ఎల్లప్పుడు ప్రోత్సహిస్తా మంటున్నారు.

## అమీనాబాద్‌లో శిలాపలకం ధ్వంసం

చెన్నారావుపేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త



శిలాపలకం ధ్వంసమైన సంఘటన మండలంలోని అమీనాబాద్ గ్రామంలో సోమవారం నెలకొంది. ప్రధాన రహదారి చెంత నుండి వాడలోకి సీసీ రోడ్డును నిర్మించేందుకు ఇటీవలే నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో శిలాపలకాన్ని ప్రారంభించారు. త్వరలోనే రోడ్డు పనులు చేపట్టనున్నారు. కాగా కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు ఆదివారం రాత్రి శిలాపలకాన్ని ధ్వంసం చేశారని కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షుడు, గ్రామ ఉపసర్పంచ్ బండి హరీష్ పేర్కొన్నారు. చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వకనే కొంత మంది వ్యక్తులు ఈ ఘటనలకు పాల్పడ్డారన్నారు. శిలాపలకాలను ధ్వంసం చేయడం సిగ్గుచేటన్నారు. దీనిపై విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన స్థానిక పోలిస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

## రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించాలి

చెన్నారావుపేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

ప్రకృతికి హాని కలిగించే రసాయనిక ఎరువుల వాడకాన్ని రైతులు తగ్గించాలని వ్యవసాయ శాస్త్రవేత్త డా.వెంకటరెడ్డి అన్నారు. మండలంలోని అమీనాబాద్‌లోమాట్లాడుతూ ఎక్కువగా రసాయనిక ఎరువులు వాతావరణం తో పాటు పంట భూమిని సైతం దెబ్బతీస్తాయన్నారు. సహజసిద్ధంగా లభించే పచ్చిరొట్టె, పైర్లు వేసుకోవడం ఎంతో మంచిదన్నారు. అంతేగాక అవసరం ఉన్న మేరకే కొద్ది మోతాదులో ఎరువులు వాడాలన్నారు. కాగా సేద్య విభాగం శాస్త్రవేత్త మాధవి మాట్లాడుతూ మార్కెట్‌లో మంచి దిగుబడి అందించే వరి వంగడాలు అందుబాటులో ఉన్నాయని కావాల్సిన రైతులు తీసుకోవాలన్నారు.

# నేరాలు-దారుణాలు



## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

దుగ్గొండి,ఏప్రిల్ 27,ప్రభాతవార్త



రైతులు దూర ప్రాంతాలకు వెళ్లి సరుకులను విక్రయిస్తే రవాణా ఖర్చులు అధికం అవుతాయని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని గిర్నిబావిలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుకాలం పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా చేస్తామన్నారు. మొక్కజొన్న పంటకు మద్దతు ధర క్వింటాకు 2400 అన్నారు. మండలంలోని మొక్కజొన్న సాగు 14666 ఎకరాలు సాగు చేశామన్నారు. మొక్కజొన్న సాగు చేసిన రైతు పంటను కొనుగోలు చేస్తామన్నారు. రైతులు ఎవరై అధైర్యపడొద్దన్నారు. ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తులకు వెళ్లి సరుకులను విక్రయిస్తే తూకంలో మోసం జరుగుతుందన్నారు. దగ్గరలో ఉన్న కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందన్నారు. సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెండెం రామానంద్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, చుక్క రమేష్, ఎడెల్లి శ్రీనివాస్‌రెడ్డి, రాజు, బండారి రమేష్, ప్రభు, తిరుపతి, ఒలిగె నర్సింగరావు, వెంకటేశ్వర్లు, ముత్యాల కుమారస్వామి, దంజ్యానాయక్, రామారావు, రాజేశ్వర్‌రావు, సీఈవో రమేష్, సిబ్బంది రాజు, తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీస్త్రీలు పౌష్టిక ఆహారం తీసుకోవాలి

దుగ్గొండి,ఏప్రిల్ 27,ప్రభాతవార్త



గర్భిణీ స్త్రీలు పౌష్టిక ఆహారం తీసుకుంటే జన్మించే పసిపాపలు ఆరోగ్యవంతంగా జన్మిస్తారని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు.మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణీ స్త్రీలకు బిపి,షుగర్,రక్తపూత పరీక్షలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందేవిధంగా చేస్తామన్నారు.గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి డబ్బులు ఖర్చు పెట్టకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.గ్రామీణ ప్రాంతంలో సిబ్బంది ప్రజలకు అందుబాటులో అనునిత్యం సేవలు అందేవిధంగా చేయాలన్నారు.గర్భిణీ స్త్రీల నమోదు చేయాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలన్నారు.ఈ వేసవిలో బయటకు వెళ్లె ముందు తలపాగా చుట్టుకొని వెళ్లాలన్నారు.వడదెబ్బ తగలకుంగా జాగ్రత్తలు పాటించాలన్నారు.కలుషితమైన నీరుత్రాగి అనారోగ్యబారిన పడవద్దన్నారు.అనంతరం గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సలోమి,హెచ్‌వి సంధ్యారాణి,ఫార్మసిస్టు విజయలక్ష్మి,ఎల్‌టి స్వప్న, స్టాఫ్ నర్సు జ్యోతి,హెల్త్ అసిస్టెంట్ రహ్మాన్,ఆశాకార్యకర్తలు రజిత,విజయ,శ్రీమాత తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరం:

దుగ్గొండి,ఏప్రిల్ 27,ప్రభాతవార్త



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరంలాంటిదని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. శివాజీనగర్ గ్రామంలో సోమవారం భూసారి రాణిరాజు గృహ ప్రశేశంను ప్రారంభించారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి నిరుపేదకు అండగా ఉండి ఆదుకుంటుందన్నారు. ఇందిరమ్మ పాలనలో ప్రతి నిరుపేద గృహం అందేవిధంగా చేస్తామన్నారు. అర్హులైన నిరుపేదలకు అందేవిధంగా చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి కార్యకర్త ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన పరచాలన్నారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే విధంగా ప్రతి కార్యకర్త పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సుకినె నాగరాజు, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, చుక్క రమేష్, ఒలిగె నర్సింగరావు, వెంకటేశ్వర్లు, సుకినె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# తీవ్రమైన ఎండవడదెబ్బ నేపథ్యంలో జాగ్రత్తలు పాటించాలి

**-కాటారం పిహెచ్‌సీ**

**వైద్యాధికారిణీ డాక్టర్ ఎం.మౌనిక**

కాటారం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

ప్రస్తుతం వేసవి ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో, ప్రత్యేకించి మే నెలలో 45డిగ్రీల ఉష్ణోగ్రత వరకూ నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని, ఈ తీవ్రమైన ఎండ/వడదెబ్బ ప్రమాదం నుండి ప్రజలు సరైన జాగ్రత్తలు తీసుకోవాలని కాటారం పిహెచ్‌సీ వైద్యాధికారిణీ డాక్టర్ మంతెన మౌనిక సూచించారు. సాధారణంగా దాహం వేయకపోయినా కూడా శరీరంలో నీరు తగ్గిపోవచ్చని కావున దాహం డిహైడ్రేషన్‌ఖి మంచి సూచిక కాదన్నారు. దాహం వేయకపోయినా, వీలైనప్పుడల్లా తగినంత నీరు త్రాగాలన్నారు. బయట ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా తాగునీరు సాధ్యమైనంత వరకూ తీసుకెళ్లాలని, ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్(ఓఆర్‌ఎస్) ఉపయోగించాలన్నారు. ఇంట్లో తయారు చేసే నిమ్మరసం, మజ్జిగ, పండ్ల రసాలు వంటి పానీయాల్లో కొద్దిగా ఉప్పు కలిపి సరతాగితే ఎలక్ట్రోలైట్స్ కూడా తిగి లభిస్తాయన్నారు. అధిక నీటి పరిమాణం కలిగిన పండ్లు, కూరగాయాలు కూడా తినాలన్నారు. పుచ్చకాయ, కర్బూజా, ఆరెంజ్, ద్రాక్ష, పైనాపిల్, దోసకాయ, పాలకూర లేదా స్థానికంగా లభించే ఇతర సీజనల్ పండ్లు, కూరగాయాలు తినడం ద్వారా శరీరం హైడ్రేటెడ్‌గా ఉంటుందన్నారు. అదేవిధంగా ఎండలో బయటకు వెళ్లేటప్పుడు శరీరం త్వరగా వేడెక్కకుండా ఉండాలన్నారు. సన్నని, వదులుగా, లేత రంగులో ఉండే కాటన్ వస్త్రాలు ధరించడం మంచిదన్నారు. ఎండలో తల నేరుగా సూర్యరశ్మికి బహిర్గతం కాకుండా, గొడుగు లేదా టోపీ, టవల్, సాంప్రదాయ తలపాగా వంటి రక్షణ సామాగ్రి ఉపయోగించాలన్నారు. ఎండలో బయటకు వెళ్లేటప్పుడు బూట్లు లేదా చెప్పులు కచ్చితంగా ధరించాలని, నగ్గిన పాదాలు వేడి నేలతో సంపర్కం వల్ల తీవ్ర కాపు లేదా గాయాలు సంభవించే అవకాశం ఉంటుందన్నారు. రేడియో, టీవి, స్థానిక వార్తాపత్రికల ద్వారా



స్థానిక వాతావరణ పరిస్థితులు, హీట్‌వేవ్ అలర్ట్ లేదా అత్యవసర సూచనలు తెలుసుకోవాలన్నారు. ప్రత్యేకంగా అధిక ఉష్ణోగ్రతలు, వడదెబ్బ హెచ్చరికలు వచ్చే సమయంలో పిల్లలు, వృద్ధులు, గతంలో రక్తపోటు, షుగర్, గుండె సమస్యలు ఉన్న వారి పట్ల ప్రత్యేక జాగ్రత్త అవసరం అని అన్నారు. సాధ్యమైనంత వరకూ ఇంటిలోనే ఉండాలని, ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో బయట కార్యకలాపాలు తగ్గించడమే ఆరోగ్యానికి మంచిదన్నారు. ఇంట్లో బాగా గాలి, వెలుతురు మరియు చల్లని ప్రదేశాలలో ఉండాలన్నారు. పగటి పూట ప్రత్యక్ష సూర్యకాంతి, వేడి గాలులు లోపుట్టకుండా ఉండాలన్నారు. దీనికోసం పగటిపూట కిటికీలు, కర్టెన్లు ముఖ్యంగా ఎండ వైపున్న వైపు మూసి ఉంచాలన్నారు. రాత్రి సమయంలో చల్లటి గాలి లోపలికి రావడానికి కిటికీలు, తలుపులు తెరిచి ఉంచాలని సూచించారు.

## సమాజ మార్పుకు చైతన్యం ఆయుధం

**- పంకెనలో ప్రత్యేక కార్యక్రమం**

పలిమెల,ఏప్రిల్ 27,ప్రభాత వార్త:



మండలంలోని పంకెన గ్రామంలో బాల్య వివాహాలు, బాలల అక్రమ రవాణా మరియు లింగ వివక్ష వంటి ముఖ్యమైన సామాజిక సమస్యలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమం ఎస్ఐ రమేష్ నిర్వహించారు.కార్యక్రమంలో బాల్య వివాహాల వల్ల కలిగే ఆరోగ్య, విద్య మరియు సామాజిక దుష్ప్రభావాలను వివరించారు. బాలల అక్రమ రవాణా వంటి తీవ్రమైన నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని తెలియజేస్తూ, నివారణ చర్యలు మరియు చట్టపరమైన అంశాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు.అలాగే సమాజంలో లింగ వివక్షను నిర్మూలించడం, మహిళలకు సమాన హక్కులు కల్పించడం ద్వారా సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సభ్యులు మరియు స్థానిక ప్రజలు చురుకుగా పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకున్నారు. వారి భాగస్వామ్యం గ్రామ స్థాయిలో అవగాహనను మరింత బలోపేతం చేసింది.

## పకడ్బందీగా జనాభా గణన చేపట్టాలి

పలిమెల, ఏప్రిల్ 27, ప్రభాత వార్త:



మండల లో జనాభా గణన ప్రక్రియపై ఎన్యుమరేటర్లు మరియు సూపర్‌వైజర్లకు అవగాహన కల్పించే ఉద్దేశంతో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని మండల తహసీల్దార్ రాజేశ్వర్ రావు మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సాయి పవన్ సందర్శించారు. శిక్షణ పొందుతున్న సిబ్బందికి జనాభా గణనలో ఉపయోగించే అవసరమైన సామగ్రితో కూడిన ఖిగణన కిట్లనుఖి అందజేశారు.ఈ సందర్భంగా తహసీల్దార్ రాజేశ్వర్ రావు మాట్లాడుతూ.. జనాభా గణన అనేది దేశాభివృద్ధిలో కీలకమైన ప్రక్రియ అని, ప్రతి ఇంటి సమాచారాన్ని అత్యంత ఖచ్చితత్వంతో నమోదు చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎన్యుమరేటర్లు ఎదుర్కొనే సాధకబాధకాలను దృష్టిలో ఉంచుకుని ఈ శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.ఎంపీడీఓ సాయి పవన్ మాట్లాడుతూ.. సూపర్‌వైజర్లు తమ పరిధిలోని ఎన్యుమరేటర్ల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షి ంచాలని కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా, ఎటువంటి పొరపాట్లు లేకుండా గణన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మండల స్థాయి అధికారులు, రెవెన్యూ సిబ్బంది, ఎన్యుమరేటర్లు మరియు సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## భూపాలపల్లి సీసీఎస్ పోలీసుల మెరుపు దాడి

**-అక్రమంగా రేషన్ బియ్యం నిల్వ..ఒకరి అరెస్ట్**

**-12 క్వింటాళ్ల రేషన్ బియ్యం, మొబైల్ ఫోన్ స్వాధీనం**

గణపురం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త


అరెస్ట్ చూపిస్తున్న దృశ్యం

జిలా ్లలో అక్రమంగా రేషన్ బియ్యం (పీడీఎస్) నిల్వ ఉంచే వారిపై పోలీసులు ఉక్కు పాదం మోపు తున్నారు. జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆదేశాల మేరకు సోమ వారం సాయంత్రం భూపాలపల్లి సీసీఎస్ బృందం నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో భారీగా పీడీఎస్ బియ్యం పట్టుబడింది. వివరాల్లోకి వెళ్తే.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చెల్పూర్ గ్రామానికి చెందిన కొండపల్లి పెద సారయ్య అనే వ్యక్తి నిబంధనలకు విరుద్ధంగా రేషన్ బియ్యాన్ని సేకరించి నిల్వ ఉంచినట్లు పోలీసులకు సమాచారం అందింది. ఈ మేరకు సీసీఎస్ బృందం గ్రామంలో ఆకస్మిక దాడులు నిర్వహించింది. ఈ తనిఖీల్లో నిందితుడి వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 12 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యంతో పాటు ఒక మొబైల్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన నిందితుడిని, స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం గణపురం పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకు అప్పగించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ప్రభుత్వం పేద ప్రజల కోసం సరఫరా చేస్తున్న రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేసినా లేదా సరిహద్దులు దాటించి తరలించినా కఠిన చర్యలు తప్పవని జిల్లా పోలీస్ శాఖ హెచ్చరించింది. ఇటువంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిరంతరం నిఘా ఉంటుందని స్పష్టం చేశారు.

## సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటం తప్పదు

**-ఫర్టిలైజర్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు**

**కవ్వాల చంద్రశేఖర్**

**-కాటారం మండలంలో సంపూర్ణంగా**

**ఎరువులు, విత్తనాల షాపుల బంద్**

కాటారం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త



బంద్ పాటించిన ఫర్టిలైజర్ దుకాణం

ప్రస్తుత వ్యవసాయ వ్యాపార రంగంలో ఎదురవుతున్న తీవ్రమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జాతీయ మరియు రాష్ట్ర అగ్రో ఇన్ ఫుట్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పిలుపు మేరకు సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో నిర్వహించిన బంద్ విజయవంతమైంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల డీలర్ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మండలంలోని ఫర్టిలైజర్, సీడ్స్ మరియు పెస్టిసైడ్స్ దుకాణాలన్నింటినీ వ్యాపారులు స్వచ్ఛందంగా మూసివేసి నిరసన తెలిపారు.

**-వ్యాపారుల ఐక్యత చాటిన బంద్...**


ఫర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షులు కవ్వాల చంద్రశేఖర్

ఈ సందర్భంగా కాటారం ఫర్టిలైజర్ అండ్ పెస్టిసైడ్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు కవ్వాల చంద్రశేఖర్ మాట్లాడుతూ.. విత్తనాలు, ఎరువులు మరియు పురుగుల మందుల డీలర్లు ఎదుర్కొంటున్న లైసెన్సింగ్ ప్రక్రియలోని ఇబ్బందులు, నిబంధనల పేరుతో అధికారుల వేధింపులు, మరియు వ్యాపార నిర్వహణలో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. డీలర్ల సంక్షేమాన్ని విస్మరిస్తే భవిష్యత్తులో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు చేపట్టిన ఈ రాష్ట్రవ్యాప్త బంద్ పిలుపునకు స్పందించి, కాటారం మండలంలోని తోటి డీలర్లందరూ స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేసి సహకరించినందుకు చంద్రశేఖర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వ్యాపారులందరూ ఐక్యమత్యంతో ఉన్నప్పుడే సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. మండలంలోని పలువురు డీలర్లు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## గిన్నిస్ వరల్డ్ రికార్డులో మెరిసిన కానిస్టేబుల్ తనయుడు

మొగుళ్లపల్లి, ప్రభాతవార్త, ఏప్రిల్ 27:

మొగుళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన కానిస్టేబుల్ మూగ రాజ్ కుమార్ తనయుడు రిత్విక్ తేజ ఆదివారం గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన భారీ కరాటే ప్రదర్శనలో పాల్గొని గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించారు. జయంత్రెడ్డి ఇంటర్నేషనల్ టైక్వాండో అకాడమీ మరియు విజన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ సంయుక్తంగా నిర్వహించిన మెగా ఈవెంట్లో దేశవ్యాప్తంగా 10 రాష్ట్రాల నుండి సుమారు 1,212 మంది కరాటే క్రీడాకారులు పాల్గొన్నారు.కేవలం 11 నిమిషాల వ్యవధిలో అత్యంత క్రమశిక్షణతో ఏకధాటిగా కరాటే విన్యాసాలను ప్రదర్శించి ఈ అరుదైన రికార్డును నెలకొల్పారు. రిత్విక్ తేజ కరాటే పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచారు. ఈ రికార్డు సృష్టించిన జట్టులో సభ్యుడిగా ఉన్న రిత్విక్ తేజ, చిన్నతనం నుండే కరాటేపై ఆసక్తితో కఠిన శిక్షణ పొంది తన నైపుణ్యంతో అంతర్జాతీయ వేదికపై గుర్తింపు పొందారు. లక్షలాది పంచులు, బ్లాక్లో కూడిన ఈ భారీ ప్రదర్శనను గిన్నిస్ వరల్డ్ రికార్డ్ ప్రతినిధి స్వప్నిల్ పరిశీలించి, నిర్వాహకులకు ధృవీకరణ పత్రాన్ని అందజేశారు.



ప్రపంచ స్థాయి రికార్డు లో భాగస్వామి అయిన రిత్విక్ తేజను పలువురు పోలీస్ అధికారులు, మార్షల్ ఆర్ట్స్ నిపుణులు మరియు స్థానికులు అభినందించారు. తన కుమారుడు గిన్నిస్ రికార్డు సాధించడం పట్ల తండ్రి రాజ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు.

## ప్రతి ఇంటిని సమగ్ర సర్వే చేపట్టాలి

చెన్నారావుపేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త



ప్రతి ఇంటిని సమగ్రంగా సర్వే నిర్వహించాలని తహసీల్దార్ అబీద్‌అలీ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గృహ జాబితా, గృహ గణన సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లకు విస్తృత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల తాసిల్దార్ మహ్మద్ దిలావర్ అబిద్ అలీ హాజరై శిక్షణ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. జనగణన ప్రక్రియలో ఖచ్చితత్వం, సమగ్రత అత్యంత ముఖ్యమని, ప్రతి గృహానికి చేరుకొని సరైన సమాచారాన్ని నమోదు చేయాలని, చెన్నారావుపేట మండలాన్ని జిల్లాలోని ప్రథమ స్థానంలో నిలిపేందుకు ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు కృషి చేయాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎం.పాపమ్మ మాట్లాడుతూ, ఎన్యుమరేటర్లు తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించాలని, ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరించి సమాచారం సేకరించాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రతి సూపర్వైజర్ కు, ఎన్యుమరేటర్‌కు సెన్సస్ కిట్ అందజేశారు.

## కొనుగోళ్లు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే ఆదేశం

నెక్కొండ,ఏప్రిల్ 27,ప్రభాతవార్త



మక్కల కొనుగోలు కేంద్రం సందర్శన చేసి, కొనుగోళ్ళు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. సోమవారం నెక్కొండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మక్కల కొనుగోలు కేంద్రాన్ని శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సందర్శించి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో ఉమారాణి, డీసీవో నీరజ,ఎమ్మార్వో రాజ్‌కుమార్, మార్కెటింగ్ శాఖ అధికారిణి సురేఖ, మార్కెట్ సెక్రటరీ కృష్ణ మినన్ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. మక్కల సేకరణ, తూకం, నిల్వ, రవాణా ప్రక్రియలు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కేంద్రంలో ఏర్పాట్లు, నిల్వ సదుపాయాలను పరిశీలించిన ఎమ్మెల్యే, రైతుల నుంచి అభిప్రాయాలు తెలుసుకుని సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను కోరారు. రైతులు తమ పంటను సులభంగా విక్రయించుకునేలా అన్ని సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్, మండల అధ్యక్షులు లావుడ్యా తిరుమల్ చౌహన్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు కర్నాటి పార్వతమ్మ, వర్కింగ్ ప్రెసిడెంట్స్ ఆవుల శ్రీనివాస్, మాదటి శ్రీనివాస్, కొనిజెటి బిక్షపతి, పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, ఉపసర్పంచ్ సింగం శ్రావణి ప్రశాంత్, కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి, నర్సంపేట కోర్టు ఏజీపి బండి శివ, చల్లా శ్రీపాల్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, తాల్లూరి నర్సింహ స్వామి, దొడ్డ విజయ్, బొమ్మెరాబోయిన రమేష్, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, మైనారిటీ నాయకులు షైక్ షబ్బీర్ మహ్మద్ అన్వర్ అధికారులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండ ఎర్రజెండా

నల్లబెల్లి,ఏప్రిల్ 27, ప్రభాతవార్త

బడుగు బలహీన వర్గాలకు నిరుపేదలకు అణగారిన వర్గాలకు అండగా ఉండేది కేవలం ఎర్రజెండే అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అక్క పెల్లి రమేష్ పేర్కొన్నారు. సోమవారం ఆయన ఇక్కడ మాట్లాడుతూ దేశంలో విద్యా వైద్యం ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక యువత చేతివృత్తులు చిన్న మధ్య తరగతి వ్యాపార వర్గాలు రైతు కూలీలలో అశాంతి అలజడులు తలెత్తుతున్నాయని ,ఈ సమస్యలన్నీ పరిష్కరింపబడాలంటే సామాజిక కులాలు అన్ని వర్గాల ప్రజలు యువతి యువకులు సిపిఐలో చేరాలని కోరారు. .ఎటువంటి హేతుబద్ధత లేకుండా అగ్రవర్ణాలకు రాజ్యాంగ సవరణ చేసి పిడబ్ల్యుఎస్ రిజర్వేషన్ ఇచ్చి మోడీ బిజెపి ప్రభుత్వం 56 శాతం ఉన్న బీసీ కులాలకు స్థానిక చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించకుండా దేశ సంపదను ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అగ్రవర్ణాల పేదలకు పంచకుండా కేవలం 120 మంది అగ్రవర్ణ కార్పొరేటర్లకు మాత్రమే కట్టబెడుతుండడం బాధాకర మన్నారు. మామిండ్ల పెద్ద ఐలయ్య చింతకింది కుమారస్వామి మాట్లాడు తూ రాష్ట్రంలోని గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్లకు మినిమం వేజస్ ఇవ్వకుండా ప్రభుత్వం వారి శ్రమను దోపిడీ చేస్తుందన్నారు. బట్టు సాంబ య్య, కడియాల క్రాంతి కుమార్, మద్ది రమేష్‌లను కందిక రమేష్ ఒడెల రవి, మామిండ్ల పెద్ద ఐలయ్యను నల్లబెల్లి పార్టీ గ్రామ కార్యదర్శిగా కనకం సల్మాన్ సహాయ కార్యదర్శిగా మరి రమేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం



కొడకండ్ల, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :

కొడకండ్ల మండలకేంద్రంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పార్టీ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సింధె రామోజీ ఆధ్వర్యంలో విజయవంతంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ జెండాను మండలాధ్యక్షుడు సింధె రామోజీ ఘనంగా ఆవిష్కరించారు. పార్టీ శ్రేణులు ఉత్సాహభరిత వాతావరణంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ కోసమే పుట్టినపార్టీ అని తెలంగాణకోసం నిరంతరం పోరాడుతున్న పార్టీ అన్నారు. మండల ప్రజలందరికీ బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా, మండల, గ్రామస్థాయిపార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బచ్చన్నపేటలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు



బచ్చన్నపేట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :

జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్‌పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బచ్చన్నపేట మండలకేంద్రంలో బచ్చన్నపేట బీఆర్ఎస్‌పార్టీ పట్టణ అధ్యక్షులు గంధమల్ల నరేందర్ ఆధ్వర్యంలో పార్టీజెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, బచ్చన్నపేట ఉపసర్పంచ్ బైరి రజిత వెంకట్‌గౌడ్, వార్డు సభ్యులు తౌటి భవాని, శివరాత్రి రాజు, దిడ్డిగా చంద్రమ్మ, దేవరకొండ మల్లేశం, కక్కెర్ల ఉమా శ్రీను, కక్కెర్ల విజయ్, గంధమల్ల మాధవి మహేష్, ముద్దసాని నవ్యఅనిల్, నక్కవానిగూడెం సర్పంచ్ పోతుల వెంకటేష్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బొమ్మెన ఆంజనేయులు గౌడ్, పందిపల్లి సిద్దిరాంరెడ్డి, ఈదులకంటి ప్రతాపరెడ్డి, జిల్లెల్ల మహేందర్‌రెడ్డి, మాజీ సర్పంచులు మునిగిరాజు, కోనేటి స్వామి నాయకులు బొమ్మెన సందీప్‌గౌడ్, కొత్తపల్లి కాశిపతి, అల్వాల ఎల్లయ్య, బోడిగం గోవర్ధన్‌రెడ్డి, ఏలూరి రాజిరెడ్డి, నరసింహ చారి, కుకుడాల పుల్లయ్య, కొల్లూరు రవి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గుట్ట తవ్వకాలు పూర్తి అనుమతులు రద్దుచేయాలి

దేవరుప్పుల, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :



దేవరుప్పుల మండలం కడవెండి గ్రామంలోని శ్రీ వాన కొండయ్య లక్ష్మీనరసింహస్వామి గుట్ట వద్ద జరుగుతున్న తవ్వకాల అనుమతులను ప్రభుత్వం పూర్తిగా రద్దు చేయాలని సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సింగారపు రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం దేవరుప్పుల మండలకేంద్రంలో మండల సిపిఎం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సింగారపు రమేష్ మాట్లాడుతూ గుట్ట త్రవ్వకాల అనుమతులను రద్దు చేసేంతవరకు సిపిఎం పార్టీ పోరాడుతుందన్నారు. గుట్ట పవిత్రతను కాపాడడం ప్రతీఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజల భావాలను దెబ్బతీసే విధంగా తవ్వకాలు కొనసాగించడం సరికాదని హెచ్చరించారు. అనుమతులు రద్దయ్యేవరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఇంటి వెంకటరెడ్డి, పార్టీ మండల కమిటీ సభ్యులు దాసగాని సుమ, కాసర్ల యాదిరెడ్డి, రెడ్డి రాజుల నారాయణ, చింత మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతులకోసం మరో ఉద్యమం చేస్తాం

**- ధాన్యం కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం**

**- ధాన్యం తరలించకుంటే ఉద్యమం తప్పదు**

**- మాజీసర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గంగం సతీష్‌రెడ్డి**

బచ్చన్నపేట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :



రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ అస్తవ్యస్తంగా మారిందని, పాలనపై పట్టు లేకపోవడంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని మాజీ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గంగ సతీష్‌రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. సోమవారం బచ్చన్నపేట మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రైతులు పండించిన ప్రతీగింజను ప్రభుత్వం నిరాటంకంగా కొనుగోలు చేసిందని ఆయన గుర్తు చేశారు. ఆ సమయంలో ధాన్యం కల్లాల్లోకి రాగానే లారీలు సిద్ధంగా ఉండేవని, రైతులకు ఎలాంటి రవాణా ఇబ్బందులు లేకుండా మిల్లులకు తరలింపులు జరిగేవని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్లు గడుస్తున్నా ధాన్యం సేకరణపై కనీస ప్రణాళిక కూడా లేకపోవడం దారుణమన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యంబస్తాలు గుట్టలుగా పేరుకుపోయినా ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. లారీల కొరత కారణంగా రైతులు అకాలవర్షాల భయంతో కల్లాలవద్దే పడిగాపులు కాస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తగినన్ని లారీలను కొనుగోలు కేంద్రాలకు పంపించి, యుద్ధ ప్రాతిపదికన ధాన్యాన్ని తరలించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని, ప్రభుత్వం మెడలు వంచైనా ధాన్యం కొనుగోలు చేసేలా పోరాటం చేస్తామని గంగం సతీష్‌రెడ్డి హెచ్చరించారు.

## పొరపాట్లు జరగకుండా జనగణన నిర్వహించాలి



దేవరుప్పుల, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :

జనగణనలో ఎలాంటి పొరపాట్లు జరగకూడదని దేవరుప్పుల మండల తహసీల్దార్, చార్జ్ ఆఫీసర్ అష్ఫాక్ అహ్మద్ సూచించారు. భారతదేశ జనగణన సేకరణ-2027లో భాగంగా మొదటి విడుత మే 11నుంచి జూన్ 9వరకు నిర్వహించబోయే గృహాల గణన కార్యక్రమానికి సంబంధించి నియమితులైన దేవరుప్పుల మండల ఎన్యూమరేటర్లకు, సూపర్వైజర్లకు మొదటి విడత శిక్షణ స్థానిక జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించాగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు మూడు రోజుల శిక్షణను వినియోగించుకొని ప్రతీఇంటిని డిజిటల్ విధానంలో జనగణన యాప్లో నమోదు చేస్తూ కుటుంబ యజమానులతో స్నేహపూర్వకంగా, మర్యాదగా మాట్లాడుతూ ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించి ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కళావతి, ఫీల్డ్ ట్రైనర్లు గోలి తిరుపతిరెడ్డి, పాలడుగు రాజేందర్, ఎస్ఓ మనోజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలి

నర్మెట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :

గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలని నర్మెట మండల హిందూ సమ్మేళన సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నర్మెట చౌరస్తా నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తాసిల్దార్ కలకుంట్ల వెంకట రామానుజాచార్యులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పగిడిపల్లి నరహరి, ధర్మారెడ్డి, బైరగొని ఆంజనేయులు, చెక్కిళ్ల బిక్షపతి, బిజ్జ గోవర్ధన్, మురళి, నరసింహారెడ్డి, భక్తుల కరుణాకర్, పాతూరి నారాయణరెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందువులు ఆరాధించే గోవులను వధించడం కట్టడి చేయాలని, గోవులను కబేలాలకు తరలించే వారిపై కఠినచర్యలు తీసుకోవాలని, హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఎవరు ప్రవర్తించినా, మాట్లాడిన చూస్తూ ఊరుకోబోమన్నారు.

# కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

## అఖిలపక్ష రైతు పోరాట కమిటీ

గోవిందరావుపేట: ప్రభాతవార్త

గోవిందరావుపేట మండలం అఖిలపక్ష పోరాట కమిటీ ఆధ్వర్యంలో, సోమవారం ప్రజావాణి సందర్భంగా కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గోవిందరావుపేట మండలంలో ఐకెపి పిఎసిఎస్ కేంద్రాల ద్వారా దాన్యం కొనుగోలు చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులు ఎండబెట్టి తూర్పు పోత బట్టి దాన్యమిస్తున్న జిల్లాలోని రైస్ మిల్లర్లు నాలుగు నుండి ఆరు కిలోల వరకు కట్ చేస్తున్నారని అంతేకాకుండా కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి రిసిప్ట్ ఇవ్వడం లేదని, అధి కార్ల దృష్టికి తెలపడంజరిగిందని ఆరుగాలం కష్టపడి ఎకరాకు



30000 రూపాయలు పెట్టుబడి పెట్టి ప్రకృతి వైపరీత్యాలు తట్టుకొని రైతులు పంట పండిస్తే తరుగు పేరుతో జిల్లా రైస్ మిల్లర్స్ దుర్మార్గంగా క్వింటాల్కు నాలుగు నుండి ఆరు కిలోల వరకు కట్ చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ నిబంధనల ప్రకారము ఉన్నదాన్యాన్ని తరుగు లేకుండా కొనుగోలు చేస్తామని రైతులందరికీ కాటా తర్వాత రిసిప్ట్ కూడా ఇస్తామని, రైతులకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా పై అధికారులకు కాల్ చేయమని హామీ ఇచ్చినారు. కావున రైతులందరూ తప్పకుండా రిసిప్ట్ తీసుకోవాలని అఖిలపక్ష నాయకులు రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష రైతు నాయకులుఎక్స్ ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల వెంకట్ రెడ్డి, ఏనుగు రవీందర్ రెడ్డి, తీగల ఆదిరెడ్డి, గూడూరు శ్రీనివాసరావు, అంబటి వినయ్, లాకావత్ నరసింహ నాయక్, లాకావత్ చందులాల్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## మండలంలోఫర్టిలైజర్స్ అసోసియేషన్ బంద్ సంపూర్ణం

గోవిందరావుపేట ప్రభాతవార్త




మండల వ్యాప్తంగా ఫర్టిలైజర్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ మండల అసోసియేషన్ పిలుపు మేరకు ఇచ్చిన బంద్ సోమవారం సంపూర్ణంగా జరిగింది. ఈ సందర్భంగా మండల ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మాచినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ, సహకార సంఘాలకు ప్రభుత్వ రంగ సంస్థలకు ఇస్తున్న మాదిరిగా ఎరువులను ప్రైవేటు వ్యాపారులకు కూడా డెలివరీ ఇవ్వాలని అన్నారు. దీనివల్ల రవాణా ఖర్చుల భారం తగ్గుతుందని తెలిపారు. ఎరువులను ఫర్టిలైజర్ షాపులకు రవాణా చేసే సమయంలో అదనంగా లింకుగా రకరకాల గుళికలను, అంటగట్టడం వల్ల కూడా అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. మార్జిన్ కూడా ఆశించినంత లేకపోవడం వల్ల వ్యాపారం అంత లాభదాయకంగా లేక ఇబ్బందులకు గురవుతున్నామని అన్నారు. వీటన్నింటినీ పరిగణలోకి తీసుకొని రాష్ట్ర ఫర్టిలైజర్ అసోసియేషన్ కమిటీ నిర్ణయం మేరకు ఏప్రిల్ 27న సంపూర్ణ బంద్ పాటించాలని నిర్ణయించడం జరిగినది అందుకు అనుగుణంగా బంద్ సంపూర్ణంగా జరిగింది సహకరించిన మండల వ్యాపారులకు అందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.

## ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### సర్పంచ్ మామిడిశెట్టి సుగుణ స్వామి..

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::



రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలనే సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ మామిడిశెట్టి సుగుణ స్వామి అన్నారు. మండల కేంద్రంలోని పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ధాన్యంలో తేమశాతం ప్రభుత్వ నిబంధనల ప్రకారం 17!! లోపు ఉండేలా, తాలు,మట్టి లేకుండా ఆరబెట్టి తీసుకొచ్చి మద్దతు ధర పొందాలన్నారు. పట్టాదార్ పాస్ బుక్, ఆధార్ జిరాక్స్ ,రైతు వివరాలు, బ్యాంక్ అకౌంట్, ఇస్తే డబ్బులు నేరుగా ఖాతాల్లోకి 48 నుండి 72 గంటల్లో జమవుతాయనీ అన్నారు. దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో అమ్మి మంచి ధరను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చల్ల రాజు, సీఈవో శంకరయ్య, ఏఈఓ నవీన్, జంగిలి రవి, సాంబయ్య, పిఎసిఎస్ సిబ్బంది శ్రీకాంత్, రమేష్, లింగయ్య, కోటయ్య, హమాలీలు, రైతులు తదితరులున్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులకు వేగవంత పరిష్కారం

### అధికారులకు అదనపు కలెక్టర్ మహేందర్ ఆదేశాలు

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త, ఏప్రిల్ 27:



ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సి.హెచ్. మహేందర్ జి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్, సంపత్ రావు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. మొత్తం 59 దరఖాస్తులు అందగా, భూ సమస్యలు 9, ఇందిరమ్మ ఇళ్లు 10, పెన్షన్లు 27, ఉపాధి కల్పన 2, ఇతర శాఖలకు చెందినవి 11గా నమోదయ్యాయి. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, వచ్చిన ప్రతి దరఖాస్తుపై వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ చంద్రశేఖర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రామప్ప లో భారత విమానాశ్రయాల ప్రాధికార సంస్థ అధికారులు

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::



మండలంలోని పాలంపేట గ్రామంలో గల యునెస్కో గుర్తింపు పొందిన ప్రముఖ శైవ క్షేత్రం రామప్ప దేవాలయాన్ని సోమవారం భారత విమానాశ్రయాల ప్రాధికార సంస్థ (ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా)ఈడీ ఎస్ కె. గుప్తా, జేఈ గౌరవ చౌదరి, జేజీఎం బాలేందర్ కుమార్, డిజిఎంలు ఉమేష్ కుమార్, పర్వింద్ర తివారి, డీజీఎం వాసీమ్, ఎజిఎం గోపాలకృష్ణ లు సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరీశ్ శర్మ, ఉమాశంకర్ లు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ మండపంలో ఈవో ఇమ్మడి భాస్కర్ వారికి స్వామి శేషావస్త్రాలను బహూకరించగా, అర్చకులు ఆశీర్వచనం అందజేశారు. ఆలయ చరిత్ర, శిల్పకళ వైభవం గురించి టూరిజం గైడ్ గోరంట్ల విజయకుమార్ వివరించారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించారు. వారి వెంట బేగంపేట విమానాశ్రయ అధికారులు, సిబ్బంది, ఆర్ ఐ రమేష్, టూరిస్ట్ పోలీస్ అరుణ్, దేవాదాయ పురావస్తు టూరిజం రెవెన్యూ శాఖల సిబ్బంది ఉన్నారు.



## మల్లూరు బ్రహ్మోత్సవాలు స్థానిక పూజారులతోనే జరపాలి

### దేవాదాయ శాఖ స్పందించాలని భక్తుల డిమాండ్

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,

రెండవ యాదగిరిగుట్టగా పేరుగాంచిన మల్లూరు శ్రీ హిమాచల లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలను స్థానిక ఆలయ పూజారులతోనే నిర్వహించాలని జిల్లాలోని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. భక్తులు తెలిపిన వివరాల ప్రకారం, గతంలో



ఆలయంలో సిబ్బంది కొరత కారణంగా భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం నుంచి పూజారులను తీసుకువచ్చి బ్రహ్మోత్సవాలు నిర్వహించేవారని పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం ఆలయంలో సరిపడా పూజారులు ఉన్నందున, స్థానిక పూజారులతోనే ఉత్సవాలు జరపాలని కోరుతున్నారు. భద్రాచలం పూజారులతోనే మల్లూరు లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహించాలని దేవాదాయ శాఖ నుంచి ఏదైనా జీవో కాని, రాష్ట్ర ఉన్నతాధికారుల ఆదేశాలు ఉన్నాయా..? అని భక్తులండి ప్రశ్నలు వినపడుతున్నాయి. హేమాచల లక్ష్మీ నరసింహస్వామి సన్నిధిలో పూజలు చేస్తూ, రాష్ట్రస్థాయిలో ఉన్న అధికారులు వచ్చిన మంత్రులు వచ్చిన అనేక పూజ నిర్వహిస్తున్నస్థానిక పూజారులు సామర్థం లేనివారిగా..? చిత్రీకరిస్తున్నారా అనే సందేహాలు భక్తుల్లో వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా దేవాదాయ శాఖ స్పందించి, వచ్చే ఏడాది నుంచి మల్లూరు ఆలయ పూజారులతోనే బ్రహ్మోత్సవాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాధ వీరారెడ్డి, మల్లి చెంచయ్య, ప్రశాంత్, శ్రీనివాస్, స్థానిక భక్తులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లా జాక్ కన్వీనర్ గా గుర్రపు శ్రీధర్

### పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,



జిల్లా జర్నలిస్ట్ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ గా గుర్రపు శ్రీధర్ ఎన్నికయ్యారు. సోమవారం జిల్లా కేంద్రంలో పలు సంఘాలకు అతీతంగా పాత్రికేయులు సమావేశం నిర్వహించి కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా జినుకల ప్రభాకర్ రావు, కో కన్వీనర్లుగా పోలోజు రామ్మూర్తి, ఎనగందుల కొమురయ్య, మాట్ల సంపత్, సలహాదారులుగా బోయినపల్లి శ్రీధర్ రావు, జాలిగం శ్రీనివాస్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కన్వీనర్ శ్రీధర్ మాట్లాడుతూ జిల్లాలో పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి ముందుండి కృషి చేస్తానని, ముఖ్యంగా ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు అక్రిడేషన్ ఇప్పించడమే కాకుండా అర్హులైన వారందరికీ ఇండ్ల స్థలాలతో పాటు ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి చేసుకునే విధంగా సంబంధిత అధికారులతో చర్చించడం జరుగుతుందని అన్నారు. పాత్రికేయులు యూనియన్లకు అతీతంగా ప్రతి ఒక్కరు కమిటీలో చేరి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. రానున్న రోజులలో పూర్తిస్థాయి కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని వివరించారు. కన్వీనర్ గా ఎన్నుకున్నందుకు పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో పాత్రికేయులు బేతి సతీష్, చుంచు రమేష్, సంఘ రంజిత్, చల్లగురుగుల రాజు, ఎనగందుల శంకర్, కేతిరి భిక్షపతి, గట్టు ప్రశాంత్, గజ్జి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ హాస్టళ్ల మెస్, కాస్మెటిక్ చార్జీలు వెంటనే విడుదల చేయాలి

**ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గిరిజన**

**దర్బారులో డీడీకి వినతి పత్రం అందజేత**

ప్రభాతవార్త ఏ టూర్ నాగారం ఏప్రిల్ 27:



గిరిజన సంక్షేమ హాస్టళ్లకు మెస్ ,కాస్మెటిక్ చార్జీలు వెంటనే విడుదల చేయాలంటూ స్థానిక ఐటిడిఏ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గిరిజన దర్బార్లో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఐటిడీఏ డీ.డి. జనార్ధన్ కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామెర కిరణ్ మాట్లాడుతూములుగు జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లలో చదువుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులు తమ చదువును కొనసాగించడానికి హాస్టళ్లపై ఆధారపడుతున్నార ని , విద్యార్థుల కోసం ప్రభుత్వం విడుదల చేయాల్సిన మెస్ మరియు కాస్మెటిక్ బిల్లులు విద్యా సంవత్సరం ప్రారంభం నుండి నేటి వరకు పెండింగ్‌లో ఉండటం తీవ్ర ఆందోళన కలిగించే విషయమని అన్నారు. ఐటిడిఏ వ్యాప్తంగా సుమారు 10వేల కి పైగా విద్యార్థులు సంక్షేమ హాస్టళ్లలో చదువుకుంటుండగా, కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. మెస్ బిల్లులు సమయానికి విడుదల కాకపోవడంతో విద్యార్థులకు సరైన ఆహారం అందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు .. ఫలితంగా వారు నాసిరకం భోజనం చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారుఅదేవిధంగా, నెలల తరబడి బిల్లులు పెండింగ్‌లో ఉండటంతో వార్డెన్లు బ్యాంకుల నుంచి అప్పులు తీసుకుని వడ్డీలతో హాస్టళ్లను నిర్వహిస్తున్నా ర ని. సరఫరాదారుల దగ్గర కూడా అప్పులు చేసి ఇబ్బందుల కు గురవుతున్నారన్నారు. దీంతో విద్యార్థుల లకు నాణ్యమైన భోజనం అందించలేకపోతున్నారని అన్నారుప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న అన్ని మెస్ బిల్లులను విడుదల చేయాలని, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు రాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సంక్షేమం విషయంలో నిరక్ష ్యం వహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం మాటల్లో కాకుండా ఆచరణలో చూపించాలని అన్నారు. అలాగే, హాస్టళ్లలో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఎండ తీవ్రత దృష్ట్యా మంచినీటి కుండలు ఏర్పాటు చేయాలని, సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జాగటి రవితేజ, జిల్లా కార్యదర్శి టి.ఎల్. రవి, సాయి మిథున్, ప్రేమ్ పాల్గొన్నారు.

## జిల్లా జర్నలిస్ట్ జాయింట్ యాక్షన్ కమిటీ ములుగు జిల్లాలో లేదు

**ఎవరైన కమిటీ వేసుకుంటే టిడబ్ల్యూజెఎఫ్**

**యూనియన్ కు సంబంధం లేదు**

**తెలంగాణ వర్కింగ్ జర్నలిట్స్ ఫెడరేషన్ జాతీయ**

**కార్యవర్గ సభ్యులు పిట్టల మధుసూదన్**

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.



జిల్లా జర్నలిస్ట్ జాయింట్ యాక్షన్ కమిటీ ములుగు జిల్లాలో లేదనీ,ఎవరైన వ్యక్తిగతంగా కమిటీ వేసుకుంటే టిడబ్ల్యూజెఎఫ్ యూనియన్ కు సంబంధం లేదనీతెలంగాణ వర్కింగ్ జర్నలిట్స్ ఫెడరేషన్ జాతీయ కార్యవర్గ సభ్యులు పిట్టల మధుసూదన్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా మధుసూదన్ మాట్లాడుతూకొంత మంది జర్నలిస్ట్ యూనియన్లకు సంబంధం లేకుండా, తెలియకుండానే వ్యక్తిగత ప్రయోజనాల కోసం జిల్లా జర్నలిస్టు జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేసుకున్నట్లు తెస్తున్నదనీ దానిని టి డబ్ల్యూ జె ఎఫ్ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. జర్నలిస్టుల సమస్యల కోసం టిడబ్ల్యూజేఎఫ్ నిరంతరం పోరాటం చేస్తుందని, ఇప్పటికీ అనేక పోరాటాలు చేసి రాష్ట్రంలోనే జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేస్తుందని తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పై పోరాటం చేసేందుకు టిడబ్ల్యూజేఎఫ్ ఎప్పుడూ ముందు వరసలో నిలుస్తుందని అన్నారు. జిల్లాలో జర్నలిస్ట్ జాయింట్ యాక్షన్ కమిటీ అవసరం అనుకుంటే అన్ని యూనియన్లతో సంప్రదించి కమిటీ ఏర్పాటు చేసుకోవాలి, కానీ కొంతమంది వ్యక్తిగతంగా కమిటీని వేసుకొని అన్ని సంఘాల యూనిల్ల సహకారంతోనే ఏర్పాటు చేశామని చెప్పడం సరికాదని తెలిపారు.

## ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ములుగు జిల్లా బ్యూరో ప్రభాతవార్త



ములుగు మండల పరిధిలోని అంకన్న గూడెం, పంచోతు కులపల్లి, సర్వాపురం, పెగడపల్లి, కొత్తూరు గ్రామాల్లో గ్రామైక్య సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రారంభించారు. మార్కెట్ చైర్మన్ రేగ కళ్యాణి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్ పాల్గొని కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పెద్ద ఎత్తున ధాన్యం రానున్న నేపథ్యంలో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచి తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు ఏగ్రేడ్ ధాన్యానికి 2389/,కామన్ ధాన్యానికి2369/ దళారుల ప్రమేయం లేకుండా కేంద్రాల్లోనే విక్రయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం శ్రీనివాస్, సర్పంచులు, మార్కెట్ కమిటీ సభ్యులు, రైతులు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజం అందరి భాధ్యత

**సిహెచ్ మహేందర్ జి, అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ**

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,ఏప్రిల్ 27:



"నేటి సురక్షిత బాల్యమే రేపటి సురక్షిత తెలంగాణ నిర్మాణానికి పునాది" అని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సి.హెచ్. మహేందర్ తెలిపారు. డ్రగ్స్ రహిత తెలంగాణ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల భద్రత, డ్రగ్స్ రహిత తెలంగాణ వారోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు, సంరక్షకులతో మాట్లాడి వారి పరిస్థితులను తెలుసుకున్నారు. బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ వంటి సమస్యలు చిన్నారుల భవిష్యత్తును దెబ్బతీస్తాయని, ఇలాంటి ఘటనలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ బాలల హక్కుల పరిరక్షణకు బాధ్యతగా కృషి చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల అధికారిసంపత్ రావు మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలనలో అందరూ కలిసి పనిచేయాలని కోరారు. జిల్లా సంక్షేమ అధికారిణి ఇ.పీ. ప్రేమలత మాట్లాడుతూ స్పాన్సర్‌షిప్ లబ్ధిదారులైన చిన్నారుల విద్య, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. డీఎస్పీ రవీందర్ మాట్లాడుతూ డ్రగ్స్ యువతను తప్పుదారి పట్టిస్తున్నాయని, వాటి నిర్మూలనకు అవగాహన అవసరమన్నారు. డీఆర్‌డీఏ పీడీ చంద్రశేఖర్ బాలికల ఆర్థిక అక్షరాస్యతపై ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమానికి ముందు అవగాహన ర్యాలీ నిర్వహించగా, అనంతరం మానవహారం ఏర్పాటు చేసి బాలల, మహిళా హక్కులను కాపాడుతామని ప్రతిజ్ఞ చేశారు. వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పసరలో బి. ఆర్. ఎస్. పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

గోవిందరావుపేట ప్రభాతవార్త

మండలంలోని పసర గ్రామంలో సోమవారం బి.ఆర్ ఎస్.పార్టీ 26వ ఆవిర్భావ వేడుకలు బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు తాటికొండ శ్రీనివాస చారి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడుతూ, కెసిఆర్ చేసిన సంక్షేమ పనుల గురించి గొప్పగా తెలియజేశారు. వారితో పాటు మాజీ మాజీ ఎంపీటీసీ లు వెలిశాల స్వరూప , లకావత్ చందులాల్ , సీనియర్ నాయకులు.,సామ వెంకటరెడ్డి, వరదం చందర్ రాజు, ఏనుగు సమ్మిరెడ్డి, సుడి సతీష్ రెడ్డి, బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, చేరుకు ప్రవీణ్, ధరావత్ పున్నం , చల్ల పాండురంగ, బొమ్మగాని శోభన్ గౌడ్, గడ్డం సారయ్య పసుమర్తి నాగేష్ పసుల సమ్మయ్య , మట్టిపల్లి శోభ , చల్ల శ్రీను, పత్రి పూలమ్మ,, బానోతు మంక్య, కొండ సత్యనారాయణ, ఎంపెల్లి శ్రీనివాస్, బండి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## మాదకద్రవ్యాలపై అవగాహన ర్యాలీ

ప్రభాతవార్త ఏటూర్ నాగారం ఏప్రిల్ 27:




మదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన ర్యాలీని స్థానిక పోలీసులు సోమవారం నిర్వహించారు ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ నుండి వై జంక్షన్ వరకు పోలీసులు యువకులు గ్రామ ప్రజలు పాల్గొని మత్తు పదార్థాల నిషేధంపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మహేష్ మాట్లాడుతూ ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్ ఐపీఎస్ సూచనల మేరకు, స్థానిక ఏ ఎస్పీ , సీఐ ఆదేశాల మేరకు ఈరోజు మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, యువత మత్తు బారిన పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. డ్రగ్స్ రహిత సమాజం కొరకు ప్రతి ఒక్కరు పాటుపడాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో సివిల్ సిఆర్పిఎఫ్ పోలీసులు యువకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు

**పార్టీ జెండాను ఆవిష్కరించిన మండల అధ్యక్షులు గంప**

**రాంబాబు, సీనియర్ నాయకులు గుడవర్తి నరసింహామూర్తి**

వెంకటాపురం,ప్రభాతవార్త




భారత రాష్ట్ర సమితి (బి ఆర్ ఎస్) పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను వెంకటాపురం మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఆత్యదిక సంఖ్యలో బి ఆర్ ఎస్ శ్రేణులు మండలకేంద్రానికి తరలి వచ్చి పండుగ వాతావరణంలో ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు .జెండాను ఎగురవేసిన అనంతరం నాయకులు అమరవీరులకు నివాళులర్పించి, పార్టీ ఆవిర్భావ ప్రాముఖ్యతను వివరించారు. ఆకాంక్షలకు అనుగుణంగా పుట్టిన పార్టీ బిఆర్ఎస్ అని కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. నాయకులు, కార్యకర్తలు ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుని ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వెంకటాపురం మండలంలోని పార్టీ అభిమానులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా తరలివచ్చి ఈ వేడుకను జయప్రదం చేశారు. పార్టీ వివిధ విభాగాల నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు మరియు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు ట్రాన్స్‌ఫార్మర్ తరలింపునకు వాహనాలు

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,ఏప్రిల్ 27:

రైతులకు నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం ఎన్‌పీడీసీఎల్ సర్కిల్ పరిధిలో ప్రత్యేక ట్రాన్స్‌ఫార్మర్ వాహనాలను ఏర్పాటు చేసినట్లు సూపరింటెండింగ్ ఇంజనీర్ బి. బిక్షపతి తెలిపారు. మొత్తం 5 వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేసి, సమస్యలు తలెత్తిన వెంటనే స్పందించేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ట్రాన్స్‌ఫార్మర్ దెబ్బతిన్న సందర్భాల్లో వెంటనే మరమ్మత్తులు లేదా ప్రత్యామ్నాయ ట్రాన్స్‌ఫార్మర్ అమర్చడం ద్వారా విద్యుత్ అంతరాయం లేకుండా చూస్తున్నామని వివరించారు. వ్యవసాయ సీజన్‌లో రైతులకు ఇది ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. రైతులు విద్యుత్ సమస్యలపై 1912కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యుత్ పరికరాలను స్వయంగా తాకరాదని సూచించారు.

# గూడూరులో రైతన్నల మహాధర్నా

**మార్కెట్ చైర్మన్ ఝాన్సీ రాణి రంగ ప్రవేశం.**
**.అడిషనల్ కలెక్టర్ హామీతో ధర్నా విరమణ**

**..కమలాపూర్: ప్రభాతవార్త.**

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో సోమవారం రైతన్నల ఆగ్రహం రోడ్డెక్కింది. ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ప్రభుత్వం అమలు చేస్తున్న జీపీఎస్ ఆధారిత ఆన్‌లైన్ ట్యాగింగ్ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ వందలాది మంది రైతులు కమలాపూర్ హనుమకొండ ప్రధాన రహదారిపై బైఠాయించి మహాధర్నా చేపట్టారు. జీపీఎస్ విధానాన్ని తక్షణమే రద్దు చేసి, గతంలో మాదిరిగానే ట్రాక్టర్ల ద్వారా స్థానిక బాయిల్డ్ మిల్లులకు ధాన్యం తరలించేలా అనుమతి ఇవ్వాలని వారు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. రైతుల ఆందోళనతో కమలాపూర్ హనుమకొండ ప్రధాన రహదారిపై గంటల తరబడి ట్రాఫిక్ స్తంభించిపోయి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఈ ధర్నాతో ప్రధాన రహదారిపై దాదాపు రెండు గంటల పాటు వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. రోడ్డుకు అడ్డంగా కూర్చున్న రైతులు "జీపీఎస్ విధానం రద్దు చేయాలి", "రైతును బతకనివ్వండి" అంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. దీంతో ఆర్టీసీ బస్సులు, లారీలు, ఇతరత్రా వందలాది వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మార్కెట్ చైర్మన్ రంగ ప్రవేశం.. అడిషనల్ కలెక్టర్ హామీ..రైతుల ఆందోళన



ఉధృతమవుతుండటంతో విషయం తెలుసుకున్న కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ హుటాహుటిన గూడూరుకు చేరుకున్నారు. ధర్నా చేస్తున్న రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను పూర్తిగా తెలుసుకున్నారు. "రైతు కంట నీరు పెడితే ఆ పాలనకు పుణ్యం ఉండదు. మీ కష్టం నాకు తెలుసు. మీకు న్యాయం జరిగే వరకు నేను అండగా ఉంటాను" అని ఆమె రైతులకు భరోసా ఇచ్చారు. అనంతరం అక్కడి నుంచే హనుమకొండ అడిషనల్ కలెక్టర్‌కు ఫోన్ చేసి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పూసగుచ్చినట్లు వివరించారు. దీనిపై స్పందించిన అడిషనల్ కలెక్టర్ రైతులతో ఫోన్‌లో మాట్లాడారు. "జీపీఆర్ఎస్ ఆధారిత ఆన్‌లైన్ విధానంలో ఉన్న సాంకేతిక సమస్యలను మేము గుర్తించాం. రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా ఒకటి రెండు రోజుల్లోనే సమస్యను పరిష్కరించి, కొనుగోళ్లు వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకుంటాం. మీరు సహకరించాలి" అని ఆయన హామీ ఇచ్చారు. అధికారి నుంచి స్పష్టమైన హామీ రావడంతో రైతులు శాంతించి ధర్నాను విరమించి వెళ్లిపోయారు.

# పెట్రోల్, డీజిల్ 'నో స్టాక్!'

**దర్శనమిస్తున్న నో స్టాక్ బోర్డులు..**
**అయోమయంలో వాహనదారులు**

**( పరకాల ప్రభాతవార్త )**

పరకాల డివిజన్ లోని పెట్రోల్ బంకుల్లో నో స్టాక్ పెట్రోల్, డీజిల్ అంటూ బోర్డులే దర్శనమిస్తున్నాయి. పరకాల పట్టణంలో దాదాపు అన్ని బంకుల్లోనూ నో స్టాక్ బోర్డులే దర్శనమిస్తున్నాయి. పెట్రోల్, డీజిల్ కోసం వాహనదారులు పెట్రోల్ బంకుల్లోకి వెళ్ళగా పెట్రోల్, డీజిల్ లేదంటూ నిర్వాహకులు చెబుతూ వెనక్కు పంపిస్తుండడంతో ఎటు వెళ్లాలో, ఎక్కడ దొరుకుతుందో తెలియక వాహనదారులు అయోమయానికి గురయ్యారు. డివిజన్ లోని పరకాల, మందారి పేట, గూడెప్పాడు, ఆత్మకూర్ ఏ బంకులో కూడా పెట్రోల్ లేకపోవడంతో వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. ఎక్కడ చూసినా నో స్టాక్ బోర్డులతో పాటు బంకులోకి రాకుండా తాళ్లు, పైపులు అడ్డంగా పెట్టడంతో వాటిని చూసి వాహనదారులు తీవ్ర నిరాశతో వెనుదిరిగారు. పెట్రోల్, డీజిల్ అయిపోయిందా.. లేక కృత్రిమ కొరతనా.... పెట్రోల్ బంకుల్లో పెట్రోల్,



డీజిల్ అయిపోయి నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తుండడంతో వాహనదారులు పలు రకాల అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పెట్రోల్ బంకుల్లో నిజంగా పెట్రోల్, డీజిల్ అయిపోయిందా, లేకుంటే కావాలనే బంకుల నిర్వాహకులు కృత్రిమ కొరత సృష్టిస్తూ నో స్టాక్ బోర్డు పెట్టారా అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పరకాల డివిజన్ వ్యాప్తంగా ఒకే రోజు పెట్రోల్ బంకుల్లో పెట్రోల్, డీజిల్ కొరత ఎందుకు వచ్చిందంటూ అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు తెలియకుండా కృతిమ కొరత సృష్టిస్తున్నారా లేక బంకుల్లో కి రావలసిన పెట్రోల్, డీజిల్ ట్యాంకర్లు రాకపోవడం వల్ల కొరత వచ్చిందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి

# పేరుకే మండలం.. అభివృద్ధికీ మాత్రం ఆమడ దూరంలో దామెర

**అంతర్గత రోడ్లు దారుణం –**
**తాగునీటి కోసం ప్రజల ఇబ్బందులు –**
**ఊరు మొత్తానికి చేరని మిషన్ భగీరథ నీళ్లు**

**దామెర, ఏప్రిల్ 27,ప్రభాత వార్త**

పేరుకే మండలంగా ఉన్నప్పటికీ అభివృద్ధి మాత్రం కనిపించని పరిస్థితి నెలకొంది. దామెర మండలంలోని పలు గ్రామాల్లో అంతర్గత రోడ్లు దారుణంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలు పడితే రోడ్లు చెరువుల్లా మారిపోతుండగా, వేసవిలో దుమ్ముతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. మరోవైపు తాగునీటి సమస్య గ్రామాల్లో మరింత తీవ్రంగా ఉంది. గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకం ఉన్నప్పటికీ ఊరు మొత్తం ప్రజలకు నీటి సరఫరా అందడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది కాలనీలకే నీరు అందుతుండగా, మిగతా ప్రాంతాల్లో ప్రజలు బోర్లు, ట్యాంకర్లపై ఆధారపడాల్సి వస్తోంది. గ్రామ ప్రజలు పలుమార్లు అధికారులకు సమస్యలను తెలియజేసినా ఇప్పటివరకు సరైన పరిష్కారం కనిపించలేదని వాపోతున్నారు. వెంటనే రోడ్లను మరమ్మతులు చేసి, ప్రతి ఇంటికీ మిషన్ భగీరథ నీటి సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. స్థానికుల మాటల్లో:మండలం అని పేరు ఉన్నా మాకు కనీస సదుపాయాలు కూడా లేవు. రోడ్లు బాగోలేవు, తాగునీరు కూడా సరిగా రావడం లేదు" అని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు

# భద్రకాళీ దేవస్థానంలో వైభవంగా బ్రహ్మోత్సవాలు వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే నాయిని దంపతులు

**ఏప్రిల్ 27, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**



హనుమకొండలోని శ్రీ భద్రకాళీ దేవస్థానంలో జరుగుతున్న శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల కళ్యాణ మహోత్సవం-2026 కార్యక్రమాలు ఘనంగా నిర్వహించ బడ్డాయి. ఉభయ దాతలైన రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు అత్యంత వైభవంగా సాగాయి. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, నీలిమ దంపతులు హాజరయ్యారు. ఆలయ అర్చకులు, అధికారులు ఎమ్మెల్యే దంపతులకు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం వారు ప్రత్యేక పూజల్లో పాల్గొని, భక్తులతో కలిసి మహోత్సవాలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దేవీదేవతల ఆశీస్సులతో ప్రజలకు శాంతి, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షి ంచారు

# బిజెపి వి శవ రాజకీయాలుఎమ్మెల్యే నాయిని

**ఏప్రిల్ 27, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:బిజెపి వి శవ రాజకీయాలని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి విమర్శించారు. సోమవారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై మీడియాతో మాట్లాడుతూ రాజకీయంగా ప్రశ్నించడం సహజమని, కానీ శవ రాజకీయం చేయడం తగదని ఆయన స్పష్టం చేశారు. ఆర్టీసీ కార్మికుల పట్ల తమ ప్రభుత్వానికి పూర్తి చిత్తశుద్ధి ఉందని పేర్కొన్నారు. ఇటీవల మరణించిన ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ, వారి కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కేంద్ర మంత్రి స్థాయిలో ఉన్న నాయకులు చిల్లర రాజకీయాలు చేయడం సిగ్గుచేటు అని విమర్శించారు. బీజేపీ నేతలు, ముఖ్యంగా బండి సంజయ్, ఆ కుటుంబానికి కనీస సహాయం కూడా చేయలేదని ఆరోపించారు. అభివృద్ధి పనులు చేయలేని పరిస్థితిలో ఉన్న వారు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు లేదని అన్నారు. మామునూరు ఎయిర్‌పోర్ట్ విషయంలో కేంద్ర ప్రభుత్వం గతంలో ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. రానున్న రోజుల్లో బీజేపీ పరిస్థితి మరింత దిగజారుతుందని, "డబుల్ ఇంజన్" కాదు, ఉన్న ఇంజన్ కూడా పోతుందని వ్యాఖ్యానించారు. రాష్ట్రానికి బీజేపీ వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని అన్నారు




# విద్యుత్ ఘాతంతో గడ్డివాము దగ్ధం

**భీమదేవరపల్లి: ఏప్రిల్ 27 (ప్రభాత వార్త**

)హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం చంటయ్యపల్లి గ్రామంలో విద్యుత్ ఘాతంతో ఇండ్లలోని కరెంట్ మీటర్లు కాలిపోయాయి. రైతుకు చెందిన ఓ గడ్డివాము దగ్ధం కాగా, పలు ఇండ్లల్లో ఫ్రిజ్జులు, కూలర్లు, టీవీలు కాలిపోయాయని గ్రామస్తులు తెలిపారు. గ్రామానికి సప్లై అయ్యే విద్యుత్ తీగలకు పక్షి వాలి రెండు తీగలు అంటుకొని విద్యుత్ ఘాతం జరిగిందని అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలు సమీక్షి స్తూ విద్యుత్ అంతరయం కలగాకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. గడ్డివాము దగ్ధంతో సంఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపకు సిబ్బంది సహాయక చర్యలు చేపట్టి అగ్నినీ ఆర్పి వేయడం జరిగింది. నష్టపోయిన తమకు స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తీసుకొని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు

# జనగణన2027 ఎన్యూమరేటర్లకు శిక్షణ ప్రారంభం

**దామెర, ఏప్రిల్ 27, ప్రభాత వార్త**

జనగణన2027 తొలి దశ కార్యక్రమంలో భాగంగా దామెర మండలానికి ఎంపికైన ఎన్యూమరేటర్లకు సోమవారం హనుమకొండలోని ప్రభుత్వ ప్రాక్టీసింగ్ హై స్కూల్‌లో శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ శిక్షణ మూడు రోజుల పాటు బుధవారం వరకు కొనసాగనుంది. ఈ సందర్భంగా శిక్షణ కేంద్రాన్ని దామెర తహశీల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి సందర్శించి, జనగణన నిర్వహణలో పాటించాల్సిన విధివిధానాలపై ఎన్యూమరేటర్లకు పలు సూచనలు చేశారు. ప్రతి ఇంటి వివరాలను ఖచ్చితంగా నమోదు చేసి, సమగ్ర సమాచారం సేకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రాజేష్ కుమార్, ఏఎస్వో భారతి, మాస్టర్ ట్రైనర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కాజీపేట జంక్షన్ సిగ్నల్స్ వద్ద ఆకుపచ్చ చాప షేడ్ ఏర్పాటు

**ఏప్రిల్27(ప్రభాతవార్త)కాజిపేట్ మండల్**

కాజీపేటలో నెలకొన్న తీవ్రమైన వేడి వాతావరణ పరిస్థితుల దృష్ట్యా, శ్రీరామ్ సైకిల్ షాపు యజమాని అయిన రాకేష్ సహాయంతో,కాజిపేట్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్,పి. వెంకన్న ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసుల బృందం కాజీపేట జంక్షన్ సిగ్నల్స్ వద్ద రోడ్డు ప్రయాణికుల కోసం ఆకుపచ్చ చాప షేడ్ ను ఏర్పాటు చేశారు. ఈ ఏర్పాటు ఎండ వేడికి చౌకైన పరిష్కారం ఆకుపచ్చ చాప షేడ్ గాలి ని పాస్ అయ్యేలా చేశారు, తద్వారా వేడి గాలి కింద చిక్కుకుపోదు. ఈ షేడ్‌ను ఉపయోగించడం ద్వారా వేసవి తీవ్రత నుండి కొంతవరకు కాపాడుకోవచ్చు. ఆకుపచ్చ చాపలను అందజేసిన శ్రీరామ్ సైకిల్ షాపు, యజమానికి ట్రాఫిక్‌పోలీసులు, ప్రయాణికులు, కృతజ్ఞతలు తెలిపారు

# శ్రీ భద్రకాళి బ్రహ్మోత్సవాల్లో పెరిక కులస్తులు పాల్గొనాలి

**ఏప్రిల్ 27, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 29వ తేదీన జరిగే పూజా కార్యక్రమాల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా పెరిక కులస్తులందరూ పాల్గొనాలని ప్రొఫెసర్ వడ్డే రవీందర్ పిలుపునిచ్చారు. సోమవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రొఫెసర్ వడ్డే రవీందర్ మాట్లాడుతూ శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల కళ్యాణ ఉత్సవాలలో భాగంగా జరిగే పూజా కార్యక్రమంలో పెరిక కుల బంధువులు, ప్రత్యేక పూజలు చేసే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగిందనీ, అందులో భాగంగా ఈనెల 29వ తేదీన పెరక కుల సంఘం ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు కన్వీనర్ ప్రొఫెసర్ వడ్డే రవీందర్ తెలిపారు. పూజా కార్యక్రమాల్లో పెరిక కులస్తులు అంతా పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలు పొందాలని, అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. సలహాదారుడుచింతం లక్ష్మీనారాయణ, రాష్ట్ర నాయకులు కీత విజయ్ కుమార్, హనుమకొండ, వరంగల్ జిల్లాల పెరికకుల సంఘం అధ్యక్షులు అచ్చ వినోద్ కుమార్, అల్లం రాజేష్ వర్మ, నాయకులు చింతం యాదగిరి, పోతరాజు రాజేశ్వరరావు, రామినేని రాజేష్, బాలుగొడ్డు శ్రీనివాస్, సోమిశెట్టి శ్రీనివాస్, చుంచు రమేష్ వర్మ, దొమ్మాటి శ్రీకాంత్, దొంగరి శ్రీనివాస్ పాల్గొన్నారు

# పిల్లల భద్రతకు ప్రాధాన్యతే ముఖ్యం

**డ్రగ్స్ బారిన పడకుండా ప్రత్యేక చర్యలు**

**వరంగల్ జిల్లా డాక్టర్ కలెక్టర్ సత్య శారద**

వరంగల్ ఎప్రిల్ 27 ప్రభాతవార్త

యువతీ యువకులు పిల్లలు డ్రగ్స్ బారిన పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని వరంగల్ కలెక్టర్ సత్య శారద అన్నారు. సోమవారం ప్రజాపాలన ప్రజా ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా వరంగల్ ఐఎంఈ హాల్లో 5 వ థీమ్ ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు నిర్వహించే కార్యక్రమంలో మొదటిరోజు పాల్గొన్నారు. ఈ



కార్యక్రమంలో భాగంగా బాలల సంరక్షణ గృహలలోని పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పిల్లల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతని సమాజంలో పెరుగుతున్న డ్రగ్స్ వినియోగం యువతపై ప్రతికూల ప్రభావం చూపుతోందని, డ్రగ్స్ కు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. వారికి ఆరోగ్యశ్రీ కార్డులను స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేసారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలపై నిత్యం పర్యవేక్షణ కలిగి ఉండాలని, ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ బాలల రక్షణకు కట్టుబడి ఉండాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి డిఆర్ఓ విజయలక్షి ్మ డిడబ్ల్యుఓ రాజమణి, జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, డిబిసిడిఓ పుష్పలత, డిఎంహెచ్వో సాంబశివరావు, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బాలల భద్రత కొరకు బాల పంచాయతీ

**వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి ధార కవిత**

**జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి**

వరంగల్ క్రైం ఎప్రిల్ 27 ప్రభాతవార్త

బాల పంచాయతీ ద్వారా సురక్షి త గ్రామాలను, బాల బాలికల భద్రతను నిర్మించవచ్చని వరంగల్ పోలీస్ కమిషనరేట్ సెంట్రల్ జోన్ డిసిపి ధార కవిత, జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్షి ్మ లు అన్నారు. సోమవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాలలో భాగంగా అయిదవ అంశంగా బాలల భద్రత వారోత్సవాల కార్యక్రమాలలో ప్లాగోన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ సంగం మండలం తీగరాజపల్లి గ్రామంలో తెలంగాణ పోలీస్ విమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో, మై ఛాయస్ ఫౌండేషన్, యంగిస్తాన్ స్వచ్ఛంద సంస్థల సహకారంతో బాల పంచాయతీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కారుక్రమానికి వారు ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఉద్దేశ ప్రకారం గ్రామంలో ఉన్న 15 మంది బాలబాలికలను చైల్డ్ పార్లమెంట్ లేదా బాల పంచాయితీకి ఎంపిక చేసి అలా ఎంపిక చేయబడిన బాలలు భవిష్యత్తులో వారి సేఫ్టీ భద్రత గ్రామ అభివృద్ధి పిల్లల భవిష్యత్తు వారు ఒక నాయకత్వ లక్షణాలు కలిగి గ్రామాల వివిధ సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించే దిశగా ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో అట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని





తెలిపారు. ఈ సందర్భంగా బాల పంచాయతీ ప్రతినిధులు ఐదు అంశాల పైన వారు పని చేస్తారని అన్నారు అందుకుగాను పోలీసు ఇతర యంత్రాంగమంతా కూడా బాల పంచాయతీ ప్రతినిధులకు వాళ్ళు సమస్యలు గుర్తించడానికి వారు చూపించిన సలహాలను స్వీకరించి అట్టి వాటికి పరిష్కార మార్గాలను చూపించాలని తెలిపారు. ఈ బాలలకు బాల పంచాయతీ ప్రతినిధులకు ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ముఖ్యంగా తల్లిదండ్రులు ప్రజలు సహకారం అందించాలని తెలిపారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమం బాలల భద్రత కొరకు ఏర్పాటుచేసిన ఈ బాల పంచాయతీ కార్యక్రమం తెలంగాణ రాష్ట్రంలో పైలట్ ప్రాజెక్టుగా ఈ గ్రామాన్ని ఎంపిక చేసి ఈరోజు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రెండు నెలల తర్వాత పిల్లలు గుర్తించిన సమస్యలను పరిష్కరించి వాటిపైన సమీక్ష సమావేశాన్ని నిర్వహిం చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నందు మై ఛాయసెస్ ఫౌండేషన్ స్టేట్ కోఆర్డినేటర్ జన్ను క్రాంతి, ఎర్ర శ్రీకాంత్ పిల్లలకు విజన్ డాక్యుమెంట్ పైన ఓరియంటేషన్ చేయడం జరిగింది. ఈ కార్యక్ర మంలో మామునూరు ఏసిపి వెంకటేష్, పార్వతగిరి సీఐ. రాజగోపాల్, ఎ.హెచ్.టి.యు ఇన్స్పెక్టర్ జె.శ్యాంసుందర్, షి టీమ్ సి.ఐ సుజాత, మహిళా భరోసా సి.ఐ .సువర్ణ, ఎస్ ఐ. ప్రవీణ్, జిల్లా సంక్షేమ అధికారి రాజమణి ,ఎఫ్ఎం సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సిస్టర్ సహాయ, కోఆర్డినేటర్ బత్తుల కరుణ, డి ఎల్ పి ఓ వేదవతి, ఎంపీ ఓ హర్షిత్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ వసుధ తదితరులు పాల్గొన్నారు.





# వర్ధన్నపేటలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

**అన్నదాతలకు సాగు**

**మెళకువలపై అవగాహన**

వర్ధన్నపేట/ఏప్రిల్ 27 ప్రభాతవార్త

రైతులు ఆధునిక సాగు పద్ధతులను అవలంబించి, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు గడించాలనే లక్ష ్యంతో సోమవారం వర్ధన్నపేట పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్నదాతల అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సహాయ సంచాలకులు డాక్టర్ ఆర్. ఉమారెడ్డి, తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ ఏ. విజయ భాస్కర్ , మండల వ్యవసాయ అధికారి విజయకుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించగా డాక్టర్ ఏ. విజయ భాస్కర్ మాట్లాడుతూ..



రైతులు యూరియా వాడకాన్ని తగ్గించి, సాగు పెట్టుబడులను నియంత్రించుకోవడమే కాకుండా ,భూసారాన్ని పెంచేలా చర్యలు తీసుకుంటూ నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడాలని. రసాయన ఎరువులు, పురుగుమందులను అవసరం మేరకే వాడి పర్యావరణాన్ని రక్షి ంచడంతో పాటు ఒకే రకమైన పంటలు కాకుండా, పంట మార్పిడి పద్ధతిని పాటించి సుస్థిర ఆదాయాన్ని , మార్కెట్లో గిరాకీ ఉన్న వరి రకాలను సాగు చేస్తూ ఆదాయం వచ్చే పంటలను సాగు చెయ్యాలని సాగునీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుతూ, భావితరాలకు నీటి వనరులను అందించాలన్నారు.

**సేంద్రియ సాగు పచ్చి రొట్టె**

వచ్చే వానకాలం సీజన్ ప్రారంభానికి ముందే రైతులు తమ పొలాల్లో పచ్చి రొట్టె ఎరువులను సాగు చేసి, పూత దశలో భూమిలో కలియ దున్నాలని శాస్త్రవే త్తలు సూచించారు. సేంద్రియ పద్ధతులను పాటించడం ద్వారా ఆరోగ్యకరమైన ఆహా రాన్ని అందించవచ్చని తెలిపారు. ఈ అవగాహన సదస్సులో మునిసిపల్ చైర్మన్ సారంగపాణి, వైస్ చైర్మన్ శిభారాణి, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటయ్య, అయినవోలు మల్లన్న దేవస్థానం చైర్మన్ కె. ప్రభాకర్, వీరితో పాటు వ్యవసాయ విస్తరణ అధికారులు , వివిధ వార్డుల కౌన్సిలర్లు, అభ్యుదయ రైతులు , వ్యవసాయ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## వరంగల్ వార్త

# చిన్నారిని ఆశీర్వదించిన బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పులి దేవేందర్

పర్వతగిరి ప్రభాతవార్త:



వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం,చౌటపల్లి గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు చెన్నమల్ల కవిత రాజేందర్ ల కూతురు శ్రీవిద్య సారి ఫంక్షన్ హనుమకొండ భీమారం లోని ఓ ప్రవైట్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ తో లతో ఫండేషన్ సభ్యులు హాజరై శ్రీ విద్య కు వారి కుటుంబ చిత్ర పటాన్ని బహుకరించి ఆశీర్వదించారు. అనంతరం పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ అంటే ఒక సంఘం కాదు ఇది ఒక కుటుంబం అని, కష్టసుఖాలను పంచుకునే వేదిక అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు వెల్దండి మధు, పంతంగి భాస్కర్, రామకృష్ణ,రవీందర్, కిరణ్,దండు రాజేందర్, చింతల విజేందర్, నరేందర్ లతో పాటు మిత్రులు బంధువులు పాల్గొన్నారు.

# సెంట్రల్ జైలు పరిపాలన భవనం ప్రారంభం

**వరంగల్ లో పర్యటించిన జైల్ డిజి సౌమ్య మిశ్రా**

**పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు**

వరంగల్ సిటి ఏప్రిల్27 ప్రభాతవార్త

ఖిలా వరంగల్ మండలం మామునూరు లోని సెంట్రల్ జైలు లో పరిపాలన విభాగానికి సంబంధించిన బిల్డింగ్ ను తెలంగాణ జైలు శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా ఐపిఎస్ చేతుల మీదుగా ప్రారంభించారు.అనంతరండిజి సౌమ్య మిశ్రా వరంగల్ జిల్లాలో పర్యటించి పలు ప్రారంభోత్సవాలు నిర్వహించడంతో పాటు జైల్లో సమగ్ర తనిఖీలు నిర్వహించారు.జైలు పరిపాలనలో సంస్కరణలు,ఖైదీల పునరావాసం,సంక్షేమంపై శాఖ కట్టుబాటును తెలుసుకున్నారు.మొదటగా నర్సంపేట మండలం ఖానాపూర్ లో 32వ"మై నేషన్" ఫిల్లింగ్ స్టేషన్ ను ఆమె ప్రారంభించారు.విడుదలైన ఖైదీలకు ఉపాధి అవకాశాలు కల్పించి, సమాజంలో తిరిగి స్థిరపడేలా చేయడమే ఈ కార్యక్రమం లక్ష ్యమని ఆమె పేర్కొన్నారు.నర్సంపేట మహిళా ప్రత్యేక జైలును సందర్శించి సమగ్రంగా తనిఖీ చేశారు. జైలు భద్రతా ఏర్పాట్లు,ఖైదీల సంక్షేమం,ఆహార నాణ్యత,వైద్య సేవలు,పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. మహిళా ఖైదీలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలు, ఆరోగ్యం,సంక్షేమంపై ఆరా తీశారు.అనంతరం మామునూరు పరిపాలన భవనం ద్వారా జైలు పరిపాలన మరింత సమర్థవంతంగా నిర్వహించబడుతుందని తెలిపారు. జైలు నిర్వహణ, భద్రత, ఆధునీకరణ,సంక్షేమ చర్యలపై అధికారులు దృష్టి సారించాలని సూచించారు. ఎం. సంపత్, డీఐజీ (వరంగల్ రేంజ్), ఎస్. అంకిత్ కుమార్ ఐపీఎస్,డీసీపీ వరంగల్,టి. కళాసాగర్, సూపరింటెండెంట్,సెంట్రల్ జైలు వరంగల్ (మామ్నూర్), పి. వెంకటేశ్వర స్వామి, డీఎస్జేఓ వరంగల్, వై. శరత్,డివిజనల్ రిటైల్ సేల్స్ హెడ్, వరంగల్ తదితర అధికారులు మరియు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



# అణచివేత నుంచి స్వాతంత్రం కల్పించిన ఏకైక పార్టీ బీఆర్ఎస్

ఎర్రబెల్లి దయాకర్‌రావు

**దేవరుప్పుల, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :**

ఆనాటి సమైక్య పాలకుల అణచివేత నుండి స్వతంత్రం కల్పించిన ఏకైకపార్టీ బిఆర్ఎస్ అని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని దేవరుప్పుల బీఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో ముఖ్యఅతిథిగా హాజరై పార్టీజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ నేటితో 25 సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. బీఆర్ఎస్‌పార్టీ అంటే తెలంగాణ బానిస సంకెళ్లను తెంపి మనకు స్వేచ్ఛా స్వాతంత్రాన్ని సాధించిన పార్టీ అన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు, తెలంగాణ ఉద్యమకారులకు, బీఆర్ఎస్ అభిమానులు అందరికీ హృదయపూర్వక బీఆర్ఎస్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. అధికారంలోఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా, ఎప్పుడూ ప్రజల పక్షమేఅన్నారు. కాంగ్రెస్‌పార్టీ



ఫోర్‌ట్వంటీ హామీల అమలు కోసం ప్రశ్నిస్తూనే ఉన్నామని, మహిళలకు 2,500 ఇస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు దాని ఊసే ఎత్తలేదన్నారు. నాలుగువేలు పెన్షన్ అసలే లేదని, కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసంచేసిందన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయని, రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడి ఆదాయం మందగించిందన్నారు. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వంలో ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేల మధ్య సఖ్యతలేదన్నారు. ఎవరు అవునన్నా కాదన్నా మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని జోస్యం చెప్పారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లానాయకులు పల్లాసుందర్ రామిరెడ్డి, బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్, వీరారెడ్డి దామోదర్‌రెడ్డి, పార్టీమండల అధ్యక్షులు తీగలదయాకర్, ప్రధాన కార్యదర్శి చింతరవి, మండల నాయకులు ఏలసుందర్, గుగులోతు రామ్‌సింగ్, కూతాటి నరసింహులు, కారుపోతుల బిక్షపతి, సుడిగెల హనుమంతు, తాటిపెల్లి మహేష్, కారుపోతుల యాదగిరి, నవీన్ నాయక్, శ్రీనివాస్‌రెడ్డి, ఉప్పల్‌రెడ్డి, బస్వ వెంకన్న, శీల తిరుమలేష్, బిల్లా యాదవరెడ్డి, గేమానాయక్, తోటకూరి కిష్టయ్య, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**– చిన్నమడూరులో..:**

దేవరుప్పుల మండలంలోని చిన్నమడూరు గ్రామంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జనగాం సంతోష్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మైదం జోగేశ్వర్ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డుసభ్యులు, పార్టీ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో బాండ్‌పేపర్‌ల కొరత..!

**జనగామ, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :**

జనగామ జిల్లావ్యాప్తంగా రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో స్టాంప్ (బాండ్) పేపర్‌ల కొరత తీవ్రంగా తలెత్తింది. భూములు, ఇళ్ల కొనుగోలు-అమ్మకాల కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి వచ్చిన ప్రజలు స్టాంప్ పేపర్‌లు లభించక ఇబ్బందులు పడుతున్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో కీలకమైన ఈ పత్రాలు అందుబాటులో లేకపోవడంతో పనులు నిలిచిపోతున్నాయి. జిల్లాలోని పలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద స్టాంప్‌పేపర్‌లు దొరకకపోవడంతో రోజువారీగా వచ్చే ప్రజలు నిరాశతో వెనుదిరుగుతున్నారు. కొన్నిచోట్ల గంటల తరబడి వేచిచూసిన తర్వాత కూడా పేపర్‌లు దొరకకపోవడం వల్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కొద్ది ప్రాంతాల్లో మాత్రమే బాండ్‌పేపర్‌ల స్టాక్ అందుబాటులో ఉండటంతో అక్కడ అధికచార్జీలు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అవసరాన్ని ఆసరాగా చేసుకుని కొంతమంది దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇకపోతే, కొన్ని కార్యాలయాల్లో కేవలం రూ.100విలువ గల స్టాంప్ పేపర్‌లు మాత్రమే సుమారు 50వరకు స్టాక్ ఉన్నట్లు సమాచారం. దీంతో అవసరానికి సరిపడా పేపర్‌లు లేక ప్రజలు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయంపై రిజిస్ట్రేషన్ కార్యాలయ సిబ్బంది మాట్లాడుతూ బాండ్ పేపర్‌ల కొరత జిల్లాస్థాయిలో మాత్రమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఉందని తెలిపారు. సరఫరా లోపాలవల్ల తాత్కాలికంగా ఈ సమస్య ఏర్పడిందని, త్వరలోనే పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. ఇక ప్రజలు మాత్రం తక్షణమే స్టాంప్‌పేపర్‌ల సరఫరా పెంచాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అధిక ధరలకు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, వెంటనే స్టాంప్‌పేపర్‌ల విడుదల జరగాలని డిమాండ్ చేస్తున్నారు. మొత్తానికి, స్టాంప్‌పేపర్‌ల కొరతతో జిల్లాలో రిజిస్ట్రేషన్ కార్యకలాపాలు మందగించగా, పరిమిత స్టాక్ పరిస్థితిని మరింత తీవ్రంచేస్తోంది. అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

# బాలల భద్రత - మాదక ద్రవ్యాల వినియోగంపై అవగాహన

**చిల్పూర్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :**

చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామంలో సోమవారం ఎస్ఐ సిరిపురం నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో బాలల భద్రత- మాదకద్రవ్యాల వినియోగంపై విద్యార్థులు, యువతకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎస్ఐ నవీన్‌కుమార్ మాట్లాడుతూ ఈనెల 27నుండి మే 2వరకు మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రచారాలు, గ్రామీణ భద్రతపై దృష్టి సారించే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలోని నషాముక్త్ తెలంగాణ(మాదకద్రవ్య రహిత తెలంగాణ) అంశానికి సంపూర్ణంగా సహకరించాలని కోరారు.



మాదకద్రవ్యాల నిర్మూలన వంటి అంశాలను క్షేత్రస్థాయికి తీసుకువెళ్లడానికి ఇటువంటి కార్యక్రమాలు చాలా దోహదపడుతాయన్నారు. బాలల భద్రత మాదకద్రవ్య నిరోధం, విద్యార్థులకు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించేందుకు సరైన అవగాహన అవసరం అన్నారు. మాదకద్రవ్యాల వ్యసనంవల్ల కలిగే ప్రమాదాలు, దాని చట్టపరమైన పరిణామాల గురించి సమాజానికి అవగాహన కల్పించారు.

– సామాజిక భాగస్వామ్యం..:

మాదకద్రవ్యాల దుర్వినియోగం లేదా అక్రమ రవాణాను గుర్తించి, నివేదించడంలో గ్రామ పెద్దలు, తల్లిదండ్రులను భాగస్వాములు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

అవగాహన కార్యక్రమంలో ఎస్ఐ సిరిపురం నవీన్‌కుమార్ తోపాటు పెట్రో కానిస్టేబుల్ వీరన్న, శ్రీనాథ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలని కలెక్టర్‌కు వినతి

**జనగామ టౌన్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :**

జనగామ జిల్లా భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు రావుల తిరుమల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఫీజు రియంబర్స్‌మెంట్ నిధులను విడుదల చేసేందుకు గాను సోమవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందచేశారు. విద్యార్థుల ఫీజు రియంబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయకపోవడం వల్ల పై తరగతులకు వెళ్లడానికి, అదేవిధంగా ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో ఉద్యోగానికి దరఖాస్తు చేసుకున్న వారికి ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం వల్ల ఉద్యోగ అవకాశాలను కోల్పోవడం జరుగుతుందన్నారు.



ప్రస్తుతం ఉన్న సీఎం రేవంత్ రెడ్డి గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసి ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు వెంటనే చెల్లిస్తామని హామీ ఇచ్చి ఇప్పటికి రెండున్నర సంవత్సరాలు దాటిన ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు చెల్లించకపోవడం వల్ల విద్యార్థులు మానసిక క్షోభకు గురై సరైన విద్యను పొందలేకపోతున్నారన్నారు. 13లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలోపెట్టుకొని వెంటనే ఫీజు రీయింబర్స్మెంట్ నిధులను విడుదలచేసి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయవలసిందిగా బీఆర్ఎస్‌వీ పక్షాన డిమాండ్ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు కందుకూరి ప్రభాకర్, ఉల్లెంగుల సందీప్, ఇరుగు యాకన్న, పోశాల పవన్‌గౌడ్, దండు ఉపేందర్, నోముల శ్రవణ్, గద్ద సాయి, అభిలాష్ గౌడ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జనగామ వార్త



# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

**జనగామ టౌన్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :**



ప్రజాప్రభుత్వం ఆధ్వర్యంలో ఆర్‌టీసీ కార్మికుల చిరకాల కోరిక నెరవేరుతుందని ఆర్‌టీసీ బీసీ ఉద్యోగుల గౌరవ అధ్యక్షులు, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఆర్‌టీసీ కార్మికుల చిరకాల కోరిక మేరకు ప్రజాప్రభుత్వం ఆధ్వర్యంలో ఆర్‌టీసీ ఉద్యోగులను, కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేసినందుకు జనగామ ఆర్‌టీసీ బీసీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేవారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్‌టీసీ బీసీ ఉద్యోగుల గౌరవ అధ్యక్షులు, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ హాజరై మాట్లాడారు. ఆర్టీసీ ఉద్యోగులు ఎన్నో దశాబ్దాల పాటు పోరాటాలు చేసినా కూడా గత ప్రభుత్వాలు విలీనం చేయలేదని, ప్రజా ప్రభుత్వంలో ఆర్టీసీ కార్మికులను, ఉద్యోగులను, ప్రభుత్వంలో విలీనం చేస్తూ వారికి ప్రభుత్వం తరఫున అన్ని బెనిఫిట్స్ కల్పించడం ఒక గొప్పనిర్ణయం అన్నారు. కార్యక్రమంలో ఆర్‌టీసీ డిపో సూపరింటెండెంట్ యాదమని, జనగామ ఆర్టీసీ డిపో బీసీ సంక్షేమ సంఘం ఉద్యోగ నాయకులు, జీఆర్ లింగం, దుర్గయ్య, అంజయ్య, కిషన్, నరేందర్, శ్రీకాంత్, ఎల్ఎల్ పతి, రాజు, సతీష్, రమేష్ శీను, రఘు, వీరస్వామి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జనగామలో డీజిల్ కొరత..

**జనగామ, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :**



జనగామ జిల్లాలో పెట్రోల్ బంకుల్లో డీజిల్ అందుబాటులో లేకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ట్రాక్టర్లు, లారీలు, వ్యవసాయ యంత్రాలు నడిపే రైతులు, డ్రైవర్లు తీవ్రంగా ప్రభావితమవుతున్నారు. డీజిల్ కోసం బంకులకు వచ్చిన వాహనదారులు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోంది. కొంతమంది ఇతర ప్రాంతాలకు వెళ్లి డీజిల్ తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో సమయం, ఖర్చు రెండూ పెరుగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక పెట్రోల్ సరఫరాపై కూడా పరిమితులు విధించడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ద్విచక్ర వాహనాలకు కేవలం రూ.200 వరకు మాత్రమే పెట్రోల్ అందిస్తుండగా, కార్లు వంటి నాలుగు చక్రాల వాహనాలకు గరిష్టంగా రూ.1000 వరకు మాత్రమే ఇస్తున్నారని వాహనదారులు తెలిపారు. బంకులకు ఆయిల్ కంపెనీలు క్రెడిట్ సౌకర్యం ఇవ్వకపోవడం ప్రధాన కారణంగా ఈ కొరత ఏర్పడినట్లు తెలుస్తోంది. దీనివల్ల బంక్ యజమానులు సరఫరా నిలిపివేయడం లేదా పరిమితంగా ఇంధనం ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడిందని సమాచారం. డీజిల్ సరఫరా సమస్యను వెంటనే పరిష్కరించి, అన్ని పెట్రోల్ బంకుల్లో డీజిల్, పెట్రోల్ సాధారణంగా అందుబాటులో ఉంచాలని వాహనదారులు అధికారులను కోరుతున్నారు.

# ప్రజావాణీ అర్జీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**



ప్రజావాణిలో వివిధ సమస్యలతో ప్రజలనుంచి వచ్చిన అర్జీలను పరిష్కరించేందుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అ ది. కా ం ు ల న ు ఆదేశించారు. సోమవారం ప్రజావాణిలో అదనపు కలెక్టర్ బెన్షాలోంతో కలిసి ఫిర్యాదులను స్వీకరించారు. 247 ఆర్జీలను కలెక్టర్ స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందించి, ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ ప్రజావాణిలో ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, డిఆర్‌డిఓ నూరుద్దీన్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ు పాల్గొన్నారు.

# రైతులకు ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలి



**-కలెక్టర్ సాక్షిగా రైతులను బెదిరించిన ఎమ్మెల్యే**
**-గన్నీ సంచులు లేవు అని ప్రభుత్వం చేతులెత్తేస్తే రైతులకు దిక్కెవరు**
**-రైతులకు గన్నీ సంచులను అందుబాటులో ఉంచాలి**
**-మాజీ ఎమ్మెల్యే పెద్ది**

నెక్కొండ, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

రైతులకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి క్షమాపణ చెప్పాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి డిమాండ్ చేశారు. నెక్కొండ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఉద్రిక్త పరిస్థితులకు వేదికైంది. రైతుల సమస్యలు పరిష్కరించాల్సిన సమయంలో ఎమ్మెల్యే మాధవ రెడ్డి భారీగా పోలీస్ బలగాలను మోహరించడం వివాదాస్పదంగా మారింది. కొనుగోలు కేంద్రాల పెంపుపై దృష్టి పెట్టాల్సింది పోయి, పోలీస్ పహారాతో మార్కెట్‌ను సందర్శించడం రైతుల్లో భయాందోళనలకు దారి తీసిందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రైతులను బెదిరించే విధంగా వ్యవహరించిన ఎమ్మెల్యే తక్షణమే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కలెక్టర్ సాక్షిగా రైతులను భయపెట్టడం సరికాదు అని విమర్శించారు. సోమవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్‌తో కలిసి మార్కెట్‌ను సందర్శించిన ఎమ్మెల్యే, అక్కడి మక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. అయితే, వాస్తవ పరిస్థితులు మాత్రం రైతులను తీవ్రంగా ఆందోళనకు గురి చేస్తున్నాయి. మండలానికి ఒక్క కొనుగోలు కేంద్రం మాత్రమే ఉండటంతో రైతులు 40 డిగ్రీల ఎండలో గంటల తరబడి నిలబడి తమ పంట అమ్మకానికి పడిగాపులు కాస్తున్నారు. మండలంలో 14000 ఎకరాల పైగా ఎకరాల్లో మక్కజొన్న సాగు చేసిన రైతులు సరిపడా కేంద్రాలు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వ కాలంలో ముందస్తు ప్రణాళికలతో 5 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నామని స్థానికులు గుర్తుచేస్తున్నారు. కానీ ప్రస్తుతం కేంద్రాల కొరతతో రైతులు గుట్టల పక్కనే మక్కజొన్న బస్తాలను దించాల్సిన దుస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో గన్ని సంచుల కొరత కూడా తీవ్ర సమస్యగా మారింది. ప్రభుత్వానికే గన్ని సంచులు దొరకనప్పుడు రైతులకు ఎలా దొరుకుతాయి అంటూ రైతులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వమే చేతులెత్తేస్తే రైతులకు దిక్కెవరు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక రాబోయే రోజుల్లో వర్షాలు పడే అవకాశముందని ప్రభుత్వం హెచ్చరిస్తున్న వేళ, పంట నష్టపోతుందనే భయం రైతులను వెంటాడుతోంది. అయినప్పటికీ సమస్యల పరిష్కారంపై స్పష్టమైన చర్యలు కనిపించకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. రైతుల సమస్యలపై స్పందించాల్సిన అధికార యంత్రాంగం, పోలీస్ బలగాల ప్రదర్శనకే పరిమితమైందా అన్న ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. మార్కెట్‌ను సందర్శించిన కలెక్టర్, ఎమ్మెల్యే రైతుల కన్నీరు చూడలేదా అని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంకెంతకాలం మార్కెట్ చుట్టూ తిరగాలి అని ప్రశ్నించారు. రైతులు తిరగబడితే అధికారులు ప్రజల్లో తిరగలేరని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి, రెండు రోజుల్లో అదనపు మక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, పంటను గోదాంలకు తరలించేలా చర్యలు తీసుకోకపోతే రైతులకు భారీ నష్టం తప్పదని తెలిపారు. వర్షాలు పడి పంట నష్టం జరిగితే దీనికి రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నర్సంపేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నర్సంపేట పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం బిఆర్ఎస్ పార్టీ 26 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నర్సంపేట పట్టణ అమరవీల స్తూపం వద్ద బిఆర్ఎస్ పార్టీ నర్సంపేట పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి వేణుముద్దల శ్రీధర్ రెడ్డి గులాబీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నర్సంపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ తక్కలపెల్లి రవీందర్ రావు మాట్లాడుతూనాలుగు కోట్ల గొంతులను ఏకం చేసి విప్లవ శంఖం మోగించిన ధిక్కార వేదిక,సమైక్య సంకెళ్లను తెంచి స్వరాష్ట్ర కాంక్షను సాకారం చేసిన యుద్ధ గీతిక,పదేళ్ల పాలనతో ఉద్యమ తెలంగాణను ఉజ్వల తెలంగాణగా తీర్చిదిద్దిన అభివృద్ధి పతాక,తెలంగాణ జాతి ఆత్మగౌరవ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన గులాబీ దీపిక,ప్రజల విశ్వాసానికి ప్రతీక, ప్రజా ఉద్యమ పతాక భారత రాష్ట్ర సమితి 26 వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, రూరల్ మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ బాధ్యులు, బిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు, కౌన్సిలర్స్, మాజీ



కౌన్సిలర్స్, వార్డు అధ్యక్షులు, మహిళ విభాగం అధ్యక్షురాలు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు, యువజన విభాగం బాధ్యులు పాల్గొన్నారు.

చెన్నారావుపేటలో....

మండల కేంద్రం చెన్నారావుపేటలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్స వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకను పురస్కరించుకొని స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు బాల్నె వెంకన్న జెండావిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి, మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ తదితరులు పాల్గొన్నారు.

దుగ్గొండిలో...

గ్రామ గ్రామాన బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసే విధంగా ప్రతి కార్యకర్త నిరంతరం పాటుపడాలని నర్సంపేట మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ పొన్నం మొగిళి మాజీ ఎంపిపి కట్ల కోమల భద్రయ్య అన్నారు. మండల కేంద్రంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్‌రావు, నాయకులు నీలం పైడయ్య, శ్రీనివాస్‌రెడ్డి, కూస రాజు, శంకర్, గుండెకారి రవికుమార్, రమేష్, అక్బర్‌పాషా, యాదగిరి సుధాకర్, సాంబరాజు బిక్షపతి, ముదురకోల కృష్ణ, కుమార్, గొర్కటి రాజ్‌కుమార్, పవన్, నాచినపల్లిలో సర్పంచ్ పెండ్యాల రాజు, నాయకులు నగరబోయిన కట్టయ్య, నర్ర రమణారెడ్డి, గుడిపెల్లి జనార్ధన్‌రెడ్డి పెండ్యాల మమత, గోవిందు రవీందర్, జంగ రాజిరెడ్డి, నల్ల శ్యామ్‌సుందర్‌రెడ్డి, మామిదాల వేణు, పోనకల్ గ్రామంలో స్థానిక సర్పంచ్ బొమ్మగాని వెంకటేశ్వర్లు, బండి జగన్నాథం, సుమన్, ఊరటి రవి, వల్లె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురంలో....

మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో

ఖానాపురం సర్పంచ్ దాసరి రమేష్, గ్రామ పార్టీ అద్యక్షులు మచ్చిక అశోక్, బిఆర్ఎస్ నాయకులు వేజెల్ల కిషన్‌రావు, పరుచూరి నరేందర్, బొప్పిడి పూర్ణ, ఉపసర్పంచ్ ఉప్పు రాజు, మాజీ ఎంపిటిసి బోడ పూలు, వార్డు సభ్యులు హజార్, గంగపురం రాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నెక్కొండ,ఏప్రిల్ 27,ప్రభాతవార్త

నెక్కొండలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.సోమవారం బీఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నెక్కొండ పట్టణ కేంద్రంలో పార్టీ జెండాను ఎగురవేసి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ ట్రిబ్యునల్ మెంబర్ గటిక అజయ్ కుమార్, సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివకుమార్,మాజీ ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్, మాజీ జడ్పీటీసీ సరోజ హరికిషన్ నాయక్, మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ నబి,మాజీ వైస్ ఎంపీపీలు ధోనికేనా సారంగపాణి,కర్పూరపు శ్రీనివాస్, కట్కూరి నరేందర్ రెడ్డి,వాగ్య నాయక్,వడ్డే సురేష్,మాదాసు రవి,దాసరి శ్రీనివాస్,మాజీ ఉపసర్పంచ్ దేవానబోయిన విరభద్రం,కారింగుల సురేష్ గౌడ్, గడ్డం సురేష్,చార్ల సుధీర్ రెడ్డి,మాతంగిరాజు,చంద్రమోళి,కందిక శ్రీనివాస్,



సూర్య రావు,దామోదర్,ఈదునూరి దిలీప్,కోటి రెడ్డి, ఓం కార్,సిరిపోతుల సురేష్,పట్టణ యూత్ అధ్యక్షులు బొద్దుపల్లి రాజు,రవీందర్, చెవ్వ రాజ్ కుమార్, నరేందర్, నరేష్, ఇతర మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.




## దళిత రత్న అవార్డును అందుకున్న సాంబయ్య

నర్సంపేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణానికి చెందిన సీనియర్ దళిత బహుజన ఉద్యమ నాయకులైన జన్ను సాంబయ్య దళితరత్న అవార్డును అందుకున్నారు. గత 30 సంవత్సరాలుగా దళిత బహుజన ప్రజలకు అందిస్తున్న సేవలను గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి ఉత్సవాల సందర్భంగా ప్రకటించిన అవార్డును మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ జన్ను కనకరాజు ఇటుక రాజు జన్ను సాంబయ్యకి దళిత రత్న అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా జన్ను సాంబయ్య మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా నా రాజకీయ ఎదుగుదలకు సపోర్ట్ చేస్తూ నాకు అన్ని విరాల సహాయ సహకారాలు అందిస్తూ నన్ను ఆదరిస్తున్న పత్రిక విలేకరులకు ఉద్యోగులకు మేధావులకు ప్రజాస్వామిక వాదులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. నాకు దళిత రత్న అవార్డు రావడంపై సంతోషం వ్యక్తం చేశారు. తెలుపుతూ రాబోయే రోజుల్లో భారత రాజ్యాంగ పరిరక్షణ బహుజన రాజ్యాధికారం లక్ష్యంగా పనిచేస్తూ రాజ్యాంగ ఫలాలు ప్రతి ఒక్కరికి అందిస్తూ బహుజన మహనీయుల ఆశయ సాధన కొరకు పనిచేయడమే అంతిమ లక్ష్యమన్నారు.

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నియంత్రించాలి

నర్సంపేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త



సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నియంత్రించాలని కోరుతూ ఏఎస్ఆర్ సేవా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు, కన్స్యూమర్ ఫోరం జిల్లా కన్వీనర్ ఎర్రబోయిన రాజశేఖర్ అడీషనల్ కలెక్టర్ వైవి.గణేష్‌కు సోమవారం వినతిపత్రం అందించారు. ఫంక్షన్ హాల్స్‌లో సిరామిక్ ప్లేట్స్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, అలాగే హోటల్స్, టిఫిన్ సెంటర్స్ లలో వేడివేడిసాంబార్ కవర్లు,ప్యాకింగ్ కవర్లు వాడకుండా తగు చర్యలు తీసుకొని జీర్ణ సంబంధితవ్యాధులు,క్యాన్సర్ వ్యాధి బారిన పడకుండా ప్రజా ఆరోగ్యాన్ని రక్షించాలని కోరారు. అడిషనల్ కలెక్టర్ స్పందించి, తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## జన గణనలో ప్రజలందరు భాగస్వాములు కావాలి

**-మున్సిపల్ చైర్మన్ పెండెం లక్ష్మీరామానంద్**

నర్సంపేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త




దేశవ్యాప్తంగా కొనసాగుతున్న జనగణన 2027 డిజిటల్ సర్వే ప్రక్రియలో భాగంగా నర్సంపేట పట్టణ ప్రజలందరూ స్వీయ గణన ( సెల్ఫ్ ఏంయుమరేషన్ ) చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరుగుతున్న ఈ స్వీయ గణన డిజిటల్ సర్వే అవకాశాన్ని ప్రతి కుటుంబం వినియోగించుకోవాలని అన్నారు. ప్రజలు తమ మొబైల్ లేదా కంప్యూటర్ ద్వారా ఆన్‌లైన్‌లో తమ వివరాలను స్వచ్ఛందంగా నమోదు చేసుకోవాలని కోరారు. స్వీయ గణన ప్రక్రియ ఏప్రిల్ 26 నుండి మే 10,2026 వరకు కొనసాగుతుందని అన్నారు. జనగణనలో పాల్గొంటే సంక్షేమ పథకాలు నిలిచిపోతాయనే అపోహలు పెట్టుకోవద్దని,వాస్తవానికి అర్హులైన వారికి పథకాలు మరింత సమర్థవంతంగా చేరడానికి ఇది ఉపయోగపడుతుందని తెలిపారు. దేశ భవిష్యత్తు ,ప్రణాళికలు, సంక్షేమ పథకాల రూపకల్పనకు జనాభా లెక్కలు అత్యంత కీలకమని, జనాభా లెక్కల ప్రక్రియలో పాల్గొనడం ప్రతి పౌరుడి బాధ్యతని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్, డీవైఎస్‌వో అడిషనల్ చార్జ్ ఆఫీసర్ విజేందర్,వార్డు ఆఫీసర్ సుష్మ,జనగణన సర్వే అధికారులు,మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాటారంలో గులాబీ పండుగ...!

**-ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు**

**-జండాను ఆవిష్కరించిన మండల అధ్యక్షుడు జోడు శ్రీనివాస్**

**-తెలంగాణ అస్థిత్వానికి ప్రతీక బీఆర్ఎస్**

**-కాటారంలో జోరుగా పార్టీ శ్రేణుల నినాదాలు**

కాటారం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

తెలంగాణ గడ్డపై అలుపెరగని పోరాటంతో ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి, అభివృద్ధి పథంలో నడిపిస్తున్న భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కాటారం మండల కేంద్రంలో సోమవారం అత్యంత వైభవంగా జరిగాయి. మంథని మాజీ శాసనసభ సభ్యులు, బీఆర్ఎస్ నేత పుట్ట మధు ఆదేశాల మేరకు, మండల పార్టీ అధ్యక్షుడు జోడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాటారం ముఖ్య కూడలిలో జోడు శ్రీనివాస్ పార్టీ జెండాను ఆవిష్కరించి, కేసీఆర్ నాయకత్వానికి మద్దతుగా నినాదాలు చేశారు.



జండాను ఆవిష్కరిస్తున్న జోడు శ్రీనివాస్

**-తెలంగాణ అంటే తెగింపు..త్యాగం...!**

ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ స్మృతులను నెమరువేసుకున్నారు. 'తెలంగాణ అంటే తెగింపు, తెగువ, త్యాగం.. ఈ మూడు కలిస్తేనే బంగారు తెలంగాణ' అని కొనియాడారు. 60 ఏళ్ల పోరాటం, లక్షల మంది త్యాగం, కోట్ల మంది కల జూన్ 2, 2014న సాకారమైందని, ఆ స్వప్న సాకారంలో బీఆర్ఎస్ పాత్ర చిరస్మరణీయమని గుర్తు చేశారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో మొదలైన ప్రస్థానం నేడు సగర్వంగా సాగుతోందని హర్షం వ్యక్తం చేశారు.

**-అమరులకు నిజమైన నివాళి అభివృద్ధిలో భాగస్వామ్యమే..**

ప్రొఫెసర్ జయశంకర్ ఆలోచనలు, కాళోజీ కలం సాక్షిగా కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ వైభవం ప్రపంచానికి చాటామని నేతలు పేర్కొన్నారు. గోదావరి గలగలలు, కాకతీయుల వైభవం, బతుకమ్మ పూల సౌరభమే మన అస్థిత్వమని వారు అభివర్ణించారు. 'ప్రతి ఉదయం తెలంగాణ అభివృద్ధి కోసం ఒక అడుగు వేద్దాం.. అదే అమరవీరులకు మనం ఇచ్చే నిజమైన నివాళి' అని ఈ సందర్భంగా నేతలు పిలుపునిచ్చారు.

**-పెద్ద ఎత్తున పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు...**

ఈ వేడుకల్లో కాటారం డివిజన్ బీఆర్ఎస్ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పంతకాని సడవలి, ప్రతాపగిరి సర్పంచ్ పూర వెంకటేశ్వరరావు, కొండగొర్ల వెంకటస్వామి, గాలి సడవలి, జాడి శ్రీశైలం, ఉప్పు సంతోష్, మానేం రాజబాబు, ఎండి మున్వర్, చీర్ల తిరుపతి రెడ్డి, ఉరగొండ లింగయ్య, చీమల వంశీ, కొండపర్తి రవి, సకినాల ప్రశాంత్, బాసాని రవి, ఉప సర్పంచ్ దానం సమ్మయ్య, వంగల రాజేంద్ర చారి, ఆయిలి రాజబాబు, బొడ్డు రాజాబాబు, చల్ల శేఖర్, దుర్గారావు, కాటారపు రాజమౌళి, రత్న రమేష్, చందా శ్రీనివాస్, రాజయ్య, లక్ష్మయ్య, అనుమాల రమేష్, పైడాకుల మహేందర్, జమీర్ ఖాన్, ఇప్పలపల్లి దేవేందర్, గంట సమ్మయ్య, శ్రీరాముల రజనీకాంత్, రామిల్ల అంజి, పెనుగొండ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# స్వచ్ఛందంగా పురుగు మందుల దుకాణాలు బంద్

చిట్యాల, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :



లింకు ప్రోడక్ట్ లేకుండా ఎరువులను ఉత్పత్తి దారులు సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం చిట్యాల మండల వ్యాప్తంగా పురుగుమందుల దుకాణం దారులు స్వచ్ఛందంగా సోమవారం బంద్ పాటించారు. ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ , సీడ్స్ అసోసియేషన్ ఇచ్చిన పిలుపుమేరకు మండల కేంద్రంలో బంద్ పాటించడం జరిగిందని షాపులో యజమానులు చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎరువుల ఉత్పత్తి దారులు పలు రకాల ప్రొడక్ట్స్ ను లింకుపెట్టి డీలర్లకు సరఫరా చేస్తుండడంతో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. ప్రొడక్ట్స్ లింకు లేకుండా ఎరువులను డీలర్లకు సరఫరా చేయాలని వారి ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలువురు పురుగుమందుల దుకాణదారులు పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు

మొగుళ్లపల్లి, ప్రభాతవార్త ఏప్రిల్27:



మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో బిఆర్ఎస్ 26వ ఆవిర్భావ వేడుకలను బిఆర్ఎస్ నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం పార్టీ జెండాలను ఆవిష్కరించి, స్వీట్లు పంపిణీ చేసారు. అయా గ్రామాల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# జస్టిస్ ఈ.వి. వేణుగోపాల్‌ను కలిసిన నూతన బార్ అసోసియేషన్ కార్యవర్గం

**-న్యాయమూర్తుల ఖాళీలను భర్తీ చేయాలని వినతి**

**-కోర్టు భవన నిర్మాణాన్ని వేగవంతం చేయాలని మెమొరాండం సమర్పణ**

భూపాలపల్లి టౌన్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

హైదరాబాద్‌లోని అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ ఈ.వి. వేణుగోపాల్‌ని నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కోర్టుల్లో ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలపై జడ్జికి లిఖితపూర్వక మెమొరాండం సమర్పించారు. ముఖ్యంగా కోర్టులలో సుదీర్ఘకాలంగా ఖాళీగా ఉన్న న్యాయమూర్తుల పోస్టులను, అలాగే కోర్టు సిబ్బంది నియామకాలను వెంటనే చేపట్టి భర్తీ ప్రక్రియను వేగవంతం చేయాలని వారు కోరారు. తద్వారా కేసుల విచారణ త్వరగా జరిగి కక్షిదారులకు సత్వర న్యాయం అందుతుందని వారు ఈ సందర్భంగా వివరించారు. అలాగే, నిర్మాణ దశలో ఉన్న శాశ్వత కోర్టు భవన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. కోర్టు ఆవరణలో న్యాయవాదులు, కక్షిదారులు ఎదుర్కొంటున్న ఇతర మౌలిక వసతుల సమస్యలను కూడా జడ్జి దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై జస్టిస్ వేణుగోపాల్ సానుకూలంగా స్పందిస్తూ, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కూనూరు సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఆకుల రాములు, ఉపాధ్యక్షులు గంగరబోయిన రాజేందర్, కోశాధికారి ఇందారపు శివ కుమార్ పాల్గొనగా వారితో పాటు స్పోర్ట్స్ సెక్రటరీ సైండ్ల నాగరాజు, లైబ్రరీ సెక్రటరీ అకినపల్లి రవి కుమార్, లేడీ జాయింట్ సెక్రటరీ కంప అక్షయ, ఎక్స్ ఆఫీసియో మెంబెర్ బల్ల మహేందర్, ఈసీ సభ్యులు రాయం రమేష్, భూక్య రమేష్ నాయక్ పాల్గొన్నారు.



జడ్జికి వినతినందిస్తున్న బార్ అసోసియేషన్ నాయకులు

# ఘనంగా గోమాత గౌరవ దినోత్సవం

**-ఆర్ఎస్ఎస్ నుంచి తహశీల్దార్ వరకు మెమోరండం సమర్పణ**

మహాముత్తారం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త



తహశీల్దార్ శ్రీనివాస్‌కు వినతినందిస్తున్న దృశ్యం

భారతదేశ వ్యాప్తంగా గోమాత గౌరవ దినోత్సవం సందర్భంగా గోవధ పూర్తి నిర్మూలన, గోమాతకు రాజ్యమాత హోదా కోరుతూ ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు మహాముత్తారం మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ దండు శ్రీనివాస్‌కు సోమవారం మెమోరండం సమర్పించారు. ఈ కార్యక్రమం దేశవ్యాప్త అభియాన్ భాగంగా జరిగింది. మండల ప్రముఖ్ మారగోని రాజేష్, ఉపమండల ప్రముఖ్ ఏళేశ్వరం గోపి, స్వయంసేవకులు పాగే రాజయ్య, వేముల వెంకటేష్, సారయ్య, సమ్మయ్యలు తహసిల్దార్ శ్రీనివాస్‌కు మెమో సమర్పించారు. రాష్ట్రపతి, ప్రధానమంత్రి, గవర్నర్, తెలంగాణ ముఖ్యమంత్రికి తహశీల్దార్ ద్వారా అభ్యర్థనలు చేరవేయాలని కోరారు. గోమాతను జాతీయ దేవత, వారసత్వం, ఫౌండేషన్‌గా గుర్తించాలని డిమాండ్ చేశారు. గోరక్షణ చట్టాలు దేశవ్యాప్త గోవధ నిర్మూలనకు చట్టం చేయాలన్నారు. ప్రతి రాష్ట్రంలో అటవీ/మేత భూమిపై గోసంరక్షణ కేంద్రాలు, ప్రతి పంచాయతీలో నంది షాలలు ఏర్పాటు, గుహతులు, అక్రమ రవాణా నేరస్తులకు జీవిత ఖైదు శిక్ష, జిల్లా స్థాయి పంచగవ్య ఆసుపత్రులు, హైవేలపై గోప్రమాదాల నివారణ, గాయపడిన ఆవులకు అంబులెన్స్ సౌకర్యం లాంటి ఈ డిమాండ్లు దేశవ్యాప్తంగా అన్ని తహసిల్దార్ కార్యాలయాల్లో మెమోల ద్వారా సమర్పించబడ్డాయని తెలిపారు. గోపెంపక ప్రోత్సాహం మహారాష్ట్రలో దేశీ ఆవుల పెంపకానికి ప్రభుత్వం 'రాజ్యమాత' హోదా, మేత భూములు, సబ్సిడీ పథకాలు ప్రకటించిందన్నారు. తెలంగాణలో కూడా గోసంరక్షణ కోసం రైతులకు సూది ఆవులు, నంది షాలల సబ్సిడీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జులై 10 నాటికి సానుకూల ప్రకటన రాకపోతే అక్టోబర్ 27న నిరసనలు చేపడుతామని వారు ప్రకటించారు.

# గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలి

**బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్**

**తాహసిల్దార్ కు వినతి పత్రం అందజేత**

చిట్యాల, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :



గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని కోరుతూ బిజెపి మండల అధ్యక్షుడు , చిట్యాల ఉపసర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్ కోరారు. ఈ మేరకు సోమవారం తహసిల్దార్ వసంత రావు కు నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు .రక్షక విభాగం నుంచి గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని కొన్ని డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని అందచేయడం జరిగిందనీ వెంకటేష్ గౌడ్ తెలిపారు. ఉప సర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో సంతకాలతో సేకరించినటువంటి ప్రతులతో కూడిన పత్రాన్ని తాసిల్దార్ కు అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. ప్రజల నుంచి స్వీకరించిన ప్రతులను ముఖ్యమంత్రి కి, గవర్నర్ , ప్రధానమంత్రి, రాష్ట్రపతి గార్లకు అందజేయాలని కోరారు. గోమాత భారతదేశ ప్రజలకు ఆరాధ్య దైవం అని అన్నారు. గోమూత్రం, పేడ ,కేంద్ర ఎరువులకు, పంట పొలాలకు మంచి కాంపోస్టు ఎరువుగా పనిచేస్తుందని చెప్పారు. గోవులో సర్వదేవతలు ఉంటారని , ప్రతి రోజు దేశవ్యాప్తంగా గోమాతను పూజించాలని తెలిపారు. గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలని కొరడం జరిగిందని వెంకటేష్ గౌడ్ తెలిపారు.కార్యక్రమంలో కనుకుల రాంరెడ్డి ,గుండ సురేష్, వల్లల ప్రవీణ్, చింతల రాజేందర్, కేంసారపు ప్రభాకర్ ,రాయిని శ్రీనివాస్ ,గుండ మణికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారంలో ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు

బయ్యారం,ప్రభాతవార్త,ఏప్రిల్ 27.



బయ్యారం మండల కేంద్రంలో బస్టాండ్ సెంటర్ వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల పార్టీ అధ్యక్షులు తాత గణేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి,ప్రొఫెసర్ జయశంకర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో అమలు చేసిన పథకాలను నాయకులు గుర్తు చేశారు.రైతు బంధు,రైతు బీమా, కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్,మిషన్ భగీరథ,కాళేశ్వరం వంటి పథకాల ద్వారా రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమైందని పేర్కొన్నారు.ప్రజల సంక్షేమం కోసం తీసుకున్న నిర్ణయాలు రాష్ట్రాన్ని ముందుకు నడిపించాయని తెలిపారు.ప్రస్తుత పరిస్థితుల్లో కూడా అదే సంకల్పంతో పార్టీని బలోపేతం చేస్తూ ప్రజలకు సేవ చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏనుగుల ఐలయ్య,ప్రచార కార్యదర్శి రేపాకుల వెంకన్న,యూత్ ప్రెసిడెంట్ లక్ష్మన్ నాయక్,మురళి కృష్ణ,గంట రాము,అబ్బీరా కల్పనా సునీల్ నాయక్,నీలారపు సంపత్ యాదవ్,చంద్ర మోళి,కీర్తి ఉదయ్, లెనిన్, శ్రీకాంత్,శోభన్,చందు సందీప్,తొట్టి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎం.సత్యనారాయణరావు వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న బయ్యారం కాంగ్రెస్ నాయకులు



బయ్యారం,ప్రభాత వార్త,ఏప్రిల్ 27

గాంధీ భవన్ లో మాజీ టీపీసీసీ అధ్యక్షులు,మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ మంత్రి ఎం.సత్యనారాయణ రావ్ వర్ధంతి వేడుకల్లో బయ్యారం కాంగ్రెస్ నాయకులు పాల్గొని వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపి రామసహాయం రఘురామ్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్యా ఉమా మురళి నాయక్,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు దేవి ప్రసన్న,టీపీసీసీ నాయకులు రాజేందర్ యాదవ్, బయ్యారం మాజీ ఎంపీపీ గుగులోత్ కిషన్ నాయక్,మాజీ జిల్లా సెక్రటరీ మూల్కూరి వీర రెడ్డి నాయిని శ్రీనివాస్ రెడ్డి,గార్ల సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు

చిన్న గూడూర్ ప్రభాత వార్త, ఏప్రిల్ 27,

చిన్న గూడూరు మండల కేంద్రం లో ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల ను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు మండల పార్టీ అధ్యక్షులు రాంసింగ్ ప్రధాన కార్యదర్శి కర్రె ధారా సింగ్ పార్టీ నాయకులు మన్నె చెన్నయ్య కొముల్రెల్లి గాడిపల్లి శీను చాగంటి శీను శ్రీనివాస్ రెడ్డి చెక్కల శ్రీనివాస్ యాఖీ అంబరీష గౌరీషా యాకన్న లోకేష్ సందీప్ శ్రీ పాల్ వార్డు సభ్యులు అనిల్ సుమన్ సోషల్ మీడియా మండల అధ్యక్షులు బాధావత్ సురేష్ వివిధ గ్రామాల



## బలవంతపు లింకు ప్రోడక్ట్ అమ్మకాలు ఆపాలి

గార్ల ఏప్రిల్27 ప్రభాతవార్త:



సబ్సిడీ ఎరువుల సరఫరాలో అవకతవకలు, లింకు ప్రోడక్ట్ బలవంతపు అమ్మకాలను ఆపాలని గార్ల మండల ఫర్టిలైజర్ , పెస్టిసైడ్స్, సీడ్స్ అసోసియేషన్ అధ్యక్షులు లింగాల ఉమేష్, ప్రధాన కార్యదర్శి ధర్నా వీరన్న, కోశాధికారి గట్టు నరేందర్ కోరారు. సబ్సిడీ ఎరువుల సరఫరాలో అవకతవకలపై రాష్ట్ర వ్యాప్తంగా అసోసియేషన్ ఇచ్చిన పిలుపులో భాగంగా మండలంలోని ఎరువులు, పురుగుమందులు, విత్తనాల దుకాణదారులు సోమవారం ఒక్క రోజు సంపూర్ణ బంద్ పాటించారు. మండల ఫర్టిలైజర్ , పెస్టిసైడ్స్, సీడ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిరసన ర్యాలీ నిర్వహించి స్థానిక రైతు వేదికలో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు పూజిత, మేఘన,లకు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు రవాణా ఖర్చులు చెల్లించాలని, డీలర్ మార్జిన్ పెంచాలని,ఎఫ్ఓఎల్, హెచ్ టీ, బీటీ కాటన్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సబ్సిడీ ఎరువులు రైతులకు సరిగా అందడం లేదని, కంపెనీల ఒత్తిడితో నష్ట పోతు న్నామని డీలర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గార్ల మండలం ఫర్టిలైజర్ , పెస్టిసైడ్స్, సీడ్స్ అసోసియేషన్ అధ్యక్షులు లింగాల ఉమేష్ ప్రధాన కార్యదర్శి ధర్నా వీరన్న కోశాధికారి గట్టు నరేందర్ మరియు సాయిలు సురేష్ రవి రమేష్ తదితరులు న్నారు.

## మరిపెడలో నేరాలపై ఉక్కుపాదం

### ఎస్ఐ గుండ్రాతి సతీష్ స్పష్టం



మరిపెడ, ఏప్రిల్ 27:

మరిపెడ పోలీస్ స్టేషన్‌కు నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన గండ్రాతి సతీష్ మండల ప్రజలకు భరోసా కలిగించే కీలక సందేశం ఇచ్చారు. ప్రజల భద్రతే తన మొదటి ప్రాధాన్యత అని స్పష్టం చేశారు.శాంతిభద్రతలకు భంగం కలిగించే ఎవరిపైనా ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదని హెచ్చరించారు. అక్రమ కార్యకలాపాలు, గంజాయి, మద్యం దందాలు, రౌడీషీట్లు, మహిళలపై వేధింపులు, గ్రామాల్లో గొడవలు వంటి నేరాలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలకు నేను అండ.. నేరస్తులకు నేను గండం.. మరిపెడలో చట్టం ముందు అందరూ సమానమే" అని ఆయన స్పష్టం చేశారు.మండల ప్రజలు పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని, మరిపెడను నేరరహిత మండలంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని పేర్కొన్నారు.

## వార్త ప్రభావం స్పష్టంగా సమస్యకు శాశ్వత పరిష్కారం

మరిపెడ, ఏప్రిల్ 27:ప్రభాత వార్త;



వార్త దినపత్రికలో ప్రచురితమైన "డ్రైనేజ్ మధ్యలో విద్యుత్ స్తంభం.. స్థానికుల ఆందోళన" కథనానికి స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు తక్షణ చర్యలు చేపట్టారు. మరిపెడ పట్టణంలోని సీతారాంపురం నాలుగో వార్డులో డ్రైనేజ్ మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించి, సురక్షిత ప్రదేశా నికి మార్చారు.స్థానికుల తీవ్ర ఆందోళనను పరిగణనలోకి తీసుకుని చేపట్టిన ఈ చర్యలతో డ్రైనేజ్ సమస్య పూర్తిగా పరిష్కారమై, మురుగు నీటి ప్రవాహం సవ్యంగా కొనసాగుతోంది. దీంతో వార్డు ప్రజలు ఊరట వ్యక్తం చేస్తున్నారు.ఈ సమస్య పరిష్కారానికి సహకరించిన మరిపెడ మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రగతి శ్రీపాల్ రెడ్డి, నాలుగో వార్డ్ కౌన్సిలర్ మెరుగు రాము, విద్యుత్ శాఖ ఏడిఈ శ్రీనివాసరావు, లైన్ ఇన్స్పెక్టర్ యాకూబ్, లైన్మెన్లు మాలు బికోజి, నాగమల్లు వారికి వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సమస్యను వెలుగులోకి తీసుకువచ్చిన వార్త దినపత్రికకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## గాంధీ సెంటర్ లో చలివేంద్రం ప్రారంభించిన సర్పంచ్

బయ్యారం,ప్రభాతవార్త,ఏప్రిల్ 27.




బయ్యారం మండల కేంద్రంలో గాంధీ సెంటర్ లో గ్రామపంచాయతీ కార్యాలయం ఎదురుగా సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్ ప్రత్యేక చొరవతో చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతు ఏజెన్సీ ప్రాంతం నుండి సొంత పనులకోసం బయ్యారం మండల కేంద్రంకి వచ్చి పోయే వారికి వేసవి కాలంలో దాహార్తిని తీర్చుట కొరకు గాంధీ సెంటర్ లో చల్లని మంచి నీటిని ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమాన్ని పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సెక్రెటరీ రాంబాబు,ఉపసర్పంచ్ ఏనుగుల ఉమా,వార్డు సభ్యులు శీలం సరోజన, ఎట్టి సరిత,బానోత్ సునీత,బట్టు ఉమారాణి,తాటి జనార్దన్,మండ రేణుక,నందిపాటి బవాణి,ఆకునూరి సూర్యనారాయణ,బీరెడ్డి శ్రీనివాస్,కంచర్ల సురేష్,రామగిరి వెంకటేశ్వర్లు,బిళ్ళకంటి వెంకన్న, గ్రామపంచాయితీ సిబ్బంది, చంద్రమోళి,ఐలయ్య,లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారం నూతన ఎస్సైగా ప్రశాంత్ బాబు

బయ్యారం,ప్రభాతవార్త,ఏప్రిల్ 27



బయ్యారం నూతన ఎస్సై గా ప్రశాంత్ బాబు బాధ్యతలు స్వీకరించారు.మహబూబాబాద్ టౌన్ (విఆర్)ఎస్ఐగా పనిచేస్తూ బయ్యారం పోలీస్ స్టేషన్ కు బదిలీపై వచ్చారు.ఇక్కడ ఎస్సై గా పనిచేస్తున్న తిరుపతి మహబూబాబాద్ వీఆర్‌కు బదిలీ అయ్యారు.నూతన ఎస్సై గా బాధ్యతలు స్వీకరించిన ప్రశాంత్ బాబు మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతి భద్రతలు పరిరక్షి ంచడానికి కృషి చేస్తానని,శాంతి భద్రతల పరిరక్షణ ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అక్రమ ఇసుక,మట్టి తోలకాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, మండలంలో ఎలాంటి ఫిర్యాదులు ఉన్న నేరుగా పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవం

గార్ల, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:



బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సెంటర్లో గల కొత్తపల్లి జయశంకర్ సార్ విగ్రహానికి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్ నాయకులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి, బీఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అలుపెరగని పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించిన జెండా అని, అభివృద్ధిలో తెలంగాణను అగ్రగామిగా నిలిపిన జెండా ఇది, మన తెలంగాణ అస్తిత్వం, మన బిఆర్ఎస్ అని ఉద్యమ నాయకుడు కేసీఆర్ సారధ్యంలో తెలంగాణ సాధించి, తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక మన బీఆర్ఎస్ అని,బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలియజేసి స్వీట్లు పంచిపెట్టారు. మండల పార్టీ ఉపాధ్యక్షులు బుడిగ మురళి, మాజీ ఎంపీటీసీ శీలంశెట్టి రమేష్, మైనార్టీ నాయకులు షఫీయుద్దీన్ మండల నాయకులు యాకూబ్ పాషా, మీగడ శ్రీను, ముంగి రాములు, సంగిశెట్టి ప్రభాకర్, చంద్రశేఖర్, మద్దివంచ సోషల్ మీడియా నాయకులు సంతోష్ పాల్గొన్నారు

## ఎఫ్ ఓ ఎల్ ఖర్చులు ప్రభుత్వమే భరించాలి

నెల్లికుదురు ఏప్రిల్ 27 ప్రభాతవార్త :

ఎరువుల స్టాక్ పాయింట్ నుండి లారీల ద్వారా ఎరువులు దిగుమతి చేసుకుంటున్న ఫర్టిలైజర్ వ్యాపారులకు ఎఫ్ఓఎల్ ఖర్చులు ప్రభుత్వమే భరించాలని నెల్లికుదురు ఫర్టిలైజర్ అసోసియేషన్ సభ్యులు వేముల



బాబ్జి,పెరుమాండ్ల శంకర్,బక్కి రెడ్డి, రాజు నాయుడు, జయపాల్ రెడ్డి అన్నారు సోమవారం ఫర్టిలైజర్ షాపుల బంద్ కార్యక్రమంలో భాగంగా వారు విలేకరులతో మాట్లాడాలి ప్రభుత్వ రంగ సంస్థలు సొసైటీల మాదిరిగా ప్రైవేటు వ్యాపారులకు ఎఫ్ఓఎల్ భారం తగ్గించాలని ఒక యూరియా బస్తా పై 40 రూపాయలు భారం పడుతుందని సంబంధిత కిరాయిలు వ్యాపారులపై వేయడం వల్ల ఆ నష్టం భరించడానికి రైతులకు ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువగా విక్రయించాల్సిన పరిస్థితి నెలకొందని అలా చేస్తే రైతులు ఆందోళనకు దిగుతున్నారని ఎమ్మార్పీ కంటే ఎక్కువగా బస్తాలు విక్రయించకుంటే తాము నష్ట పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ప్రభుత్వం సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు

## ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

నెల్లికుదురు ఏప్రిల్ 27 ప్రభాతవార్త :

మండల వ్యాప్తంగా బి ఆర్ ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు ఘనంగా జరిగాయి సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు పరుపాటి వెంకట్ రెడ్డి



బ్రాహ్మణ కొత్తపల్లి లో గ్రామ అధ్యక్షులు బొల్లు మురళి తోపాటు ఆయా గ్రామాల అధ్యక్షులు పార్టీ జెండా ఆవిష్కరించారు గౌరవ వందనం చేశారు అనంతరం వేరువేరుగా జరిగిన కార్యక్రమాల్లో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం 14 సంవత్సరాలు అనేక పోరాటాలు చేసి రాష్ట్రం సాధించుకున్నాక రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చడానికి 10 సంవత్సరాలు రాష్ట్రంలో కెసిఆర్ నేతృత్వంలోనీ ప్రభుత్వం ఎనలేని కృషి చేసిందని ప్రజలు మరొక అవకాశం ఇచ్చి ఉంటే రాష్ట్రం బంగారు తెలంగాణగా మారి ఉండేదన్నారు రాబోవు ఎన్నికల్లో కేసీఆర్ నాయకత్వంలో బి ఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయ మని ధీమావ్యక్తం చేశారు ఈ కార్యక్రమాల్లో సర్పంచ్ చిర్ర యాకాంతం గౌడ్ నాయకులు వెంకటేశ్వర రెడ్డి, పులి రామచంద్రు, వేన్నాకుల శ్రీనివాస్,బత్తిని అనిల్, ఆదిరెడ్డి, రహిమాన్, భోజ్య నాయక్, వెంకటేష్, స్వరూప, పర్శరాములు, అనంతలక్ష్మి ్ర, జెల్ల సోమయ్య,సాంబరాజ్ తదితరులు పాల్గొన్నారు

## నూతన ఎస్ఐ వెంకన్నను కలిసిన బిఆర్ఎస్ నాయకులు

నర్సింహులపేట,ఏప్రిల్27 ప్రభాతవార్త

నర్సింహులపేట మండల ఎస్ఐ గా వెంకన్న బాధ్యతలు స్వీకరించగా మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు గూగులోత్ లక్పతి,భూక్య రమేష్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు.ఎస్ఐని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ వెంకన్న మాట్లాడుతూ.. శాంతిభద్రతల విషయంలో ప్రతి ఒక్కరరూ సహకరించాలని ఆయన కోరారు.



## ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నర్సింహులపేట,ఏప్రిల్27 ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.మండల అధ్యక్షుడు మైదం దేవేందర్ బిఆర్ఎస్ పార్టీ



జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. టిఆర్ఎస్ నాలుగేళ్ల కిందట బీఆర్ఎస్ పార్టీగా రూపాంతరం చెంది నేటికి 25 ఏళ్లు పూర్తి చేసుకుని 26వ సంవత్సరంలో అడుగుపెడుతుందని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి యూరియా ఇబ్బందులు కలగకుండా చూశారని నేడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో రైతులకు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కెసిఆర్ ప్రభుత్వంలోని తాగు,సాగునీరు ప్రజలకు సమృద్ధిగా లభించాయని ఆయన కొనియాడారు.రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని ప్రతి కార్యకర్త పార్టీ కొరకు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు గుగులోతు రవి నాయక్,వంతడపల సర్పంచ్ బాలు నాయక్,పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి,నెలకుర్తి సత్తిరెడ్డి,బండ బిక్షం రెడ్డి,మాజీ సర్పంచులు బోడపట్ల నర్సయ్య,దాసరోజు వెంకటేశ్వర్లు, మందుల యాకయ్య,యూత్ నాయకులు పాతూరి రమేష్ రెడ్డి,బండి రమేష్,కర్ల నాగన్న,గుగులోత్ లక్పతి,మూడవత్ వెంకన్న,రెడ్డి,గుజి వీరస్వామి,డోకెన రామన్న గౌడ్,కాలు నాయక్,మందుల పరుశరాములు,చిమ్ముల వెంకట్ రెడ్డి,మంచాల శ్రీశైలం,యుగంధర్, రవి,రావుల శ్రీను,రెడ్యా,శంకర్ తదితరులు ఉన్నారు.

## పెట్రోల్ కొరత.. బంకుల వద్ద బారులు తీరిన రైతులు

### పెట్రోల్ ట్యాంకర్ లారీ రావడంతో ఒక్కసారిగా ఎగబడ్డ వినియోగదారులు

నర్సింహులపేట,ఏప్రిల్27 ప్రభాతవార్త

యుద్ధ పరిస్థితుల ప్రభావంతో అంతర్జాతీయ ఇంధన సరిపడా వ్యవస్థపై ఒత్తిడి పెరిగిన నేపథ్యంలో మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలోని హిందుస్థాన్ పెట్రోలియం బంకులో డీజిల్,పెట్రోల్ కొరకు వినియోగదారులు,రైతులు బారులు తీరారు.చుట్టుప్రక్కల ఏ బంకులో కూడా పెట్రోల్,డీజిల్ లేకపోవడంతో మండల కేంద్రానికి సోమవారం



ఉదయం పెట్రోల్ ట్యాంకర్ లారీ రావడంతో జనం ఒకసారిగా ఎగబడ్డారు.రైతులు క్యాన్లతో వరుసలో నిలబడ్డారు.డీజిల్,పెట్రోల్ నిల్వలు తగ్గిపోవడంతో వ్యవసాయ పనులకు అవసరమైన డీజిల్ అందక రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ట్రాక్టర్లు,హార్వెస్టర్లు పొలాల్లోనే నిలిచిపోవడంతో సాగు పనులు ఆలస్యం అవుతున్నాయి.కొందరు రైతులు దూర ప్రాంతాలకు వెళ్లి డీజిల్ తెచ్చుకునే పరిస్థితి ఏర్పడింది.పరిస్థితిని అదుపులోకి తీసుకొని సరఫరా పెంచాలని రైతులు వాహనదారులు ప్రభుత్వాన్ని,సంబంధిత ఉన్నతాధికారులను కోరుతున్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన తహశీల్దార్

### గన్ని సంచులు రావడం లేదని నిలదీసిన రైతులు

నర్సింహులపేట,ఏప్రిల్27 ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలో పిఏసిస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మక్కల కొనుగోలు కేంద్రాన్ని సోమవారం సాయంత్రం తహశీల్దార్ రమేష్ బాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ క్రమంలో అక్కడ ఉన్నటువంటి రైతులు గన్నిస్ సంచులు కేంద్రం నిర్వహకులు అందజేయడం లేదని జాప్యం చేస్తున్నారని,వేరే మండలం నుండి వచ్చినటువంటి మక్కలను పైరవీలతో వారివి ముందుగా కాంటాలు పెడుతున్నారని ఆరోపించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ రమేష్ బాబు మాట్లాడుతూ.. గన్ని సంచులు రావడం కొంత జాప్యం జరుగుతుందని ఉన్నతాధికారులకు సమాచారం చేరవేసి త్వరలోనే రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూస్తామని హామీ ఇచ్చారు.వాతావరణ పరిస్థితుల వల్ల మక్కలను త్వరగా కాంటాలు నిర్వహించాలని ఏసిఎస్ సీఈఓ వెంకన్నను ఆదేశించారు.తనిఖీ సమయంలో ఆయన వెంట రెవిన్యూ సిబ్బంది,పిఎసిఎస్ సిబ్బంది రైతులు తదితరులు ఉన్నారు.



# తొర్రూరు వార్త

## సేవాలాల్ మహారాజ్ నూతన ఆలయం ప్రారంభం

### ఐకమత్యంగా పని చేస్తూ పార్టీని బలోపేతం చేయాలి .. ముఖ్య కార్యకర్తల సమావేశంలో డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్

నర్సింహులపేట,ఏప్రిల్27 ప్రభాతవార్త:

బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ ఆశయాలు స్ఫూర్తిదాయకమని డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ అన్నారు.సోమవారం మండలంలోని బొజ్జన్నపేట భీమ్లా తండాలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ నూతన ఆలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.బొజ్జన్నపేట గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జినుకల రమేష్ అధ్యక్షతన



నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐకమత్యంగా ఉండి పార్టీ బలోపేతం కొరకు కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు.సమావేశంలో మాట్లాడుతుండగా మధ్యలో టిపిసిసి మహేష్ కుమార్,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఫోన్ రావడంతో ఆయన సంభాషించారు.అధ్యక్ష కమిటీలను త్వరలోనే పూర్తి చేయాలని ఆమె ఆదేశించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పల్లెల విజయ రాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరోజు రాజశేఖర్,మాజీ కార్యదర్శి బొబ్బ సోమిరెడ్డి,శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ వేముల విజయ పాల్ రెడ్డి,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు దస్రు నాయక్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహబూబ్ ఖాన్,వివిధ గ్రామాల సర్పంచులు పుప్పాల రవీందర్,గుగులోత్ రాజేందర్, గోపతండా సర్పంచి గుగులోతు రాజేందర్,అలవాల శ్రీనివాస్,ఏరనాగి రమేష్,ఎర్ర రవి,దూరు యాకన్న,ఉప సర్పంచ్ లు కాస యాకయ్య,పోలేపల్లి రజనీకాంత్ రెడ్డి,వెన్నెం రవీందర్ రెడ్డి,వేముల రంగన్న గడ్డి వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## పంచ పరివర్తనతో సమాజ వికాసం

గూడూరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

పంచ పరివర్తన తోనే హిందూ సమాజ వికాసం సాధ్యమని గూడూరులో సోమవారం రాత్రి శ్రీ లక్ష్మీ ృ నారాయణ స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన హిందూ సమ్మేళనం లో పాల్గొన్న వక్తలు అభిప్రాయపడ్డారు.



దేశ రక్షణ దిశగా ప్రతి హిందువు కృషి చేయాలని, దేశాన్ని కాపాడుకున్న రోజే అన్ని ధర్మాలు కాపాడబడతాయని అన్నారు. సమరసతాభావాన్ని కొనసాగించాలన్నారు. ఈ హిందూ సమ్మేళనంలో సత్సంగ సేవా రత్న, ప్రవచన మణి ప్రబోదనంద వీరభద్రం గురూజీ,ఉదయశ్రీ మనోజీ, ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాపింగిలి శ్రీనివాస్, సర్పంచ్ సునీతకొమ్మా లునాయక్,హిందూ సమ్మేళనం కమిటీ అధ్యక్షుడు కందాళం కృష్ణమూర్తి, బీరం శ్రీపాల్ రెడ్డి, బోడ ఎల్లయ్య, కీర్తి శేఖర్, గంప భారతి, మెరుగు నరేష్ పాల్గొన్నారు. ఈ సమ్మేళనంలో చిన్నారులు ప్రదర్శించిన సాంప్రదాయ నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి.

## చీన్యా తండా సర్పంచ్ హరిచంద్ నాయక్ తల్లి మృతి

ఇనుగుర్తి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:

ఇనుగుర్తి మండలం చీన్య తండా సర్పంచ్ జాటోత్ హరిచంద్ నాయక్ కుటుంబంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఆయన మాతృమూర్తి (95) సోమవారం తుదిశ్వాస విడిచారు. ఆదర్శవంతమైన జీవనం గడుపుతూ, కుమారుడిని ప్రజా సేవలో నిలిపిన ఆమె మరణవార్త తండా వాసులను కలిచివేసింది. ఈ సందర్భంగా పలువురు స్థానిక నాయకులు, ప్రముఖులు హరిచంద్ నాయక్‌ను స్వయంగా కలిసి పరామర్శించారు. ఆయనకు ధైర్యం చెప్పి, మృతురాలి ఆత్మకు సద్గతులు ప్రాప్తించాలని కోరుకుంటూ తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## బారులు తీరిన వాహనదారులు, గంగారం లో పెట్రోల్ కష్టాలు

గంగారం ఏప్రిల్ 27,ప్రభాతవార్త

గంగారం మండలం లో పెట్రోల్ సెగ రాజుకుంది. ఏజెన్సీ ప్రాంతమైన గంగారం మండలంలో పెట్రోల్ కోసం వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని పెట్రోల్ బంకులన్నీ వెలవెలబోతున్నాయి. గత కొన్ని గంటలుగా బంకుల వద్ద వాహనదారుల రద్దీ పెరగగా, ఉన్న



పెట్రోల్ నిల్వలు అయిపోవడంతో బంక్ నిర్వాహకులు ఖినో స్టాక్ఖి బోర్డులను వేలాడదీశారు.దీనివల్ల నిత్యం రాకపోకలు సాగించే స్థానికులు, ఏజెన్సీ ప్రాంతాల నుంచి వచ్చే గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అత్యవసర పనుల మీద వెళ్లాల్సిన వాహనదారులు, ఆస్పత్రులకు వెళ్లేవారు పెట్రోల్ లేక నడిరోడ్డుపైనే వాహనాలను నిలిపివేస్తున్నారు.చాలా మంది వాహనదారులు పెట్రోల్ కోసం గంటల తరబడి బంకుల వద్దే వేచి చూస్తున్నా, పెట్రోల్ రాకపోవడంతో నిరాశతో వెనుదిరుగుతున్నారు.ఈ పరిస్థితులపై అధికారులు స్పందించి,వెంటనే పెట్రోల్ సరఫరాను పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు.పెట్రోల్ అందుబాటులో లేకపోవడంతో వాహనదారుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి,గంగారం మండలంలోని పెట్రోల్ బంకులకు ఇంధనాన్ని సరఫరా చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.




## గంగారం ఎస్ఐగా కోటేశ్వరరావు

గంగారం ఏప్రిల్ 27ప్రభాతవార్త




గంగారం నూతన ఎస్ ఐ గా బదిలీ పై వచ్చిన కోటేశ్వరరావు ఆదివారం రాత్రి బాధ్యత లు చేపట్టారు గతం లో ఇక్కడ ఎస్ ఐ గా పని చేసిన రవికుమార్ దంతలపల్లి పిఎస్ కు బదిలీ కావడం తో అయిన స్థానం లో కోటేశ్వరరావు విధుల్లో చేరారు

## క్రీడాకారులకు టీ షర్ట్స్ పంపిణీ

గంగారం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

మండలంలోని మర్రిగూడెం గ్రామంలో లయన్స్ యూత్ క్లబ్ క్రికెట్



క్రీడాకారులకు, మర్రిగూడెం ఉపసర్పంచ్ సువర్ణపాక దీపక్ తన స్వంత ఖర్చులతో టీషర్ట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దీపక్ మాట్లాడుతూ యువత చెడు వ్యాసనాలకు బానిస కాకుండా మానసిక ఉల్లాసం కోసం క్రీడాల్లో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడెం దొర పులసం శివకుమార్, సువర్ణపాక సత్యనారాయణ, లయన్స్ క్లబ్ యూత్ అధ్యక్షులు పులసం వికాష్, మద్దెల రజింకాంత్, సువర్ణపాక సురేష్, సువర్ణపాక భరత్, పులసం రంజిత్ పాల్గొన్నారు.

# బస్తాలు రావు.. కాంటాలు కావు!

ఇంకెన్ని రోజులీ నరక యాత!

కాంటా కావాలంటే.. కనీసం 20 రోజులు ఆగాల్సిందేనా?

ఎప్పుడు వాన పడుతుందోనని.. ఆందోళనలో రైతులు

గన్నీ సంచుల పంపిణీలో పైరవీలు..

పట్టించుకోని అధికారులు

ఇష్టారాజ్యంగా నడుస్తున్న ఇనుగుర్తి మొక్కజొన్న కొనుగోలు కేంద్రం

ఇనుగుర్తిలో మొక్క జొన్న రైతుల నిరసన, రాస్తారోకో

**సమస్యలు పరిష్కరించాలని ఎమ్మార్వోకు అఖిలపక్ష నేతల వినతి**

ఇనుగుర్తి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:

ఇనుగుర్తిలో మొక్కజొన్న రైతుల మహా ధర్నా. బస్తాల కరువు, కాంటాల జాడలేక అధికారుల తీరుపై భగ్గుమన్న రైతులు సీపీఎం ఆధ్వర్యంలో రాస్తారోకో, తహసీల్దార్ కార్యాలయం ముట్టడికి దిగడంతో ఎట్టకేలకు దిగివచ్చి స్పాట్‌లోనే సమస్య పరిష్కారానికి తహసీల్దార్ హామీ ఇచ్చారు.. ఆరుగాలం శ్రమించి, వాతావరణ పరిస్థితులను తట్టుకుని పండించిన పంటను అమ్ముకునేందుకు రైతులు పడుతున్న పాట్లు అగమ్యగోచరంగా మారాయి. ప్రభుత్వాలు రైతు రాజ్యంలో ఉన్నాం.. అని చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో అధికారుల నిరక్ష ్యం, కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతుల లేమితో అన్నదాతలు అష్టకష్టాలు పడుతున్నారు. తాజాగా అధికారుల ఉదాసీనతకు నిరసనగా ఇనుగుర్తి మండల కేంద్రంలో మొక్కజొన్న రైతులు సీపీఎం నాయకత్వంలో కదం తొక్కారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రానికి రైతులు తమ పంటను తీసుకొచ్చి పది రోజులు గడుస్తున్నా.. కనీసం పంటను నింపడానికి ఖాళీ బస్తాలు ఇవ్వకపోవడం, కాంటాలు (తూకం) ప్రారంభించకపోవడంతో రైతుల సహనం కట్టలు తెంచుకుంది. పగలు, రాత్రి అనే తేడా లేకుండా కొనుగోలు కేంద్రాల్లో పడిగాపులు కాస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. రైతుల ఇబ్బందులను గమనించిన సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు, మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న ఆధ్వర్యంలో రైతులు మహా ధర్నాకు దిగారు. ఇనుగుర్తి ప్రధాన రహదారిపై బైఠాయించి దాదాపు రెండు గంటల పాటు రాస్తారోకో నిర్వహించారు. ఖాళీ బస్తాలు ఇవ్వలేని అధికారులు, కొనుగోలు కేంద్రాలు ఎందుకు తెరిచినట్లు? అంటూ ప్రభుత్వ తీరుపై తీవ్ర స్థాయిలో నినదించారు. దీంతో ప్రధాన రహదారిపై వాహనాల రాకపోకలు ఎక్కడికక్కడ స్తంభించిపోయాయి. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ఇనుగుర్తి ఎస్ఐ కరుణాకర్ రంగంలోకి దిగి, ఆందోళనకారులతో మాట్లాడి పరిస్థితిని తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. ఆ తర్వాత రైతులు నేరుగా తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. తరుగు పేరిట రైతులను మోసం చేయకుండా కచ్చితమైన తూకం వేయాలని, యుద్ధ ప్రాతిపదికన బస్తాలు, కాంటాలు ఏర్పాటు చేయాలని, తూకం పూర్తయిన వెంటనే లారీలను ఏర్పాటు చేసి పంటను గోదాములకు తరలించాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ శ్రీనివాసులు కు రైతులు వినతి పత్రం సమర్పించారు. రైతుల ఆగ్రహాన్ని గమనించిన తహసీల్దార్ వెంటనే స్పందించి.. నేరుగా కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. సంబంధిత అధికారులను అక్కడికి పిలిపించి, వెంటనే ఖాళీ బస్తాలు సరఫరా చేసి లారీల్లో లోడింగ్ ప్రక్రియ ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకుంటానని హామీ ఇవ్వడంతో ఆందోళన సద్దుమణిగింది. ఏప్రిల్, మే నెలల్లో అకాల వర్షాలు, ఈదురుగాలుల ముప్పు ఎక్కువగా ఉండటం, కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్ కవర్లు లేకపోవడంతో ఆరుబయట ఉన్న మొక్కజొన్న తడిసిపోయే ప్రమాదం ఉందని, రోజులు గడిచేకొద్దీ మాయిశ్చర్ తగ్గి తరుగు పేరుతో అధికారులు మోసం చేస్తారని, అప్పుల భారం పెరుగుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మహా ధర్నాలో బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి, సీపీఎం నేతలతో పాటు బండి సత్యం, గంజి సంజీవ రెడ్డి, కావటి యాకన్న, నరెడ్ల బిక్షపతి, బేతమల్ల చంద్రయ్య, పబ్బోజు రాజు, పింగిలి వెంకన్న, భూక్యా లచ్చు తదితర రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన బిఆర్ఎస్ పార్టీ

**బిఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి**

కొత్తగూడ ఏప్రిల్ 27 ప్రభాత వార్త :

తెలంగాణ ప్రజల ఆకాంక్షను బిఆర్ఎస్ పార్టీ నెరవేర్చిందని కొత్తగూడ బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు యాదవ్ అన్నారు. సోమవారం మండల కేంద్రం లో పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధన ద్వారానే ప్రజా ఆకాంక్షలు నెరవేరుతాయానే లక్ష ్యం తో కెసిఆర్ గారి నాయకత్వం లో పార్టీ పురుడోసుకుందని అన్నారు. స్వరాష్ట్రంలోని కెసిఆర్ ప్రభుత్వం లో ప్రజలు!!!సంతోషంగా ఉన్నారని అన్నారు. దేశం లో లేని పథకాలను తెలంగాణ ప్రజలకు కెసిఆర్ అందించారాని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్తలు కృషి చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమం లో గంగారం మండల అధ్యక్షుడు సూరయ్య, మండల అధికార ప్రతినిధి బానోత్ నెహ్రు నాయక్, నాయకులు కాసర్ల సాంబయ్య, భూపతి తిరుపతి, బాలకొమరయ్య, జిమ్మిడి శ్రీనివాస్, గట్టయ్య,సంపత్, ఎల్లయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# నీట్-2026 పరీక్షను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**-అభ్యర్థుల సంఖ్య, షెడ్యూల్, భద్రతా కమిటీలన్నీటితో సమీక్షా...**

**-అధికారులకు దిశానిర్దేశం చేసిన అదనపు కలెక్టర్ అశోక్ కుమార్**



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ అశోక్ కుమార్

ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

జిల్లాలో జాతీయ స్థాయిలో ఎంతో ప్రాధాన్యత కలిగిన నీట్ పరీక్షను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. నీట్ పరీక్ష నిర్వహణపై ఐడిఓసి కార్యాలయంలో పోలీస్, విద్యా, రవాణా, వైద్య, అగ్నిమాపక శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 3వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలల్లో రెండు కేంద్రాల్లో పరీక్ష నిర్వహించబడుతుందని తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొత్తం 374 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవుతున్నారని డిగ్రీ కళాశాలలో 240 మంది, జూనియర్ కళాశాలలో 134 మంది హాజరుకానున్నారని తెలిపారు. పరీక్ష నిర్వహణకు సంబంధించి జిల్లా స్థాయి సమన్వయ కమిటీ ఏర్పాటు చేయబడినదని, జిల్లా కలెక్టర్ అధ్యక్షతన అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. పరీక్ష సజావుగా నిర్వహించేందుకు అధికారులకు కేటాయించిన విధులపై దిశానిర్దేశం చేశారు. పోలీస్ శాఖ ద్వారా పరీక్ష కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు చేయాలని 144 సెక్షన్ అమలు చేయాలని తెలిపారు. ప్రశ్న, జవాబు పత్రాలను క్లోస్డ్ వాహనంలో పోలీస్ భద్రత మధ్య తరలించాలని సూచించారు. వైద్య శాఖ ద్వారా ప్రతి కేంద్రంలో ప్రథమ చికిత్స, అంబులెన్స్ సౌకర్యం, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. అగ్నిమాపక శాఖ ద్వారా అత్యవసర పరిస్థితులలో సేవలు అందించేందుకు అగ్నిమాపక వాహనాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. పరీక్షల రోజున అభ్యర్థులకు రాకపోకల సౌకర్యార్థం టీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపాలని తెలిపారు. అలాగే విద్యుత్ శాఖ అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని తెలిపారు. మున్సిపల్ శాఖ ద్వారా తాగునీరు, పారిశుద్ధ్య ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అభ్యర్థులు రెండు పాస్ ఫోటోలు వెంట తెచ్చుకోవాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ కేంద్రాలు పరీక్ష రోజున మూసివేయాలని తెలిపారు. అభ్యర్థులను పరీక్షా కేంద్రాలకు ఉదయం 11 గంటల నుండి అనుమతి ఇస్తారని ముందుగా చేరుకుని, నిబంధనలు పాటించాలని సూచించారు. జిల్లాలో నీట్ 2026 పరీక్షలను ఎటువంటి అంతరాయం లేకుండా సజావుగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మీ, భూపాలపల్లి డిఎస్పీ సంపత్ రావు, జిల్లా రవాణా అధికారి మహమ్మద్ సంధాని, డీఈఓ ముద్రమళ్ల రాజేందర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, నోడల్ అధికారి డా. రమణా రావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాసులు, వైద్య, అగ్నిమాపక తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పంట అవశేషాలను కాల్చొద్దు

**ఏ.ఓ.హరి ప్రసాద్ బాబు**

గీసుగొండ ఏప్రిల్ 27 ప్రభాతవార్త



గీసుగొండ గ్రామపంచాయతీ కార్యాలయములో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా, రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం స్థానిక సర్పంచ్ వీరగోని రాజకుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ నేల ఉత్పాదకతను పెంచడానికి రసాయన ఎరువులను మోతాదుకు మించకుండా, సమతుల్యంగా వాడాలని సూచించారు. అధునాతన సాంకేతికతతో రూపొందించిన నానో యూరియా, డి.ఏ.పి. లను వాడకం వల్ల పెట్టుబడి ఖర్చు తగ్గడమే కాకుండా, పర్యావరణానికి మేలు జరుగుతుందని వివరించారు. రసాయనాల వాడకాన్ని తగ్గించి, జీవ నియంత్రణ కారకాల ద్వారా తెగుళ్ల నివారణ చేపట్టాలని కోరారు. పొలాల్లో పంట కోసిన తర్వాత మిగిలిన వ్యర్థాలను తగులబెట్టడం వల్ల విలువైన సేంద్రియ కార్బణం వృధా అవుతుందని హెచ్చరించారు. దీనివల్ల భూమిలోని మిత్ర పురుగులు చనిపోవడం, వాయు కాలుష్యం పెరుగుతుందని, భూసారం దెబ్బతింటుందని, కావున పంట వ్యర్థాలు భూమిలో కలిసిపోయి సేంద్రీయ ఎరువుగా తయారయ్యే విధంగా చూడాలని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజకుమార్ మాట్లాడుతూ, రైతులు నేల ఆరోగ్యానికి మేలుచేసే నానో ఉత్పత్తులను పెద్దఎత్తున వాడాలంటే విస్తరణ అధికారులు ఫీల్డ్ డెమో ల ద్వారా నిరంతరం అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో తినివీ కావ్య, కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్ గీసుగొండ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# అంగు ఆర్బాటాలు లేని ఆవిర్భావ దినోత్సవ వేడుకులు

వరంగల్/ సంగెం ప్రభాతవార్త:

నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రాంతంలో ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు కోసం తెలంగాణ రాష్ట్ర సమితి(టీఆర్ఎస్) పేరుతో పార్టీగా అవతరించిన అనంతరం కొంత కాలం తరువాత భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) పార్టీగా మారీ 26 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించిన నేపథ్యంలో భాగంగా పరకాలనియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చెల్ల ధర్మరెడ్డి ఆదేశానుసారం సంగెం మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో ఆయా గ్రామ పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ





వేడుకలు నిర్వహించారు. సంగెం మండల కేంద్రంలో సంగెం గ్రామ పార్టీ అధ్యక్షులు ఆప్పె నాగార్జున శర్మ పార్టీ జెండాను ఆవిష్కరించి, వేడుకలు నిర్వహించారు. తీగరాజుపల్లి గ్రామపార్టీ అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ యాదవ్ బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించి, పార్టీ సాధించిన ఘనతను ఆయన చాటి చెప్పారు. కుంటపల్లి గ్రామ సర్పంచ్ పెంతల సువర్ణ బీఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురావేసి, ఆవిర్భావ వేడుకలను నిర్వహించారు. అదేవిధంగా గవిచర్ల, కాపులకనపర్తి, మొండ్రాయి, నర్లవాయి, ఎలుగురు రంగంపేట, తిమ్మపురం, చింతలపల్లి, లోహిత, రామచంద్రపురం, షాపుర్, ఆశాలపల్లి, అల్లారుగూడ ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఎలాంటి ఆంగు ఆర్భాటాలు లేకుండా అంతాంత మంత్రాంగానే నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా సంగెం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాసునూటి సారంగపాణి, మాజీ జెడ్పీటీసీ గూడ సుదర్శన్ రెడ్డి ముఖ్యఅతిథులుగా పాల్గొని తెలంగాణ రాష్ట్రం గత పది సంవత్సరాల పాలనలో చేసిన అభివృద్ధి పనులను సంక్షిప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు చోల్లేటి వీరాచారి, కే.సదానందం గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ గుక్క మల్లయ్య, మాజీ సర్పంచ్ గుగులోత్ మంగ్య నాయక్, నాయకులు పులుగుర్ సాగర్ రెడ్డి, బందెల రమేష్, గుగులోత్ దసూర్ నాయక్, రాచమల్ల కోదండ చారి, ఇంగే చిరంజీవి, ఇటుకల లక్ష్మణ్‌రావు, ఇటుకల రవీందర్, ఆయా గ్రామా పార్టీల అధ్యక్షులు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఎస్సీ స్మశాన వాటికలో మౌలిక సదుపాయాల కల్పనకు వినతి

**కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన మచ్చాపూర్ గ్రామస్థులు**

గీసుగొండ ప్రభాతవార్త.



వరంగల్ జిల్లా గీసుగొండ మండలం మచ్చాపూర్ గ్రామ ఎస్సీ కాలనీకి చెందిన స్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు కల్పించాలని సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ లోవరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కు కాలనీ వాసులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు నమిండ్ల రవి, నమిండ్ల సారయ్య మాట్లాడుతూ గతంలో స్థల సమస్య కారణంగా అంతిమ సంస్కారాలకు తీవ్ర ఇబ్బందులు పడేవారమని, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీ మాజీ సర్పంచ్ అల్లం బాలిరెడ్డి లకు తెలుపగ వారు స్పందించి, తమ సొంత నిధులతో తలా 20 గుంటల చొప్పున ఒక ఎకరం భూమిని కొనుగోలు చేసి దానంగా ఇచ్చారని వారు పేర్కొన్నారు. దాతల సహకారంతో స్థల సమస్య తీరినప్పటికీ, ప్రస్తుతం అక్కడ కనీస వసతులు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. స్మశాన వాటికలో నీటి సౌకర్యం కోసం బోరు బావి, మినీ వాటర్ ట్యాంక్, స్నానాలు చేయడానికి రెండు స్నానపు గదులను నిర్మించాలని, స్మశాన వాటిక కు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లారు. ఈ పనులను త్వరితగతిన చేపట్టడానికి నిధులు మంజూరు చేయాల్సిందిగా మచ్చాపూర్ వాసులు కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. మచాపూర్ ఎస్సీ కాలనీ వాసులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# డీ4సీ సీఐగా బాధ్యతలు స్వీకరించిన నరేష్ కుమార్

**సైబర్ నేరాల నియంత్రణే లక్ష్యమన్న సీఐ**

**ఎస్పీతో మర్యాదపూర్వక భేటి**

మహబూబాబాద్ టౌన్, ప్రభాత వార్త ,ఏప్రిల్ 27:



తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీ4సీ మహబూబాబాద్ సీఐగా బదిలీపై వచ్చిన కె. నరేష్ కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐ నరేష్ కుమార్ మాట్లాడుతూ, "జిల్లాలో సైబర్ నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాం. ఆన్‌లైన్ మోసాలు, ఫైనాన్షియల్ ఫ్రాడ్స్‌పై ప్రజల్లో అవగాహన పెంచుతాం. సైబర్ నేరాలకు గురైన బాధితులు వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి" అని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద లింకులు క్లిక్ చేయవద్దని, ఓటీపీలు ఎవరికీ షేర్ చేయవద్దని కోరారు. డీ4సీ విభాగాన్ని మరింత బలోపేతం చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం చేస్తామని తెలిపారు. ఇటీవల టీజీసీఎస్‌బి డైరెక్టర్ శిఖా గోయల్ జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఖమ్మం సీసీపీఎస్ నుంచి మహబూబాబాద్ డీ4సీ టీజీసీఎస్‌బి కుమార్ బదిలీ అయ్యారు.

# కాంగ్రెస్ యువ నాయకుడు కుల్ల యకాంతంను పరామర్శించిన ఎమ్మెల్యే

వర్ధన్నపేట/ఏప్రిల్ 27 ప్రభాత వార్త



వర్ధన్నపేట మండలం వెంకట్రారావుపల్లె గ్రామ సర్పంచ్ కుల్ల పావని యాకాంతం శస్త్ర చికిత్స చేసుకొని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు సోమవారం రోజు సాయంత్రం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. వారి వెంట మార్కెట్ ఛైర్మన్ నరుకుడు వెంకటయ్య, మండలపార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యం, మాజీ పి.ఏ.సి.ఎస్ ఛైర్మన్ రాజేష్ ఖన్నా, ఈగ దామోదర్, పోశాల వెంకన్న, ఋగ్వేద్ రెడ్డి, మరుపట్ల సాయి, తదితరులు పాల్గొన్నారు.

# రోజూ నడిస్తే ఆరోగ్యం మీ వెంట

**నడువు-నడిపించు" నినాదంతో గీసుగొండలో వాకర్స్ అసోసియేషన్ ప్రారంభం**

గీసుగొండ, ప్రభాతవార్త




వరంగల్ జిల్లా గీసుగొండ మండలంలో ఆరోగ్య చైతన్యానికి కొత్త ఊపిరి నింపుతూ వాకర్స్ అసోసియేషన్ ఘనంగా ఆరంభమైంది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. జాతీయ స్థాయి గవర్నర్ డాక్టర్ : పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అధ్యక్షుడిగా గట్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా వీరగోని శ్యామ్ గౌడ్, కోశాధికారిగా పసుల శివన్నారాయణ ఎన్నిక కాగా, ఇతర సభ్యులు కూడా ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. అనంతరం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టింది. గ్రామ సర్పంచ్ వీరగోని రాజ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ!!నడువు–నడిపించు" నినాదంతో ప్రతి గ్రామంలో వాకర్స్ అసోసియేషన్లు ఏర్పడి ప్రజల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. నడకను దినచర్యలో భాగం చేసుకుంటే అనేక వ్యాధులకు దూరంగా ఉండవచ్చని స్పష్టం చేశారు. జిల్లా 303 జాతీయ వాకర్స్ అసోసియేషన్ తొలి గవర్నర్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ, నడక సర్వరోగ నివారిణిగా పనిచేస్తుందని, ప్రతిరోజూ కొద్దిసేపు నడిస్తే శరీరం దృఢంగా, మనసు ప్రశాంతంగా ఉంటుందని పేర్కొన్నారు. గీసుగొండలో ప్రారంభమైన ఈ కార్యక్రమం ఇతర ప్రాంతాలకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షి ంచారు. అడ్వైజర్ దశరథ రామ్ రెడ్డి మాట్లాడుతూ "ఆరోగ్యమే మహాభాగ్యం" అనే భావన ప్రతి ఇంటికీ చేరాల్సిన అవసరం ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా పాఠశాల ప్రాంగణంలో 100 మొక్కలు నాటాలని సూచించగా, సర్పంచ్ వెంటనే అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ వీరగోని రాజ్ కుమార్ మాట్లాడుతూ వాకర్స్ అసోసియేషన్‌కు పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. స్కూల్ గ్రౌండ్‌ను నడకకు అనువుగా తీర్చిదిద్దిన పెగళ్లపాటి లక్ష్మీ నారాయణను సభ్యులు అభినందించారు. నూతన అధ్యక్షుడు గట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ గీసుగొండను ఆరోగ్యవంతమైన గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు. ప్రధాన కార్యదర్శి వీరగోని శ్యామ్ గౌడ్ సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా అవగాహన పెంపొందిస్తామని చెప్పారు. కోశాధికారి పసుల శివన్నారాయణ నిధుల వినియోగంలో పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామ కుమారస్వామి, కోల కుమారస్వామి, పొగాకు కుమారస్వామి, చాడ సంజీవరెడ్డి, కోట ప్రమోద్, కోల ప్రదీప్ గౌడ్, పాకనాటి మధు, ఇనుముల ప్రభాకర్, వీరగోని దేవేందర్ గౌడ్, తాటి రాజు, అయిత నరసయ్య, ముల్క సత్యం, కర్ణకంటి సత్యనారాయణ, కర్ణాకంటి బ్రహ్మాచారి, మేకల భద్రి, కందికొండ సాంబయ్య, వీరగోని రామ్మూర్తి, యాదగిరి, గిరిధర్, పోలీస్ బాబురావు, పసుల సంపత్ తదితరులు పాల్గొన్నారు. పోలీస్ బాబురావును "జాలీ వాకర్"గా ఎంపిక చేయడం ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమం అనంతరం సభ్యులందరికీ అల్పాహారం ఏర్పాటు చేశారు. మొత్తంగా గీసుగొండలో ప్రారంభమైన వాకర్స్ అసోసియేషన్!!ఆరోగ్య జీవనానికి కొత్త

# భద్రకాళీ భద్రేశ్వరుల కళ్యాణంలో అఖిలభారత పద్మశాలీలు

**ముఖ్య అతిథిగా నగర మేయర్ గుండు సుధారాణి**

వరంగల్ ఎప్రిల్ 27 ప్రభాతవార్త



వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో భద్రకాళీ భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఈ రోజుతో తొమ్మిదవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా అఖిల భారత పద్మశాలి సంఘం, వరంగల్, హనుమకొండ జిల్లాలు గ్రేటర్ వరంగల్ పద్మశాలీలు పాల్గొని వ్యవహరించారు. ముఖ్య అతిథిగా నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, ప్రభాకర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనేకమంది పద్మశాలి కుల ప్రముఖులు అమ్మవారికి పట్టువస్త్రాలు, పూలు, పండ్లు, పూజాద్రవ్యములు శిరస్సు మీద ధరించి మేళతాళాలతో వేదస్వస్తితో గుడిలోనికి ప్రవేశించి అమ్మవారికి సమర్పించారు. అనంతరం అమ్మవారికి శోడషోపచారపూజ జరిపి అమ్మవారి అనుజ్ఞతో స్నపనమండపంలోకి ప్రవేశించి అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. తదుపరి అమ్మవారికి కుంకుమార్చన జరుపబడిన తర్వాత హెూమం పూర్తిచేసి డోలోత్సవం వైభవంగా జరిపారు. ఈ రోజు కార్యక్రమాలకు ఉభయదాతలైన పద్మశాలి సంఘం, వరంగల్ వారు దాదాపు 2000 మందికి మహాన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పద్మశాలి సంఘం ప్రముఖులలో అఖిల భారతీయ పూర్వ అధ్యక్షులు ఈగ మల్లేశం, జిల్లా అధ్యక్షులు అడెపు రవీందర్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం, కోఆర్డినేటర్ వద్నాల నరేందర్, గౌరవ అధ్యక్షులు కుసుమ సతీష్ బాబు, కార్పొరేటర్ గేండేటి నరేంద్రకుమార్, పట్టణ అధ్యక్షులు డి.ఎస్. మూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి గోరంటల రాజు, పద్మశాలి సంఘం నాయకులు శామంతుల శ్రీనివాస్, బైరి శ్యాంసుందర్, గుండు కామేశ్వర్, తాళ్ళ సమ్మయ్య, బాసాని శ్రీనివాస్, మేరుగు అశోక్, మంతెన సునిత, కేదాశి, వెంకటేశ్వర్లు, పులికంటి రాజేందర్, కూచన క్రాంతికుమార్, సుధాకర్, మురళీకృష్ణ, వెంకటేశ్వర్లు, వరంగరి సూర్యనారాయణ, కూచన హరినాథ్, తుమ్మ రమేష్ తదితరులను పాల్గొన్నారు.

# ఇల్లందలో ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ

**సేవా గుణాన్ని చాటుకున్న బీజేపీ నేతలు**

వర్ధన్నపేట/ఏప్రిల్ 27 ప్రభాత వార్త



ఎండలు మండిపోతున్న నేపథ్యంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు ఊరటనిచ్చేలా వర్ధన్నపేట మండలంలో వినూత్న కార్యక్రమం చేపట్టారు. మండలంలోని ఇల్లంద గ్రామ ఊర చెరువులో ఖివిబిజి రామ్ జిఖి పథకంలో భాగంగా చెరువు పూడికతీత పనులు నిర్వహిస్తున్న కూలీలకు మజ్జిగ పంపిణీ చేశారు. దివంగత అడుప కనకయ్య జ్ఞాపకార్థం, ఆయన మనవడు అడుప కమలాకర్ సహకారంతో బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు అడుప రాజు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 200 మంది కూలీలకు చల్లని మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసి, వారికి ఎండ వేడి నుంచి ఉపశమనం కల్పించారు. ఈ సందర్భంగా అడుప రాజు మాట్లాడుతూ.. మండే ఎండల్లో కష్టపడుతున్న శ్రామికులకు అండగా ఉండాలనే ఉద్దేశంతో తమ కుటుంబ సభ్యుల జ్ఞాపకార్థం ఈ చిన్న సాయం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయపురం కుమారస్వామి బీజేపీ జిల్లా కార్యదర్శి , సట్ల అనిల్ శక్తి కేంద్రం ఇంచార్జ్, పెందోట పవన్ (మహంత్) బీజేవైయం మండల అధ్యక్షుడు, వేల్పుల కార్తీక్ బూత్ అధ్యక్షుడు, సుంకరి బాబు, తాండ్ర హరీష్, లింగం సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ లో ప్రతిభ కనబర్చిన విద్యార్థికి ఆశీస్సులు

వరంగల్ సిటి ఏప్రిల్27 ప్రభాతవార్త



ఇంటర్మీడియట్ లో అత్యుత్తమ మార్కులు సాధించి ప్రతిభ ను చాటిన అర్చన ను బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఆశీర్వదించారు. ఎంపీ రవిచంద్ర వ్యక్తిగత సహాయకులు వీణవంక కిరణ్ కుమార్ కుమార్తె అర్చన ఎంపిసి లో మొత్తం 1000 మార్కులకు గాను 965 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. ఈ సందర్భంగా అర్చన తన తండ్రి కిరణ్ తో పాటు ఎంపీ రవిచంద్ర, ఆయన పెద్దన్న కిషన్ లను కలిశారు. ఈ సందర్భంగా వారు విద్యార్థిని అర్చన కు శుభాకాంక్షలు తెలిపి, ఉన్నత చదువు లో కూడా మెరుగైన ఫలితాలు సాదించాలని ఆశీర్వదించారు.

# తూర్పు లో బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

వరంగల్ సిటి ఏప్రిల్27 ప్రభాతవార్త



వరంగల్ తూర్పు లో బిఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మాజి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం నరేందర్ మాట్లాడారు .బిఆర్ఎస్ అంటే కేవలం ఒక రాజకీయ పార్టీ కాదు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ ప్రతీక అని అన్నారు. తెలంగాణ ఉద్యమ నేత, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఒంటిచేత్తో ప్రారంభించిన మలిదశ ఉద్యమం కోట్లాది ప్రజల ఆశయాలను నెరవేర్చి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిందని గుర్తు చేశారు. ఉద్యమ కాలం నుండి నేటి వరకు పార్టీ ప్రస్థానం అప్రతిహతంగా కొనసాగుతోంది అని పేర్కొన్నారు. అదేవిధంగా కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని, సంక్షేమం, అభివృద్ధిలో ముందుకు సాగి 26 వసంతాలు పూర్తి చేసుకోవడం గర్వకారణం అని తెలిపారు. ఎన్నో అడ్డంకులు, అవమానాలు ఎదురైనా వెనకడుగు వేయకుండా పోరాడి సాధించుకున్న తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటరు ,, తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమ అనంతరం వరంగల్ తూర్పు మాజి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ను కలిసి బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# ఉద్యమకారుల ఆద్వర్యంలో బిఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు

వరంగల్ సిటి ఏప్రిల్27 ప్రభాతవార్త



ఖిలా వరంగల్ మండలం లోని పలు డివిజన్ లో బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఉద్యమకారులు ఘనంగా నిర్వహించారు. దానిలో భాగంగా 43వ డివిజన్ లో తెలంగాణ ఉద్యమ కారుడు భూంపెల్లి జయశంకర్ అధ్వర్యంలో బిఆర్ఎస్ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కాలం నాటి పోరాట విషయాలను గుర్తు చేశారు. ఉద్యమ సమయంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా, దాదాపు 26 సంవత్సరాల కాలం పాటు కేసిఆర్ తో నడిచామని వెల్లడించారు. కేసిఆర్ పట్టుదల, త్యాగం వలన తెలంగాణ విముక్తి జరిగిందని తెలిపారు. మళ్ళీ కాంగ్రెస్ పాలన నుండి విముక్తి కోసం మళ్ళీ కేసిఆర్ తో కలిసి నడుస్తామని ఆయన అన్నారు. మామునూరు, తిమ్మాపూర్, జక్కలొద్ది, రామ్ గోపాల్ పూర్ లోని తెలంగాణ ఉద్యమకారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గంజాయి కాదు..గమ్యం కావాలి

**మత్తు వద్దు.. ముద్దుగా బతుకుదాం.**

**సి.ఐ. పత్తిపాక దయాకర్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు**

గోవిందరావుపేట ప్రభాతవార్త.

మండలం లోని పసర గ్రామంలో,జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ అదేశాల మేరకు, డిఎస్పీ రవీందర్ సూచనలతో సోమవారం పసర సిఐ అధ్వర్యంలో మత్తు, మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ పత్తిపాక దయాకర్ మాట్లాడుతూ, ఒక్కసారి అలవాటు పడితే జీవితం నాశనం అవుతుందని, యువత మత్తుకు దూరంగా ఉండాలని సీ.ఐ.పత్తిపాక దయాకర్ పిలుపునిచ్చారు. పసర జాతీయ రహదారి 163 పై సోమవారం మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన సదస్సు నిర్వహించారు.గంజాయి, డ్రగ్స్, సింథటిక్ మాత్రల వల్ల భవిష్యత్తు




నాశనం అవుతుందని హెచ్చరించారు. క్షణిక ఆనందం కోసం జీవితాన్ని తాకట్టు పెట్టవద్దని, మత్తు పదార్థాలు మెదడును, శరీరాన్ని పూర్తిగా దెబ్బతీస్తాయని,ఒకసారి అలవాటు అయితే బయటపడటం కష్టం" అని మండల ప్రజలకు వివరించారు. ప్రస్తుతం యువతను లక్ష్యంగా చేసుకొని కొందరు డ్రగ్ పెడ్లర్లు వల విసురుతున్నారని, వారి బారిన పడవద్దని సూచించారు. అనుమానిత వ్యక్తుల సమాచారాన్ని వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలన్నారు.

**ఖాకి మాట వేదంతో సమానం అన్న మండల ప్రజలు.**

మా నాన్న పోలీస్" అని గర్వపడాలి.!ఉద్వేగభరితంగా మాట్లాడుతూ సిఐ దయాకర్ ఒక ప్రశ్న వేశారు. "రేపు మీ కొడుకు ఖిమా నాన్న తాగుబోతు, గంజాయి బ్యాచ్ఖి అని తల దించుకోవాలా? లేక ఖిమా నాన్న పోలీస్, టీచర్, సాఫ్ట్వేర్ ఇంజనీర్ఖి అని గర్వంగా చెప్పుకోవాలా? నిర్ణయం మీ చేతుల్లో ఉంది." ఈ మాటతో చాలా మంది కళ్లలో నీళ్ల తిరిగాయి. లాఠీ పట్టుకుని నేరస్తులను తరిమే పోలీస్.. ఇప్పుడు మైక్ పట్టుకుని మత్తు భూతాన్ని తరిమేందుకు బయలుదేరాడు. సిఐ పత్తిపాక దయాకర్ చేస్తున్నది కేవలం డ్యూటీ కాదు, సామాజిక బాధ్యత. "గంజాయి కాదు.. గమ్యం కావాలి. మత్తు కాదు.. మేధస్సు కావాలి. డ్రగ్స్ వద్దు – డిగ్రీ ముద్దు" అనే ఆయన నినాదం ప్రతి ఇంటికి, ప్రతి గుండెకు చేరాలి. అప్పుడే గ్రామాలలో, మన యువత మత్తు మహమ్మారి నుంచి బయటపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్.ఐ. తాజుద్దీన్, మేడారం ఎస్ఐ కమాలకర్, తాడ్వాయి ఎస్సై జగదీష్, రెండవ ఎస్ ఐ నాగరాజు ట్రైని ఎస్.ఐ.లు ఆంజనేయులు,నరేష్,మధుకర్,పోలీస్ సిబ్బంది, మరియు అటవీ శాఖ అధికారులు, వైద్య సిబ్బంది, మండలం ప్రజాప్రతినిధులు,స్థానిక సర్పంచ్, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఆటో యూనియన్ కార్మికులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ పడాల అశోక్ కుమార్**

**-జిల్లా ప్రజావాణీలో 73 దరఖాస్తుల స్వీకరణ**

ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



ప్రజావాణి దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. అనంతరం శాఖల వారీగా పెండింగ్ ఉన్న దరఖాస్తులపై సమీక్ష నిర్వహించారు. పెండింగ్ ఉన్న దరఖాస్తులను వచ్చే సోమవారం నాటికి పరిష్కరించాలని ఆదేశించారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చి ప్రజలు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో దరఖాస్తులు చేస్తున్నారని, పరిష్కారంలో జాప్యం వహించొద్దని తెలిపారు. ప్రతి అధికారి బాధ్యతగా దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ రోజు జరిగిన ప్రజావాణిలో ప్రజల నుండి 73 దరఖాస్తులు స్వీకరించినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డిఓ హరికృష్ణతో పాటు అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జేడి మల్లంపల్లి మండల కేంద్రంలో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం.

మల్లంపల్లి, ప్రభాతవార్త:



జేడీ మల్లంపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో మండల పార్టీ అధ్యక్షులు పాలేపు శ్రీనివాస్ టిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించడం జరిగింది. జెండా ఆవిష్కరణలో మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసంపుట్టిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని రాబోవు రోజుల్లో పల్లె పల్లెనా బిఆర్ఎస్ జండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లంపల్లి టౌన్ ప్రెసిడెంట్ చీదర సంతోష్, శ్రీనగర్ సర్పంచ్ ఆకుల మల్లేష్,, మాజీ ఎంపిటిసి మాచర్ల ప్రభాకర్, రాష్ట్ర నాయకులు బత్తోజు ద్రోణాచారి, జిల్లా నాయకులు నా రోజు హరినాథ్, సీనియర్ నాయకులు తోటకూరి మనోహర స్వామి, చిట్టి రెడ్డి మల్లారెడ్డి, ఎండి పాషా, ఎండి యాకూబ్, ఎండి జానీ మియా, పెద్ది రాకేష్ రెడ్డి, రూప్ సింగ్, రాజేశ్వరరావు, రాజ్ కుమార్, డెంగు సిద్ధార్థ, జన్ను సతీష్, కుక్కల సంపత్, కట్ల గణపతి, బొమ్మ కంటి రమేష్, జిల్లా యూత్ అధికార ప్రతినిధి సురేష్ రేణి కుంట్ల, జిల్లా యూత్ వింగ్ నాయకులు చోటు మొహమ్మద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలకు దూరంగా ఉండండి

**వాజేడు ఎస్సై సతీష్**

ప్రభాతవార్త వాజేడు




తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా సోమవారంఅనగా వాజేడు మండలం లో మాదక ద్రవ్యాల వినియోగం, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, మాదక ద్రవ్యాల విక్రయాల పై వ్యతిరేకంగా వాజేడు నుంచి నాగారం వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ కార్యక్రమంలో వాజేడు పోలీస్ స్టేషన్ ఎస్సై జక్కుల సతీష్,పోలీస్ స్టేషన్ సిబ్బంది, గ్రామంలో గల యువత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వాజేడు మండలంలో గంజాయి వ్యాప్తిని పూర్తిగా అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, మండలం వ్యాప్తంగా గంజాయి వినియోగం, రవాణా, విక్రయాలపై కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేయడంతో పాటు తనిఖీలు కూడా నిర్వహిస్తున్నామని ఎస్సై తెలిపారు.యువతను గంజాయి వంటి మాదక ద్రవ్యాల నుంచి దూరంగా ఉంచేందుకు అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామని తెలిపినారు.ప్రజలు కూడా పోలీసులకు సహకరించి, ఎక్కడైనా గంజాయి విక్రయాలు లేదా వినియోగం జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారాన్ని అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ యాకుబ్ పాషా, సివిల్ మరియు సిఆర్పిఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

# గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలి

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::



గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని జిల్లా గో సేవ ప్రమక్ రామగిరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని తాహ సిల్దార్ కార్యాలయానికి చేరుకొని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గోవుల అక్రమ రవాణా చేసే వారిని కఠినంగా శిక్షించాలని, గో పోషణ చేసే వారిని ప్రోత్సహిస్తూ, ప్రతి ఇంటికి ప్రభుత్వం ఒక దేశవాళీ గోవును ఉచితంగా అందజేయాలని, అలాగే గో ఆధారిత వ్యవసాయం చేసే విధంగా శిక్షణ ఇవ్వాలని, పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాహసిల్దార్ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో చింతి రెడ్డి రమణారెడ్డి, మేకల రాజేష్, దున్నపోతుల సహదేవ్, బండారి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# మల్లంపల్లి మండలంలో పెట్రోల్, డీజిల్ కొరత

**బంకుల వద్ద వాహనాల బారులు**

మల్లంపల్లి,ప్రభాతవార్త:

ములుగు జిల్లా మల్లంపల్లి మండలంలో పెట్రోల్, డీజిల్ కొరత తీవ్రంగా కనిపిస్తోంది. మండల వ్యాప్తంగా పలు పెట్రోల్ బంకుల్లో ఇంధన నిల్వలు తగ్గిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని బంకుల్లో పూర్తిగా పెట్రోల్, డీజిల్ లేకపోవడం వల్ల ద్విచక్ర వాహనాలు, కార్లు, లారీలు బంకుల వద్ద బారులు తీరాయి. మరికొన్ని చోట్ల పెట్రోల్ ఉన్నప్పటికీ డీజిల్ లేకపోవడంతో డీజిల్ వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇంధన కొరత సమాచారం తెలిసిన వెంటనే మండలంలోని ప్రజలు పెట్రోల్ బంకుల వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. కొందరు వాహనదారులు భవిష్యత్తు అవసరాల కోసం క్యాన్లు, డ్రమ్ముల్లో పెట్రోల్ నిల్వ చేసుకునేందుకు ప్రయత్నించడం కనిపించింది. ఈ పరిస్థితి కొనసాగితే రవాణా వ్యవస్థపై ప్రభావం పడే అవకాశం ఉందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఇంధన సరఫరాను సక్రమంగా అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

# శ్రీహేమాచల క్షేత్రంలో అంకురార్పనతో బ్రమ్మో త్సవాలతో ప్రారంభం

మంగపేట ఏప్రిల్27, ప్రభాత వార్త.

మంగపేట మండలంలోని మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ నెల 27 నుండి మే 6 వ తేది వరకు పది రోజుల పాటు జరగనున్న శ్రీ లక్ష్మీ నరసింహ బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి.ప్రతీ సంవత్సరం ఇక్కడకు భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ అర్చకులు, మల్లూరు శ్రీలక్ష్మీ నర్సిహస్వామి పూజారులు అమరవాది మురళీ కృష్ణమాచార్యులు, వారి బృందం, శ్రీ హేమాచల



లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు ముక్కామల రాజశేఖర శర్మ, అర్చకులు కారంపూడి పవనా కుమారా చార్యులు, ఈశ్వర చంద్ శర్మ, ముక్కామల వేంకట నారాయణ శర్మ అనిపెద్ది రాజీవ్ నాగ శర్మ,తదితరుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు విష్వక్సేన పూజ, భగవత్ పుణ్య హవాచన, రక్షాభంధనం, రుత్విక్ వరణం, ఉత్సవ మూర్తులకు స్నాపనం, తిరుమంజనం, అంకురార్పణ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వాహణాధికారి ఎం.వీరాస్వామి, ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఇబ్బందిపెడితే సహించేది లేదు



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జిల్లాలో యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరగాలని, రైతులకు ఇబ్బందులు కలిగితే అందుకు కారణమైన వారిపైచర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో జరుగుతున్న ధాన్యంకొనుగోలు ప్రక్రియ మీద సోమవారం మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వ్యవసాయ, ఐకేపీ, సివిల్ సప్లై, రవాణ, మార్కెటింగ్ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా రివ్యూ నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి అయ్యేంతవరకు సంబంధిత అధికారులు అలర్ట్ గా ఉండాలని, అలసత్వం, నిర్లక్ష్యం వహించి రైతులకు ఇబ్బందులు ఏర్పడే పరిస్థితులను కలిగిస్తే సహించేది లేదని కలెక్టర్ స్పష్టంచేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బెన్ షాలోం, జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని, సివిల్ సప్లై డిఏం హతీరామ్, జిల్లా రవాణాశాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, జిల్లా మార్కెటింగ్ అధికారి రామ కృష్ణ, ఇన్‌చార్జి డీఆర్‌డీఓ నూరోద్దీన్, ఇంచార్జి డీసీఎస్ఓ పావని తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ సర్వేలో ఎన్యుమరేటర్ల పాత్రే కీలకం
## తహశీల్దార్ తిరుమలగిరి కరుణాకరరెడ్డి



**తల్లాడ, ఏప్రిల్ 27, ప్రభాతవార్త**

కేంద్ర ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన డిజిటల్ సర్వేలో ఎన్యుమరేటర్ల పాత్రే కీలకం అని తహశీల్దార్ తిరుమలగిరి కరుణాకరరెడ్డి అన్నారు. స్థానిక రైతు వేదికలోమొదటి దశ ఎన్యుమరేటర్లకు, సూపర్‌వైజర్లకు మూడు రోజుల పాటు శిక్షణా కార్యక్రమాన్ని ఎంపిడిఓ ఏ. శ్రీధర్‌రాజు, ఎంఈఓ ఎన్ దామోదర ప్రసాద్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ డిజిటల్ సర్వేను ప్రామాణికంగా తీసుకుని ప్రభుత్వం పకట్బంధీగా సర్వే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, ఒక్కో ఎన్యుమేటర్‌కు 200 నుండి250 గృహాల్లో పేపర్‌లెస్ సర్వేకు శ్రీకారం చుట్టిందని, ఏడుగురు ఎన్యుమరేటర్లకు ఒక సూపర్‌వైజర్ పర్యవేక్షిస్తారని, శిక్షణలో నేర్చుకున్న అంశాలను సర్వేలో సమర్ధవంతంగా చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఓ మధు తదితరులు పాల్గొన్నారు.

## ఫెర్టిలైజర్, పెస్టిసైడ్స్ అసోసియేషన్ బంద్ విజయవంతం



**తల్లాడ, ఏప్రిల్ 27, ప్రభాతవార్త**

తెలంగాణ ఫెర్టిలైజర్, పెస్టిసైడ్స్ అసోసియేషన్ రాష్ట్ర బంద్ పిలుపు మేరకు తల్లాడలో బంద్ విజయవంతమైంది. తల్లాడ మండల చరిత్రలో ఫెర్టిలైజర్ అసోసియేషన్ వారు తొలిసారి రోడ్డెక్కారు. ఎరువుల ఉత్పత్తిదారుల సరఫరాపై రవాణా ఛార్జి ఇవ్వాలని, లింక్ ప్రొడక్ట్ లేకుండా ఎరువులు సరఫరా చేయాలని డిమాండ్ చేస్తున్న అసోసియేషన్ నాయకులు మొన్నటి వరకు లింక్ ప్రొడక్టును ప్రోత్సహించి ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించడంతో రోడ్డెక్కడం గమనార్హం. ఈ సందర్బంగా దుకాణాలు మూసివేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో నంబూరి మోహన్‌రావు, రేగళ్ళ పుల్లారెడ్డి, దగ్గుల నారాయణరెడ్డి పాల్గొన్నారు.

## బైక్‌పై నుంచి పడి మహిళకు గాయాలు

**చిల్పూర్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :**

బైక్‌పై నుంచి పడి మహిళకు గాయాలైన సంఘటన సోమవారం నెలకొంది. సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి..చిల్పూర్ మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన గుండెబోయిన సమ్మక్క (55) వ్యవసాయ పొలానికి వెళ్లుతున్న క్రమంలో బైక్ అదుపుతప్పడంతో దానిమీదనుంచి సమ్మక్కకిందపడగా ప్రమాదంలో కాలుకు తీవ్రగాయాలు అయ్యాయి. స్థానికులు 108కు సమాచారం అందించగా స్పందించిన సిబ్బంది ఘటనా స్థలానికిచేరుకుని గాయపడిన మహిళకు ప్రాథమిక చికిత్స నిర్వహించి ఎంజీఎంకు తరలించారు.

## ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం



**తరిగొప్పుల, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :**

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు తరిగొప్పుల మండలకేంద్రంలో బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు పింగిలి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మండలకేంద్రంలో పార్టీజెండా ఎగరవేసి అందరికి శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రజల బాగును విస్మరించిన కాంగ్రెస్ పార్టీకి చరమగీతం పాడి బిఆర్ఎస్‌కు పట్టం గట్టడం ఖాయమన్నారు. కార్యక్రమంలో పార్టీ అధికార ప్రతినిధి చిలువేరు లింగం, సర్పంచ్ కుర్రే మల్లయ్య, ఏఎంసీ మాజీ డైరెక్టర్ వంగ రామరాజు గౌడ్, బి.ఆర్.ఎస్. జిల్లా సీనియర్ నాయకుడు ఏడెల్లి శ్రీనివాస్ రెడ్డి, సోలిపూర్ సర్పంచ్ దండెంశ్రీనివాస్, దామెర ప్రభుదాస్, అంకం రాజారాం, తాళ్లపల్లి పోచయ్య, చింతల జైపాల్, సుంకరి కనకరాజు, మాజీ సర్పంచ్ బుచ్చిరాజు యాదవ్ , సుంకరి రాజయ్య, మాజీ ఎంపీపీ నుకాల కృష్ణమూర్తి, మల్యాల సుధీర్, భోగం శ్రీనివాస్, చెన్నూరు సంజీవ్, ఏదునూరి నరసింహులు, సుంకరి రవి, ఆవుల సంపత్, సుంకరి యాదగిరి, బుర్రగోని మహేందర్ గౌడ్, దామర మైకేల్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన గులాబీ జెండా



**రఘునాథపల్లి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :**

2001 ఏప్రిల్ 27న కేసీఆర్ ఎగురవేసిన గులాబీ జెండా నేడు తెలంగాణ ప్రగతి, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందని మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్, బీఆర్ఎస్ పార్టీ మండల కోఆర్డినేటర్ ముసిపట్ల విజయ్ అన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం రఘునాథపల్లి మండలకేంద్రంలో మండల యూత్ అధ్యక్షులు దుబ్బాక హరీష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముసిపట్ల విజయ్ హాజరై బీఆర్ఎస్ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు గూడ కిరణ్ కుమార్, బొల్లంరాజీవ్. శాగఆశోక్, మాజీ మార్కెట్ డైరెక్టర్ నూనెముంతలా యాకస్వామి. నియోజకవర్గ బీసీ సెల్ కోఆర్డినేటర్ లోక్కుంట్ల సృజన్, ఉప సర్పంచ్‌లు ఎడ్ల బాలరాజు, ధ్యావరా యాకయ్య, బాల్నే శ్రీనివాస్, మండల నాయకులు ముప్పిడి శ్రీనివాస్. ఎస్సీసెల్ మండలఅధ్యక్షులు ముక్క పర్శరాములు, వార్డ్ సభ్యులు బాలబొయిన శ్రీనివాస్, కడారి సురేష్, ముప్పిడి సాంబ, జీడికంటి నాగరాజు, ప్రసాద్, పెద్దగోని రాజు, బాల్నే పర్శరాములు, దుబ్బాక నర్సింహులు, నూనె రాజు పెద్దగోని రాకేష్, బోయిని యాదగిరి, అల్ల రవి, కంటది రోహిత్, చెరుకు ఆజయ్. తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు వేయించిన సర్పంచ్‌ను సన్మానించిన రైతులు



**నర్మెట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :**

వ్యవసాయబావుల వద్దకు సరైన రోడ్డు సౌకర్యములేక ఆగాపేట రైతులు గత కొంతకాలంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పండించిన పంటలను మార్కెట్‌కు తరలించాలన్న నిత్యంబావుల వద్దకు వెళ్లాలన్న ఎంతో ఇబ్బందికరంగా మారిందని సర్పంచ్ డాక్టర్ పగిడిపాటి రాజుకు వివరించారు. దీంతో తక్షణమే స్పందించిన ఆయన గుంతల మయంగా మారిన రోడ్డును సొంత నిధులతో సోమవారం మరమ్మత్తులు చేయించారు. కాగా, సర్పంచ్‌తోపాటు చర్యతీసుకుని సహకరించిన బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మేడబోయిన రాజును రైతులు సోమవారం సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు నక్క సుధాకర్, గౌరబోయిన రాజు, మార్క నారాయణ, వెంకటేష్, అంజి, స్వామి, మెరుగుశేఖర్, యాదగిరి, గోగు చిన్నగట్టయ్య, ఆంజనేయులు, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనులు ప్రారంభించిన సర్పంచ్



**చిల్పూర్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :**

చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామసర్పంచ్ నీల కర్ణాకర్ సోమవారం ఉపాధిహామీ పనులు ప్రారంభించారు. ఈసందర్భంగా సర్పంచ్ కర్ణాకర్ మాట్లాడుతూ వేసవికాలం ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామపంచాయతీ తరపున ఓఆర్ఎస్‌లు, తాగునీటి సౌకర్యం అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో వార్డ్ సభ్యులు ఫంగ రవిబాబు, జొన్నల స్వరూప, తొండూరు భవాని, గ్రామనాయకులు ఇరుగు బాబు, ఫీల్డ్ అసిస్టెంట్ అకోజు రాజు, గంగరబోయిన లింగం, బొల్లు వెంకటాద్రి పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం



**చిల్పూర్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :**

చిల్పూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈమేరకు చిల్పూర్ మండలంలో పార్టీ జిల్లా నాయకులు కేశిరెడ్డి రాకేష్‌రెడ్డి, ఉద్యమకారుడు, సీనియర్ నాయకులు జనగాం యాదగిరి ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉద్యమకారులు చింతకుంట్ల జగన్‌రెడ్డి, పర్సి రంగన్న, మాజీసర్పంచ్ లింగారెడ్డి, ఇల్లందుల సుదర్శన్, మార్కెట్ మాజీ డైరెక్టర్ రంగుహరీష్, గడ్డమీది వెంకటస్వామి, క్రాంతికుమార్, శాగ వెంకటేశ్వర్లు, సమ్మయ్య, మాచర్ల ప్రవీన్, చిల్పూర్ ఉపసర్పంచ్ రంజిత్, మహేందర్, రాజ్‌మహ్మద్, నారగోని రవిచంద్ర, రాజు, రాజయ్య, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# బాలల సంరక్షణ - మహిళా సంక్షేమమే లక్ష్యం

-బాల్య వివాహాలు, డ్రగ్స్ రహిత సమాజం కోసం నడుం బిగించాలి..

-జిల్లా అదనపు కలెక్టర్ పడాల అశోక్ కుమార్

-జిల్లాలో మే 2 వరకు 'చిల్డ్రన్స్ వీక్' వేడుకలు..

-ఐడీఓసీలో ఘనంగా 'చిల్డ్రన్స్ వీక్' వాల్‌పోస్టర్‌ల ఆవిష్కరణ...

ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

జిల్లాలో బాలల సంరక్షణ, మహిళా శ్రేయస్సు, యువతలో యాంటీ డ్రగ్స్ కు వ్యతిరేకంగా అవగాహన పెంపు లక్ష్యంగా 27నుండి మే 2 వరకు జిల్లా స్థాయి కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖ


చిల్డ్రన్స్ వీక్ ప్రతులను ఆవిష్కరిస్తున్న జిల్లా అధికారులు

ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ వీక్ కార్యక్రమం వాల్ పోస్టర్లు ఆవిష్కరించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు, పిల్లలు, యువత సంక్షేమం కోసం పలు విభాగాలు సమన్వయంతో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. బాల్య వివాహ నిషేధ చట్టం, పోక్సో చట్టం, బాల కార్మిక నిషేధ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. 28.04.2026న మండల స్థాయిలో టీనేజ్ గర్భధారణ, పారిపోయే కేసులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడతాయన్నారు. ఇందులో ఆరోగ్య, న్యాయ అవగాహనతో పాటు కౌన్సెలింగ్ కార్యక్రమాలు కూడా ఉంటాయని తెలిపారు. 29.04.2026న సైబర్ భద్రతపై ఐడిఓసిలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులకు సురక్షిత ఇంటర్నెట్ వినియోగంపై సూచనలు అందించబడతాయని అన్నారు. 30.04.2026న అనాథ మరియు సంరక్షణ అవసరమున్న పిల్లల గుర్తింపుకు మండల స్థాయిలో సర్వే నిర్వహించబడుతుందని, జువెనైల్ జస్టిస్ చట్టం కింద చర్యలు, పిల్లల రక్షణ విధానాలపై అవగాహన కల్పించబడుతుందని తెలిపారు. 01.05.2026న ఐడిఓసి కార్యాలయంలో దత్తత మరియు ఫోస్టర్ కేర్ పై అవగాహన కార్యక్రమం, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయబడుతుందని అన్నారు. 02.05.2026న జిల్లా కేంద్రంలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన ర్యాలీ, విద్యార్థులకు ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. జిల్లా ప్రజలు ఈ చైల్డ్ వీక్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని బాలల సంరక్షణ, మహిళా సాధికారత, యువత అభివృద్ధికి సహకరించాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఏఎస్పి నరేష్ కుమార్, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి మల్లేశ్వరి, వైద్య శాఖ అధికారి డాక్టర్ చల్లా మధుసూదన్, విద్యాశాఖ అధికారి ముద్రమళ్ల రాజేందర్, ఆర్డిఓ హరికృష్ణ, మహిళా సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ కార్మికులను, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

కనీస వేతనం అమలు చేయాలి

సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్

గోవిందరావుపేట ప్రభాతవార్త.

మండల పరిధిలో ఉన్న 18 గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రత్నం రాజేందర్ డిమాండ్ చేశారు. సోమవారం గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు గోవిందరావుపేట మండల విస్తృతస్థాయి సమావేశం గోవిందరావుపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో దుస్సా సతీష్ అధ్యక్షతన జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా రాజేందర్ హాజరై మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయతీ కార్మికులకు కనీస వేతనం అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందాయని విమర్శించారు. అనేక సంవత్సరాలుగా గ్రామాలకి సేవలు అందిస్తూ, పారిశుద్ధ్య నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్న పంచాయతీ కార్మికుల్ని పాలకులు విస్మరించడం సోషనీయమని అన్నారు. చాలీచాలనీ వేతనాలతో దుర్భర జీవితం గడుపుతున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం 26000 చెల్లించాలని ప్రతి కార్మికునికి రెగ్యులరైజ్ చేయాలని, ఈఎస్ఐ,పిఎఫ్, పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మిక సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీ ఎన్నుకున్నారు... గ్రామపంచాయతీ కార్మికుల నూతన కమిటీ ఎన్నిక... గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ సిఐటియు అనుబంధ యూనియన్ గోవిందరావుపేట మండల అధ్యక్షులుగా దుస్స సతీష్, ప్రధాన కార్యదర్శిగా గరుగు ఐలయ్య, కోశాధికారిగా సంజీవరెడ్డి,సోషల్ మీడియా ఇన్చార్జి సురారపు రాజు , ఉపాధ్యక్షులు గొట్టిపర్తి సీతారాములు, సప్పిడి నరసమ్మ,ఎండి అబీబ్ ఖాన్, కార్యదర్శులుగా బానోతు శశి కుమార్, సమ్మయ్య కమిటీ సభ్యులుగా నాగేష్ జన్ను సమ్మక్క, జిమ్మిలాల్, లక్ష్మీ ≀నారాయణ, నరసమ్మ , విజయకుమారి, తదితరులని ఎన్నుకోవడం జరిగింది



## ఘనంగా బి ఆర్ ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

చిట్యాల, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :



మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో పార్టీ 26 వ వార్షికోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పార్టీ జెండాను టౌన్ అధ్యక్షుడు బుర్ర శ్రీధర్ ఆవిష్కరించారు. కార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షులు అల్లం రవీందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భారత రాష్ట్ర సమితి పార్టీ ని 2001, ఏప్రిల్ 27న మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ స్థాపించడం జరిగిందని గుర్తు చేశారు, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం కోసం, తెలంగాణ ప్రాంత ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, నిధులు, నీళ్లు, నియామకాల సాధన కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాణ త్యాగానికి సిద్ధపడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని చెప్పారు. ఆ రోజుల్లో తెలంగాణ ప్రజల సమస్యలు, ఆశయాలు, స్వాభిమానం కోసం ఒక శక్తివంతమైన ఉద్యమం అవసరమైందనీ,ఆ అవసరాన్ని గుర్తించిన కెసిఆర్ అప్పట్లో తెలంగాణ రాష్ట్ర సమితి అనే పేరుతో ప్రారంభమైన ఉద్యమం, లక్షలాది మంది ప్రజలను ను కదిలించిందని గుర్తు చేశారు. అనేక త్యాగాలు, పోరాటాలతో చివరకు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత కెసిఆర్ కు దక్కుతుందని స్పష్టం చేశారు. ప్రజలకు ఈ సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో యూత్ మండల అధ్యక్షుడు తౌటం నవీన్, జిల్లా, మండల నాయకులు చింతల రమేష్, మాజీ ఏఎంసీ డైరెక్టర్ చిలుముల రమణాచారి,,కైలాపూర్ సర్పంచ్ కొడారి ఓదెలు,చల్లగరిగే మాజీ సర్పంచ్ నోముల నాగరాజు,జూకల్ మాజీ ఎంపీటీసీ జంబుల తిరుపతి,టౌన్ ప్రధాన కార్యదర్శి మేడిపల్లి శ్రీనివాస్,సాద మల్లయ్య, నాయకులు కాట్రేవుల కుమార్, జన్నె యుగేందర్,పిట్టల రాజమోళి,ఆరేపల్లి సమ్మయ్య,కట్కూరి రాజేందర్,పుల్ల శైలేందర్,పుల్ల సతీష్,చేరి రవీందర్,రాయిని శ్రీకాంత్, మైదం కరుణ,మూసాపురి రవీందర్,యూత్ నాయకులు గుండా సురేష్, వేముల హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు

తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం,

సంతోషం బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం

బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు

తుమ్మ మల్లారెడ్డి

ప్రభాతవార్త ఏటూర్ నాగారం ఏప్రిల్ 27:



బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్ నందు గల తెలంగాణ తల్లి విగ్రహం వద్ద పార్టీ నాయకులు కార్యకర్తలు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి పార్టీ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుడు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం సంతోషం బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం అని కొనియాడారు .పార్టీ స్థాపన ఒక చారిత్రక అవసరం ఆనాడు తెలంగాణలో చీకట్లు అలుముకున్న వేళ, గమ్యం తెలియని పరిస్థితుల్లో కేసీఆర్ ధైర్యంగా అడుగు ముందుకు వేశారు. పదవులను గడ్డిపోచలా త్యాగం చేసి, కేవలం తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం కోసం పార్టీని స్థాపించారు. ఖితెలంగాణ వస్తుందా?ఖి అని అందరూ అనుమానపడ్డ వేళ, ఒంటిచేత్తో ఉద్యమాన్ని నడిపి జెండా పాతిన ధీరుడు మన కేసీఆర్."సంకల్ప బలం:పార్టీ స్థాపించిన రోజు ఆయన పడ్డ కష్టం, చూపిన పట్టుదలే ఈరోజు మనల్ని ఈ స్థాయిలో నిలబెట్టింది. కేసీఆర్ తలచుకుంటే ఏదైనా సాధ్యమే అని నిరూపించారు. నాడు పార్టీని స్థాపించి ఉద్యమాన్ని ఎలా గెలిపించారో, నేడు అభివృద్ధిలో కూడా తెలంగాణను అగ్రస్థానంలో నిలబెట్టార ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నూతి కృష్ణమూర్తి ,సప్పిడి రామ్ నరసయ్య, కునూరు అశోక్ గౌడ్, వలీ బాబా, కా జా పాషా, కుమ్మరి చంద్రబాబు, గండేపల్లి నర్సయ్య,, కిరణ్, నాగేష్, వార్డు సభ్యులు అంగాల వీరన్న నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అడ్వాన్స్ కరాటే ట్రైనింగ్ క్యాంప్ పలువురు విద్యార్థులను అభినందించిన కుంజ సూర్య

ప్రభాతవార్త ఏటూరునాగారం ఏప్రిల్ 27:

ములుగు జిల్లా కరాటే అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎండి అబ్బు ఆధ్వర్యంలో, టి టి డబ్ల్యూ ఆర్ ఈ ఎస్ గర్ల్స్ జూనియర్ కాలేజీ ఏటూరునాగారం ఆవరణలో అడ్వాన్స్ కరాటే ట్రైనింగ్ క్యాంప్‌ను ఏప్రిల్ 25 నుండి 28, 2026 వరకు నిర్వాహకులు నిర్వహిస్తున్నారు. ఈ శిబిరంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణతో పాటు అడ్వాన్స్ స్థాయి కరాటే నైపుణ్యాలను బోధిస్తున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ములుగు జిల్లా కరాటే అసోసియేషన్ అధ్యక్షులు కుంజ సూర్య సోమవారం హాజరై మాట్లాడుతూ, ఇలాంటి శిబిరాల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణతో పాటు ఆత్మవిశ్వాసం పెంపొందిస్తుందని, భవిష్యత్తులో జరగబోయే వివిధ క్రీడా పోటీలలో విద్యార్థులు చురుకుగా పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పథకాలు సాధించేందుకు తోడ్పాటు అందిస్తుందని ఆకాంక్షి ంచారు . అనంతరం సీఎం కప్‌లో పథకాలు సాధించిన విద్యార్థులను సన్మానించి అభినందించారు. ములుగు జిల్లా పేరును రాష్ట్ర స్థాయిలో నిలబెట్టినందుకు వారికి ప్రత్యేక ప్రశంసలు తెలిపారు. జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాఠశాల స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ నాయకులు ఈర్స వడ్ల వెంకన్న, గుడ్ల దేవేందర్ (జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి), చిటమట రఘు, వసంత శ్రీనివాస్ యాదవ్, సుమన్ రెడ్డి (నియోజకవర్గ యూత్ నాయకులు) మరియు కాంగ్రెస్ నాయకులు , ములుగు జిల్లా కరాటే మాస్టర్స్ తదితరులు హాజరయ్యారు .



# దేశానికే దిక్సూచి బీఆర్ఎస్ పార్టీ

### ఇనుగుర్తి లో ఘనంగా ఆవిర్భావ సంబరాలు

*ఇనుగుర్తి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:*

తెలంగాణ అస్తిత్వానికి ఆయువుపట్టు, దేశానికే దిక్సూచి బీఆర్ఎస్ పార్టీ అని మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి అన్నారు. పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఇనుగుర్తిలోని అంబేద్కర్ సెంటర్‌లో గ్రామ పార్టీ అధ్యక్షుడు బేతమల్ల చంద్రయ్య ఆధ్వర్యంలో గులాబీ



జెండా ఎగురవేసి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలోనే రాష్ట్ర సాధన, పదేళ్ల ప్రగతి సాధ్యమైందని కొనియాడారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కుతంత్రాలు చేసినా బీఆర్ఎస్‌ను ఏమీ చేయలేరని, ప్రజలే వారికి త్వరలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. అనంతరం గ్రామ అధ్యక్షుడు చంద్రయ్య మాట్లాడుతూ పార్టీకి కార్యకర్తలే బలమని, అక్రమ కేసులు, రాజకీయ కక్షలకు భయపడాల్సిన అవసరం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వంద రోజుల మోసం బయటపడిందని, రైతులు, పేదల పక్షాన పోరాడేందుకు శ్రేణులు సమరానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి గండు నాగన్న, నాయకులు దార్ల రామ్మూర్తి, పింగళి శ్రీనివాస్, గాద్దుల రాజాలు, గుండ్రపల్లి దేవేందర్, వార్డు సభ్యులు వేముల శ్రీనివాస్, రహీం, మల్లెపాక రమేష్, బూర రజనీకాంత్, రవీందర్, పెండ్లి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నముప్పారంలో ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు

### రాష్ట్రంలో మళ్ళీ బీఆర్ఎస్ దే అధికారం: బీఆర్ఎస్ నేతలు

*ఇనుగుర్తి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:*

ఇనుగుర్తి మండలం చిన్నముప్పారంలో బీఆర్ఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నాయకులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం రాజీవ్ సెంటర్ వద్ద గ్రామ పార్టీ అధ్యక్షుడు నామాల మహేష్ గులాబీ



జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాయిలి భవాని శేఖర్ మాట్లాడుతూ తెలంగాణ సాధనే లక్ష  ్యంగా ఆవిర్భవించిన బీఆర్ఎస్ తన పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపిందని, కేసీఆర్ మార్గదర్శకత్వంలో, బానోత్ శంకర్ నాయక్ సహకారంతో గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని అన్నారు. ఇదే వేదికపై కాంగ్రెస్ పార్టీకి చెందిన కాలేరు రాజేందర్ బీఆర్ఎస్‌లో చేరగా, నాయకులు ఆయనకు గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి ఆది చందు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ గుండా వెంకన్న, మాజీ సర్పంచ్ దర్శనం బిక్షపతి, ఉపసర్పంచ్ మల్లం ఐలయ్య, వార్డు సభ్యులు సాయికుమార్, కట్ల అనిల్, పద్మ, లక్ష్మి  ్మ, సుమన్, గంగాధర్, సోషల్ మీడియా ఇంచార్జ్ వెంకటేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా బారాసా ఆవిర్భావ దినోత్సవం.......

*కేసముద్రం ఏప్రిల్ 27 ప్రభాత వార్త.......*

మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో బారాస ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం ఉప్పరపల్లి బి .ఆర్.ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు మంచాల యాకరాజ్యం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర



సాధనకై ఏర్పడిన పార్టీ బారసా అని తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ పాలనలో దేశంలోనే అగ్రస్థానం నిలిపారని బారాస పార్టీ తెలంగాణ ప్రజల సొంత పార్టీ అని రాబోయే ఎన్నికల్లో బారాస పార్టీ ఘన విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని కేసీఆర్ ముఖ్యమంత్రి అయి తెలంగాణ రాష్ట్ర ప్రజల కష్టాలు తొలిగిపోవాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీలు ఇవ్వడం తప్ప ఏ ఒక్కటి నెరవేర్చలేదని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెబుతారని అన్నారు ఈ కార్యక్రమంలో ఉప్పరపల్లి గ్రామ సర్పంచ్ ఏర్పుల సునీత కుమారస్వామి ఉప సర్పంచ్ ఆవుల ఐలయ్య మాజీ సర్పంచ్ ఎల బోయిన సారయ్య సంకు శ్రీనివాస్ రెడ్డి గోపి రాజు శివలింగాచారి మద్ది దేవేందర్ సందీప్ సాయిబాబా వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# డీజిల్ కోసం బంక్‌కు పోటెత్తిన జనం

### పరిస్తితిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

*ఇనుగుర్తి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:*

ఇనుగుర్తిలోని భారత్ పెట్రోల్ బంక్‌కు సోమవారం నాడు డీజిల్ ట్యాంకర్ చేరుకోవడంతో వాహనదారులు, రైతులు ఒక్కసారిగా ఎగబడ్డారు. గత కొద్ది



రోజులుగా డీజిల్ మరియు పెట్రోల్ కొరత తీవ్రంగా ఉండటంతో, స్టాక్ వచ్చిందనే సమాచారం తెలుసుకున్న జనం బంక్ వద్దకు భారీగా చేరుకున్నారు. క్యూలైన్లు పాటించకపోవడంతో వాహనదారుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుని ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. తోపులాట జరిగే ప్రమాదం ఉందని గ్రహించిన స్థానిక ఏఎస్ఐ, పోలీసు సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని పరిస్థితిని చక్కదిద్దారు. ఎవరూ ఆందోళన చెందవద్దని సూచించి, వాహనదారులను క్రమబద్ధీకరించి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తమ పర్యవేక్షణలోనే డీజిల్ పంపిణీ చేయించడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### రాము తండా సర్పంచ్ భూక్య మీటూ నాయక్ రాము తండాలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

*ఇనుగుర్తి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:*

రైతులు పండించిన ప్రతి గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతు సంక్షేమమే ప్రథమ కర్తవ్యమని రాముతండా సర్పంచ్ భూక్యా మీటు నాయక్ అన్నారు. సోమవారం రాముతండాలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. వాస్తవానికి ఈ కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే ప్రారంభించాల్సి ఉండగా, అనివార్య కారణాలతో ఆయన హాజరుకాలేకపోయారు. అయితే రైతులకు ఆరబోసిన ధాన్యంతో ఎలాంటి ఇబ్బంది కలగకూడదన్న ఎమ్మెల్యే ఆదేశాల మేరకు సర్పంచ్ మీటు నాయక్ తక్షణమే ఈ కేంద్రాన్ని అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తూకం, గిట్టుబాటు ధర విషయంలో రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షి  స్తారని భరోసా ఇచ్చారు. అనంతరం అధికారులతో కలిసి కొనుగోలు ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి సర్పంచ్ తమ్మడపల్లి కుమార్, ఎంపీడీఓ పార్థసారథి, సీఈఓ, ఉప సర్పంచ్ ఈర్లు నాయక్, నాయకులు జి.రాజేందర్, ఇస్లావత్ వెంకన్న, గంజి రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చిన్నాల కట్టయ్య, భూక్యా దాస్య, ఇస్లావత్ హనుము, తండా వాసులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# నూతన లాల్ బహుదూర్ స్పోర్ట్స్ క్లబ్ ఏర్పాటు

*కేసముద్రం ఏప్రిల్ 27 ప్రభాతవార్త.......*

మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో నూతనంగా లాల్ బహుదూర్ స్పోర్ట్స్ క్లబ్ ను ఉప్పరపల్లి లాల్ బహుదూర్ స్కూల్ కరస్పాండెంట్ జోగు డాంగయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జోగు గంగయ్య



మాట్లాడుతూ పిల్లలు చదువులోనే కాకుండా క్రీడలు రాణించి అనేక ఉద్యోగాలు పొందవచ్చునని అన్నారు నేటి యువత చెడు మార్గంలో వెళుతూ గంజాయి సిగిరెట్ మత్తుకు బానిసై జీవితాలు నాశనం చేసుకుంటున్నారని అన్నారు. పిల్లలకు తల్లిదండ్రులు సెల్ ఫోన్ ఇవ్వరాదని పిల్లలకు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని కలిగిస్తాయని క్రీడల వల్ల ఇలాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉంటారని అన్నారు. యువత మంచి మార్గంలో నడవడానికి లాల్ బహుదూర్ స్పోర్ట్స్ క్లబ్ ని స్థాపించామని దీనివల్ల ఆరోగ్యంగా ఉండడమే కాకుండా మంచి స్నేహాన్ని కూడా పెంపొందించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు ఎల్లబోయిన శ్రీనివాస్ చాగంటి రాములు పరకాల మురళి రమేష్ రాజేందర్ చందు ఆవుల రాకేష్ ఏ సల్ల జ్ఞాన్ దీప్ రాకేష్ రఘు వర్షిత్ పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### కొనుగోలు కేంద్రం ప్రారంభ కార్యక్రమంలో సర్పంచ్ చెడుపాక సుజాత యాకయ్య

*ఇనుగుర్తి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:*

రైతులు దళారులను ఆశ్రయించి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ చెడుపాక సుజాత యాకయ్య సూచించారు. ఐకేపీ నెల్లికుదురు ఆధ్వర్యంలో చిన్ననాగారానికి చెందిన రాజమాత గ్రామైక్య సంఘం ద్వారా మీట్యా తండా పరిధిలోని లైన్ తండా వద్ద ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఏపీఎం నరేంద్ర కుమార్‌తో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు వడ్లను నిబంధనల ప్రకారం బాగా ఆరబోసుకుని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ, పంటలకు మద్దతు ధరతో పాటు బోనస్ అందిస్తూ రైతులకు పూర్తి అండగా నిలుస్తోందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తుమ్మనపల్లి సతీష్ చారి, పంచాయతీ కార్యదర్శి శేఖర్, మాజీ ఉపసర్పంచ్‌లు నాయిని కొమురయ్య యాదవ్, భూక్య రాములు, నాయకులు రవి నాయక్, యాకుబ్ రెడ్డి, సీసీలు పద్మ, సోమయ్య, పుల్లయ్య, గాయపు విజయలక్ష్మి  ్మ, వీవో అధ్యక్షురాలు గుడాల కవిత, కార్యదం^్శులు శీలం పద్మ, గుండాల యమున, సెంటర్ ఇన్‌చార్జీలు నాయిని కోమల త, బైరు, కంప్యూటర్ ఆపరేటర్ నరేష్, తదితర రైతులు



# రెండు సంవత్సరాలుగా తప్పించుకు తిరుగుతున్న నిందితుడు అరెస్ట్.

### టౌన్ ఏసిపి రమణమూర్తి.

*ఖమ్మం క్రైమ్, ప్రభాత వార్త.*

లోన్లు ఇప్పిస్తానంటూ పలువురు నుంచి చెక్కులు తీసుకొని నగదును తమ సొంత అకౌంట్లోకి మార్చుకుని మోసాలకు పాల్పడిన ఓ వ్యక్తి బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అతనిపై కేసు నమోదు చేయగా రెండు సంవత్సరాలుగా తప్పించుకు తిరుగుతున్న సదరు నిందితుడిని ఖమ్మం పోలీసులు సోమవారం అరెస్టు చేసినట్లు టౌన్ ఏసిపి రమణమూర్తి తెలిపారు.భద్రాచలంకు చెంది కొంగర రామకృష్ణ అనే వ్యక్తి గతంలో ఖమ్మంలోని ఇండస్ఇండ్ బ్యాంక్ మేనేజర్, వైరా రోడ్ బ్రాంచ్ లో విధులు నిర్వహిస్తూ తన వద్దకి స్టూడెంట్ లోన్ కావాలని వచ్చే కస్టమర్ల తో ఇండస్ఇండ్ బ్యాంకులో అకౌంట్ ఓపెన్ చేయించి, తన బ్యాంకులో కస్టమర్లకు స్టూడెంట్ లోన్ ఇప్పించకుండా నాన్ ఇప్పించేవాడు.

## కమలాపూర్‌లో ఉద్రిక్తత

..కమలాపూర్: ప్రభాతవార్త.

ఇద్దరికి తీవ్ర గాయాలు, వీడియో వైరల్ పోలీసులకు ఫిర్యాదు: కేసు నమోదు, దర్యాప్తుకమలాపూర్ మండల కేంద్రమైన కమలాపూర్‌లో సోమవారం ఉదయం చోటుచేసుకున్న ఘటన స్థానికులను తీవ్ర భయాందోళనకు గురి చేసింది. ఉత్తరప్రదేశ్, బిహార్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన కొందరు వలస కార్మికులు విచక్షణ కోల్పోయి స్థానిక యువకులపై కర్రలతో దాడికి తెగబడ్డారు. ఈ దాడిలో ఇద్దరు స్థానికులకు తీవ్ర గాయాలయ్యాయి. ఒకరికి తల పగిలి రక్తస్రావం కాగా, మరొకరి బలమైన గాయాలైనట్లు గ్రామస్తులు తెలిపారు.క్షణాల్లో వైరల్ అయిన దాడి వీడియో పట్టపగలే మెయిన్ రోడ్డుపై జరిగిన ఈ దాడిని కొందరు తమ సెల్‌ఫోన్‌లలో చిత్రీకరించారు. కర్రలతో వలస కార్మికులు స్థానికులను వెంబడించి మరీ కొడుతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో క్షణాల్లో వైరల్‌గా మారాయి. రక్తపు మరకలతో రోడ్డుపై పడి ఉన్న బాధితులను చూసి గ్రామస్థులు



హడలిపోయారు. “ఏం జరిగిందో తెలియదు కానీ, ఒక్కసారిగా 1015 మంది కార్మికులు కర్రలతో వచ్చి స్థానికులపై పడ్డారు. అడ్డుకోబోయిన వారిని కూడా కొట్టారు“ అని స్థానికులు భయంతో చెప్పారు.ఈ ఘటనపై బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్థులు కమలాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## కమలాపూర్‌లో గోమాత సంరక్షణకు వినతి

కమలాపూర్; ప్రభాతవార్త.

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో సోమవారం గోమాత సంరక్షణ నినాదం మార్మోగింది. గోమాత ఆరాధన ట్రస్టు రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లోని తహసీల్దార్ కార్యాలయాల్లో వినతిపత్రాలు సమర్పించే కార్యక్రమంలో భాగంగా కమలాపూర్‌లో కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.స్థానిక సర్పంచ్ పబ్బు సతీష్ ఆధ్వర్యంలో గోసంరక్షణ కార్యకర్తలు, బీజేపీ నాయకులు, పలువురు గ్రామ ప్రముఖులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మండల తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించి, గోహత్యల నివారణకు కఠిన చట్టం తేవాలని కోరారు.



“గోవు మన సంస్కృతికి, వ్యవసాయానికి ఆధారం. దాని రక్షణ అందరి బాధ్యత“ అని సర్పంచ్ సతీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తుమ్మ శోభన్ బాబు, కనుకుంట్ల అరవింద్, గోసంరక్షణ నాయకులు సహదేవ్, మునేందర్ తదితరులు పాల్గొన్నారు

## ఎరువుల కంపెనీ యాజమాన్యాల ఆంక్షలు నిలిపివేయాలి

పరకాల ఏప్రిల్ 27 (ప్రభాత వార్త )

ఎరువుల కంపెనీల యాజమాన్యాల తీరు వల్ల రైతులు, షాపుల డీలర్లు ఇబ్బందులు పడుతున్నారని, ఆంక్షలు విధించడం మానుకోవాలని పరకాల ఫర్టిలైజర్, పెస్టిసైడ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వాడికారి శివాజీ డిమాండ్ చేశారు. సోమవారం పరకాల పట్టణంలో తమ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ డీలర్లు సీడ్స్, ఫర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్ దుకాణాలను మూసివేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ మీదుగా ఆర్టీసీ డిపో వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రధాన కార్యదర్శి శివాజీ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా నిర్వహించిన బంద్ లో భాగంగా డీలర్లు రైతుల సమస్యల పరిష్కారం కోసం పరకాల లో విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు దుకాణా లు స్వచ్ఛందంగా మూసివేసినట్లు తెలిపారు. ఎరువుల ధరలు రోజు రోజుకూ భారమవు తున్నాయని, మరో వైపు కంపెనీలు వివిధ ఉత్పత్తులను లింక్ రూపంలో ఇవ్వడం ద్వారా రైతులకు అదనపు భారం పడుతుందని వివరించారు.రవాణా చార్జీలు ఎక్కువగా ఉన్నందున ఆ భారం డీలర్లపైన పడి నష్టపోవాల్సి వస్తుందన్నారు. ఫర్టిలైజర్‌లో ఎఫ్ఓఎల్ క్రింద యూరియా, డీఏపీ కాంప్లెక్స్, ఫొటాస్ లింకు ప్రోడక్టులు ఇవ్వకుండా ఎరువులు సరాపరా చేయాలని డిమాండ్ చేశారు. విత్తనాలు, ఎరువుల శాంపిల్స్ ఫెయిల్ అయితే కంపెనీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఫర్టిలైజర్ పెస్టిసైడ్స్ సీడ్స్ వెల్ఫేర్ కోశాధికారి యర్ర లక్ష్మణ్,సూర్యదేవర సదానందం, పట్టణ ఫర్టిలైజర్ షాపుల యజమానులు పాల్గొన్నారు.

## తెలంగాణకు బీఆర్ఎస్ శ్రీరామరక్ష

పరకాల ఏప్రిల్ 27 (ప్రభాత వార్త )

తెలంగాణకు బీఆర్ఎస్ శ్రీరామరక్ష అని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. సోమవారం బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పరకాల పట్టణంలోని పాత ఎటిఎం సెంటర్ లో పట్టణ ఉపాధ్యక్షుడు దుంపేటి నాగరాజు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ జెండాను ధర్మారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బీఆర్ఎస్ పార్టీ పుట్టడం వల్లే ఇవాళ దశాబ్దాల తెలంగాణ కల సాకారమైంది. తెలంగాణ ప్రజలు ఆత్మగౌరవంతో, స్వయంపాలనలో ఎంతో సంతోషంగా ముందుకు సాగుతున్నారు అని ఆయన తెలిపారు. కేసీఆర్ లేకపోతే బీఆర్ఎస్ పార్టీ లేదు. అసలు బీఆర్ఎస్ పార్టీ అనేది లేకపోతే ఇవాళ ఈ తెలంగాణ రాష్ట్రమే లేదు అని ఆయన తెలిపారు. ఇవాళ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నా, 33 జిల్లాలుగా పరిపాలన సాగుతుందన్నా అదంతా కేసీఆర్ కృషే అని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర సాధన క్రమంలో ఉద్యమ కాలంలో ఉన్న ఎన్నో సమస్యలను అధికార పార్టీగా ఒక్కొక్కటిగా పరిష్కారం చూపుతూ ప్రజల సమస్యలను గెలుచుకుందన్నారు.అభివృద్ధి సంక్షేమం అనే పదాలతో కొత్త భాష్యం చెబుతూ దేశానికి బీఆర్ఎస్ మార్గదర్శకంగా నిర్చిందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండ కట్టాలని ప్రభుత్వ వ్యతిరేకతను ప్రజల్లోకి



తీసుకెళ్లాలన్నారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ అస్తిత్వానికి బీఆర్ఎస్ పార్టీ దిక్సూచి అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ గలమెత్తి ప్రజల ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఏర్పడిందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి, మాజీ ప్రధాన కార్యదర్శి సాంబరాజు జ్యోతి, వార్డు అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

## గోవును జాతీయ ప్రాణిగా గుర్తించాలి

ఆత్మకూరు: ప్రభాత వార్త ఏప్రిల్ 27

గోవును జాతీయ ప్రాణిగా గుర్తించాలని గో ఆరాధన ఉద్యమ ప్రతినిధి ఇరుసడ్ల సదానందం అన్నారు. గో ఆరాధన దినోత్సవం సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో రాష్ట్రపతి ప్రధానమంత్రి గవర్నర్ ముఖ్యమంత్రి కి తహసీల్దార్ కార్యాలయం ద్వారా గో ప్రేమికులు వినతి పత్రాలు అందించారు. డిప్యూటీ తహసిల్దార్ భాస్కర మూర్తి కి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ గోవును జాతీయ ప్రాణిగా గుర్తించాలని, గోహత్య నిషేధ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. గో సేవ కొరకు కేంద్ర చట్టం మరియు గో సేవా మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలన్నారు. గో పరిరక్షణ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి , వికాస తరంగిణి జిల్లా కార్యవర్గ సభ్యుడు సీనియర్ జర్నలిస్టు పోలు రాజేష్ కుమార్, బిజెపి ప్రధాన కార్యదర్శి బయ్య పైడి ఆచార్య ఉప్పునూతల శంకర్ జి, భాష బోయిన సాగర్, గుండెబోయిన కుమార్, పైడి, బూర దశరథ పులి చేరి పైడి పెరుమాళ్ళ స్వామి సంగే కుమార స్వామి టెంకుకురాల రామారావు మంద రవి కాటబత్తిని శీను కొర్నెల్ చంద్రమోళి మరియు గో ఆరాధకులు తదితరులు పాల్గొన్నారు.

## టేకులగూడెం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కందికొండ.రవీందర్

ఏప్రిల్27(ప్రభాతవార్త)కాజిపేట్ మండల్



కాజీపేట టేకులగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడిగా,కందికొండ.రవీందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఆయనకు అభినందనలు తెలిపారు.పార్టీ,బలోపేతానికి,గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని రవీందర్ తెలిపారు.ఈ ఎన్నికలో గ్రామ కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు,యువ నాయకులు,కార్యకర్తలు సమిష్టిగా మద్దతు తెలుపుతూ రవీందర్‌ను ఏకగ్రీవంగా,ఎన్నుకున్నారు.పార్టీ,సిద్ధాంతాలను ప్రజల్లోకితీసుకెళ్లడం,గ్రామ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం తన ముఖ్య లక్ష్యమని ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్‌నాయకులు,గ్రామ,పెద్దలు,కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఐనవోలు,ప్రభాతవార్త

మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ఆ దేశానుసారం బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ తంపుల మోహన్ ఆధ్వర్యంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఆవి ర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గులాబీ జెండాను ఎగరవేసి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడారు.కాంగ్రెస్ పార్టీ బూట కపు హామీలతో అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలను నెర వేర్చడంలో విఫలమైందని వి మర్శించారు.రైతు భరోసా,ధా న్యం, మక్కలు కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం నిరక్ష్యంల వహిస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందని మం డిపడ్డారు.రాబోయే ఎన్నికల్లో వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వ మేనని ఆశాభావం వ్యక్తం చే శారు.ఈ కార్యక్రమంలో మం డల వర్కింగ్ ప్రెసిడెంట్ తక్క ళ్లపెల్లి చందర్ రావు,మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షు లు గద్దం రఘువంశీ గౌడ్,మాజీ సర్పంచులు పల్లకొండ సురేష్,కత్తి దేవేందర్, గ్రామ పార్టీ అధ్యక్షులు కుమార్,సుదర్శన్,రాజు,రాజేంద్రప్రసాద్,సంపత్, కద్దురి రాజు,లక్ష్మణ్ గౌడ్,అడ్డగూడి సతీష్,తండ వెంకన్న,మునిగాల సమ్మయ్య, పుల్యాల రాజిరెడ్డి,అశోక్,రేష్, భూపాల్ రెడ్డి, సతీష్, పొన్నాల రాజు,కట్కూరి రాజు,కుమారస్వామి,దేవదాస్, ఏలీయా, కొత్తూరి రాజు,జాన్సన్,మహేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్ట్

ఏప్రిల్27(ప్రభాతవార్త)కాజిపేట్ మండల్

కాజీపేట రైల్వే స్టేషన్,పరిసర ప్రాంతాల్లో సబ్‌ఇన్స్పెక్టర్,బి.శివ వారి బృందం,సోమవారం సాయంత్రం 17:30 గంటల సమయంలో కాజీపేట లోకల్ బస్ స్టాండ్ ప్రాంతంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా,ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారు. పోలీసులను చూసిపారిపోవడానికి ప్రయత్నించిన వారిని వెంబడించి పట్టుకోగా, వారి వద్ద ప్లాస్టిక్ కవర్‌లో నిల్వ ఉంచిన గంజాయి లభ్యమైంది.

వారి వద్ద నుండి సుమారు 10,000 రూపాయల విలువైన 100 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనంచేసుకున్నారు.నిందితుల వివరాలు,కందుకూరి.వివేక్(25)వరంగల్ పోచం,మైదాన్,నివాసి,వృత్తిరీత్యాలిఫ్ట్,టెక్నీషియన్,పల్లబోయిన.కుమారస్వామి,వివేక్ కు గంజాయి అలవాటు చేయడమే కాకుండా, మహారాష్ట్ర నుండి తక్కువ ధరకు తెప్పించి ఇక్కడ విక్రయించడానికి ప్రణాళిక వేసిన,వ్యక్తి,పోలీసుల విచారణలో నిందితుడు వివేక్ తెలిపిన వివరాప్రకారం,కుమారస్వామి ప్రోద్భలంతో మహారాష్ట్రలోని చంద్రాపూర్ నుండి 2,000 రూపాయలకు 100 గ్రాముల గంజాయిని కొనుగోలు చేసి, దానినికాజీపేటలోని కూలీలకు,5,000 రూపాయలకు విక్రయించడానికి ప్రయత్నిస్తుండగా,పట్టుబడ్డారు.నిందితులపై నార్కోటిక్ డ్రగ్స్, సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ 1985(మత్తు పదార్థాల నియంత్రణ)చట్టం ప్రకారం కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. మత్తు పదార్థాల విక్రయానికి గానీ, రవాణాకు గానీ పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా స్టేషన్ హౌస్ ఆఫీసర్ హెచ్చరించారు.

ఈ,ఆపరేషన్‌లో సబ్ ఇన్స్పెక్టర్, బి.శివ తో పాటు హెడ్ కానిస్టేబుల్,సుదర్శన్, కానిస్టేబుల్,క్రాంతి, వినయ్, డ్రైవర్,ఆనంద్, పాల్గొన్నారు.

## పెట్రోల్ డీజిల్ కొరత ఆందోళనలో వాహనదారులు

**భీమదేవరపల్లి: ఏప్రిల్ 27(ప్రభాత వార్త)**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లో పలు పెట్రోల్ బంకుల్లో డీజిల్ లేదని నిర్వాహకులు నో స్టాక్ బోర్డులు పెట్టారు. దీంతో డీజిల్ దొరకడం లేదన్న వదంతులతో డీజిల్ ఉన్న బంకుల్లో వాహనాలతో బారులు తీరిన వాహనదారులు పెద్ద డబ్బాల్లో డీజిల్ తీసుకెళ్తున్నారు. డీజిల్ సరఫరాలో జాప్యంతోనే బంకుల్లో డీజిల్ అయిపోయిందని, త్వరలోనే డీజిల్ బంకులకు చేరుకుంటుందని నిర్వాహకులు తెలిపారు. వాహనదారులు వదంతులను నమ్మి బంకుల్లో బారులు తీరి పెద్ద డబ్బాల్లో డీజిల్ తీసుకెళ్లవద్దని సూచించారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ముగ్గురు వ్యక్తులకి జైలు శిక్ష

**ఏప్రిల్27(ప్రభాతవార్త)కాజిపేట్ మండల్**

కాజిపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో,ట్రాఫిక్,ఇన్స్పెక్టర్,పి.వెంకన్న,పర్యవేక్షణలో(18) ముగ్గురు వ్యక్తులు డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వ్యక్తులు పట్టుపడగా అందులో (03) నలుగురికి మొతాదు కు మించి మద్యం సేవించిగా వారిని సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరుచుగా,(04)వ్యక్తు ల నీ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జైలు శిక్ష విధించిన సెకండ్ క్లాస్మేజిస్ట్రేట్,రాజశేఖర్,రెడ్డి,1)బాధావత్.నరేష్ తండ్రి బిచ్చంనరసింహ,2)ధారావత్.మోహన్ తండ్రి బాలు, 3)గుగులోతు.రవి తండ్రి హీరియా లకు,రెండు రోజుల జైలు శిక్ష విధించగా వారిని హుజురాబాద్ సబ్ జైలుకు పంపనైనది

## హాకా అధికారుల నిరక్ష్యంతో రైతుల ఆందోళన

ఆత్మకూరు ప్రభాతవార్త ఏప్రిల్ 27 మండలంలోని గూడేపాడు వ్యవసాయ మార్కెట్లోని హాకా అధికారుల నిరక్ష ్యంతో మొక్కజొన్న కొనుగోలు నిలిచిపోవడంతో రైతులు ఆందోళనకు దిగారు. లారీలు రాకపోవడం, నిల్వ స్థలం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. పలుమార్లు ఫిర్యాదు చేసినా అధికారులు స్పందించకపోవడంతో జాతీయ రహదారి-163పై ధర్నా చేపట్టారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు రైతులను సముదాయించి ధర్నాను ముగించారు.

## డబ్బుల విషయంలో మనస్తాపంతో యువకుడు ఆత్మహత్య

**దామెర, ఏప్రిల్ 27 ప్రభాతవార్త**

: మండలంలోని కౌకొండ గ్రామానికి చెందిన యువకుడు డబ్బుల విషయంలో మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్న ఘటన వెలుగులోకి వచ్చింది.పోలీసుల వివరాల ప్రకారం, అల్లె రవి కుమారుడు అల్లె తరుణ్ (25) పరకాలలోని ఓ మొబైల్ షాపులో మేనేజర్గా పనిచేస్తున్నాడు. తనకు వచ్చిన జీతం డబ్బులతో పాటు తల్లిదండ్రుల వద్ద నుంచి కూడా డబ్బులు తీసుకుంటూ ఖర్చు చేస్తున్నట్లు సమాచారం.ఈ క్రమంలో ఆదివారం డబ్బుల కోసం తల్లిదండ్రులను అడగగా, ప్రస్తుతం డబ్బులు లేవని చెప్పడంతో మనస్తాపానికి గురైన తరుణ్, సోమవారం తల్లిదండ్రులు వ్యవసాయ బావి వద్దకు వెళ్లిన సమయంలో ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిసింది.మృతుడి తండ్రి అల్లె రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు దామెర పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

## వడదెబ్బతో ఆసుపత్రిలో చేరిన పాపను పరామర్శించిన జంగా.రాఘవరెడ్డి

**ఏప్రిల్27(ప్రభాతవార్త)కాజిపేట్ మండల**

"వడదెబ్బ కారణంగాఅనారోగ్యానికి గురైన రాజారపు.కిరణ్ కుమార్తె, శ్రీకృష్ణ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జైత్రి ని తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్చైర్మన్,జంగా.రాఘవరెడ్డి,పరామర్శించారు.పాప ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగితెలుసుకుని,మెరుగైన చికిత్స అందించాలని కోరారు.పాప కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి,ఆందోళన చెందవద్దని సూచించారు.పాప త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి స్తూ, అవసరమైన సహాయం అందించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలిపారు.ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రజలు అత్యవసర పరిస్తితులైతే తప్ప బయటికి రాకూడదు అని అయన సూచించారు.ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు



## మెరుగైన సాగు పద్ధతులపై రైతు అవగాహన సదస్సు

**దామెర ఏప్రిల్ 27,ప్రభాత వార్త**

సోమవారం వ్యవసాయ కళాశాల, వరంగల్ వారు, వరంగల్ జిల్లా వ్యవసాయ శాఖ వారి సహకారంతో రానున్న వానాకాలం సాగుకై మెరుగైన సాగు పద్ధతులపై అవగాహన కల్పించేందుకు"రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని" ముస్త్యలపల్లి, తక్కళ్ళపాడు గ్రామంలో ఆరంభించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ డా.టి.శ్రీజయ మాట్లాడుతూ సిఫారసు మేరకు యూరియా మరియు ఇతర పురుగుమందులను అవసరాన్ని బట్టి వినియోగించాలని రైతాంగానికి సూచించారు. నేలల్లోనీ సారం పెంచుకోవడానికి సేంద్రియ ఎరువులు మరియ పచ్చిరొట్ట ఎరువులు వాడకం ద్వారా చేయవచ్చని అవగాహన కల్పించారు. రైతాంగాన్ని ప్రధాన పంటలతోపాటు పప్పుదినుసులు పంటలతో పంట మార్పిడి చేయవలసిందిగా కోరారు. అనంతరం వ్యవసాయ కళాశాల ఉద్యాన శాస్త్ర సహా ఉపాధ్యాయులు డా. ఎస్. వంశీ కృష్ణ పలు ఉద్యాన పంటల సాగు విధానం, పంట మార్పిడీ లో భాగంగా ఆయిల్ పామ్ పంట అవశ్యకతను, సస్యరక్షణ పద్ధతులు గురించి మాట్లాడారు. అనంతరం వ్యవసాయ అధికారి ఏ . రాకేష్ మాట్లాడుతూ ఖరీఫ్ లో వేసే పంటలలో తిస్కోవలసిన జాగ్రత్తలు లాంటి అంశాలపై అవగాహన కల్పించారు, రైతులు విత్తనాలు, పురుగుమందులు కొన్నప్పుడు రశీదు తిస్కోవలసిందిగా కోరారు , వివిధ ప్రభుత్వ పథకాలు, పలు సబ్సిడీల గురించి వివరించారు. తరువాత గ్రామ సర్పంచి డి. వసంత మాట్లాడుతూ రైతులు నూతన పద్ధతులు పాటించి అధిక దిగుబడులు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారీ ప్రవల్లిక,ముస్త్యాలపల్లి, తక్కళ్ళపాడు గ్రామానికి చెందిన రైతులు పాల్గొన్నారు

## అత్యంత వైభవంగా సాగిన భద్రకాళి భద్రేశ్వర్ల కళ్యాణ బ్రహ్మోత్సవం

**ఏప్రిల్ 27, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో భద్రకాళీ భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలు సోమవారం తో తొమ్మిదవ రోజుకు చేరుకున్నాయి. అమ్మవారికి ఉదయం 0400 గంటలకు నిత్యాహ్నికం పూర్తిచేసి చతుస్థానార్చన జరిపిన తర్వాత అమ్మవారికి డోలోత్సవం నిర్వహించారు. ఉదయం భద్రపీఠ సేవ, సాయంకాలం అశ్వవాహన సేవ పై అమ్మవారిని ఊరేగించారు. బ్రహ్మోత్సవాలలో సోమవారం ఉభయదాతలుగా అఖిల భారత పద్మశాలి సంఘం, వరంగల్, హనుమకొండ జిల్లాలు మరియు గ్రేటర్ వరంగల్ వారు వ్యవహరించారు. పద్మశాలి కుల సంఘం వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా నగర మేయర్ గుండు సుధారాణి, ప్రభాకర్ గారలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనేకమంది పద్మశాలి కుల ప్రముఖులు అమ్మవారికి పట్టువస్త్రాలు, పూలు, పండ్లు, పూజాద్రవ్యములు శిరస్సు మీద ధరించి మేళతాళాలతో వేదస్వస్తితో గుడిలోనికి ప్రవేశించి అమ్మవారికి సమర్పించారు. అనంతరం అమ్మవారికి శోడషోపచారపూజ జరిపి అమ్మవారి అనుజ్ఞతో స్నపనమండపంలోకి ప్రవేశించి అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. తదుపరి నారీమణులచే అమ్మవారికి కుంకుమార్చన జరుపబడిన తర్వాత హెమం పూర్తిచేసి డోలోత్సవం వైభవంగా జరిపారు. ఆ తర్వాత అమ్మవారికి భద్రవీరసేవ ఆలయానికి విచ్చేసిన భక్తకోటి అమితమైన ఉత్సాహంగా నిర్వహించారు. సాయంకాలం అశ్వవాహన సేవ కూడా వైభవంగా నిర్వహించబడినది. సోమవారం కార్యక్రమాలకు ఉభయదాతలైన పద్మశాలి సంఘం, వరంగల్ వారు పూజాదికములు నిర్వహింపజేయడమే గాక దాదాపు 2000 మందికి మహాన్నదానం కూడా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న పద్మశాలి సంఘం ప్రముఖులలో అఖిల భార జాతీయ పూర్వ అధ్యక్షులు ఈగ మల్లేశం, జిల్లా అధ్యక్షులు అడెపు రవీందర్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం, కో ఆర్డినేటర్ వడ్నాల నరేందర్, గౌరవ అధ్యక్షులు కుసుమ సతీష్ బాబు, కార్పొరేటర్ గేండేటి నరేంద్రకుమార్, పట్టణ అధ్యక్షులు డి.ఎస్. మూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి గోరంటల రాజు, మరియు పద్మశాలి సంఘం నాయకులు శామంతుల శ్రీనివాస్, బైరి శ్యాంసుందర్, గుండు కామేశ్వర్, తాళ్ళ సమ్మయ్య, బాసాని శ్రీనివాస్, మేరుగు అశోక్, మంతెన సునిత, కేదాశి, వెంకటేశ్వర్లు, పులికంటి రాజేందర్, కూచన క్రాంతికుమార్, సుధాకర్, మురళీకృష్ణ, వెంకటేశ్వర్లు, వరంగరి సూర్యనారాయణ, కూచన హరినాథ్, తుమ్మ రమేష్ తదితరులను పాల్గొన్నారు. సోమవారం ఉదయం అమ్మవారిని జైళ్ళ శాఖ డి.జి.పి సౌమ్య మిశ్రా ఐ.పి. ఎస్ సందర్శించారు. ఆలయానికి వచ్చేసిన సౌమ్యా మిశ్రా కి పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. పూజానంతరం ఆలయ స్నపన మండపంలో మహదాశీర్వచనం నిర్వహించి ప్రసాదములు అందజేశారు. అనంతరం భగవద్గీత ఉపాసకులు, తిరుపతి రాధా మనోహర్ దాస్ స్వామీజి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ప్రధానార్చకులు భద్రకాళి శేషు, నగర మేయర్ శ్రీమతి గుండు. సుధారాణిప్రభాకర్ దంపతులు అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. సాయంకాలం ఎరుకల కులస్తులు దేవర యాదగింరి శ్రీలత దంపతుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా అశ్వవాహన సేవ నిర్వహించారు.

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఏప్రిల్ 27, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:భారత రాష్ట్ర సమితి పార్టీ 26 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి అనంతరం పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో కుట్రలు కుతంత్రాలను ఎదుర్కొని తెలంగాణ రాష్ట్ర ప్రజలందరినీ ఏకం చేసి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించిన నాయకుడు కేసీఆర్ అని అన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో దేశంలోనే తెలంగాణను అగ్రస్థానంలో నిలిపిన నాయకుడు కేసీఆర్ అని అన్నారు. రాష్ట్రంలో ఎన్ని పార్టీలు ఉన్నా తెలంగాణ రాష్ట్రం సాధించిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని బిఆర్ఎస్ పార్టీలో ఉండడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఆనాడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆత్మబలి దానాలు అయితే ఈరోజు సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కార్మికుల బలిదానం అవుతుందని స్వరాష్ట్ర పాలనలో కాకుండా సమైక్య పాలనలో ఉన్నట్టు రేవంత్ రెడ్డి పాలన ఉందని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు నాయకులకు కార్యకర్తలకు అభిమానులు అందరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు

## ప్రధానమంత్రి ఇంటర్న్షిప్ పథకం మూడవ దశ ప్రారంభం

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :**

జిల్లా కేంద్రంలో ప్రధానమంత్రి ఇంటర్న్షిప్ పథకం మూడవ దశకు శ్రీకారం చుట్టారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి సంబంధిత అధికారులతో కలిసి పోస్టర్ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతలో నైపుణ్యాలను పెంపొందించి ఉద్యోగ అవకాశాలను విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఈ పథకం కీలకమని పేర్కొన్నారు. మూడవ దశలో ఎక్కువ మంది యువత పాల్గొని ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో అనుభవాన్ని సంపాదించుకోవాలని సూచించారు.ఇంటర్న్షిప్ ద్వారా విద్యార్థులు , నిరుద్యోగ యువతకు ప్రాయోగిక పరిజ్ఞానం లభించి, భవిష్యత్ ఉద్యోగ అవకాశాలకు ఇది బాటలు వేస్తుందని తెలిపారు. జిల్లా స్థాయిలో ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు.యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కెరీర్ను మెరుగుపరచుకోవాలని అధికారులు పిలుపునిచ్చారు

## రాష్ట్ర ప్రయోజనాలే గులాబీ జెండా ఏకైక లక్ష్యం

**రూరల్ ఏప్రిల్ 27 ప్రభాతవార్త.**

బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా గులాబి జెండా ఆవిష్కరించి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొలుపుల అమరేందర్ మాట్లాడుతూ రాష్ట్ర సాధనే ఏకైక లక్ష ్యంగా పార్టీని స్థాపించి అసాధ్యమని అనుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును సుసాధ్యం చేసిన ఘనత కెసిఆర్ స్థాపించిన గులాబీ జెండా కె దక్కుతుందన్నారు. 2001 ఏప్రిల్ 27న కేసీఆర్ ఎగురవేసిన గులాబీ జెండా తదనంతరం కసిఆర్ అని అన్నారు.తెలంగాణ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి అయి సంక్షేమ పథకాలు చేసి దేశంలో మొదటి స్థానం లో నిలిచిన రాష్ట్రం తెలంగాణ కాదా అని ప్రశ్నించారు. ప్రజా పాలన అంటూ మోసపూరిత వాగ్దానాలు చేసి ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలమైందని అన్నారు. రాష్ట్ర ప్రజలు కెసిఆర్ పాలన కోరుకుంటున్నారని కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి గులాబీ జెండా ఎగరడమే లక్ష ్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, కౌన్సిలర్ చీమల రాజు,సీనియర్ నాయకులు ఇట్టబోయిన గోపాల్, చేన్న మహేష్, శెట్టి బాలయ్య, కాజా అజీముద్దీన్, తాడూరు బిక్షపతి, ఎన్నబోయిన జాంగిర్, రత్నపురం పద్మ, ఎండి ఇస్మాయిల్, శాగంటి నరసింహ, గుజ్జ పవన్, హనుమంతు, వెంకటేష్, అంజద్, పెంట నితీష్, ఎర్రోజు నరేష్, కొత్త సత్యం, గడ్డం యాదగిరి, సైదులు, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు

## మానవత్వాన్ని చాటుకున్న ఓల్డ్ సిటీ యువత

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 27, ప్రభాత వార్త:**

మున్సిపల్ కేంద్రంలోని పదో వార్డుకు చెందిన జింకుల సైదులు గత వారం రోజుల క్రితం తీవ్ర అనారోగ్యానికి గురి కావడంతో హైదరాబాద్ లోని ఓజోన్ ఆస్పత్రికి తరలించగా డాక్టర్లు గుండెకు ఆపరేషన్ చేయాల్సిందన్నారు, జింకుల సైదులు ఆర్థికంగా బలహీనంగా ఉండడంతో ఓల్డ్ సిటీ యువత వాట్సప్ గ్రూప్ ద్వారా 53000 జమ చేసి వారి కుటుంబానికి అందించడం జరిగింది,